RNI Regd. No. TELTEL/2023/86207

# గరుడ వార్త

తెలుగు దినపత్రిక

www.garudavarthanews.com
www.garudavarthanews.in

సంపుటి : 2 సంచిక : 213 మేడ్చల్ మల్కాజ్‌గిరి 25 ఆగష్టు 2024 ఆదివారం పేజీలు : 4

## వక్ఫ్ సవరణ బిల్లుకు నితీశ్ ఎర్ర జెండా

న్యూఢిల్లీ : కేంద్రంలోని మోదీ ప్రభుత్వం తీసుకొచ్చిన వక్ఫ్ సవరణ బిల్లుకు బీజేపీ మిత్రపక్షాల్లో కీలకంగా మారిన జేడీయూ కూడా ఎర్ర జెండా చూపింది. ఇప్పటికే లోక్ జన్‌శక్తి(రామ్ విలాస్) పార్టీ అధినేత చిరాగ్ పాశ్వాన్ ఈ బిల్లుపై ప్రశ్నలు సంధించారు. దీంతో బీజేపీ మిత్రపక్షాల్లోనే ఈ బిల్లును వ్యతిరేకించిన మరో పార్టీగా జేడీయూ నిలిచింది. ముస్లింల ప్రయోజనాలను కాపాడేందుకు బిల్లులో మార్పులు చేయాలని జేడీయూ అధినేత, బిహార్ సీఎం నితీశ్ కుమార్ డిమాండ్ చేసినట్టు తెలిసింది. వచ్చే ఏడాది అసెంబ్లీ ఎన్నికలు జరుగనున్న బిహార్ రాష్ట్రంలో 18 శాతం వరకు ముస్లిం జనాభా ఉంది.

# డ్రగ్స్ పై ఉక్కుపాదం.. హైడ్రా దడ.. ఫుడ్ సేఫ్టీ హడల్..



# ఇదీ రేవంత్ ముద్ర

హైదరాబాద్ : చెరువులను చెరబట్టిన బడాబాబుల గుండెల్లో హైడ్రా దడ.. చిన్నారులను మత్తులో ముంచుతున్న ఉన్మాదుల పై కొరడా.. నాణ్యత పాటించని హొటల్ యజమానులపై ఉక్కుపాదం.. అన్నీ ఏకకాలంలో.. సర్కారు అంటే చురుకు పుట్టేలా తెలంగాణలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం నలుగురి నోళ్లలో నానుతోంది. పది నెలలు పూర్తిచేసుకుంటున్న కాంగ్రెస్ సర్కారు ఇకమీదట తన ముద్ర చూపే దిశగా అడుగులేస్తోంది. వాస్తవానికి డిసెంబరులోనే అధికారంలోకి వచ్చినా.. మధ్యలో లోక్ సభ ఎన్నికలతో రెండు నెలలు కోడ్ కింద పోయింది. ఆ గ్యాప్ తర్వాత పూర్తిగా ఫోకస్ పెట్టాల్సిన సమయం వచ్చింది. ఇప్పుడు అదే పనిచేస్తోంది రేవంత్ ప్రభుత్వం. అక్రమార్కులపై పిడుగు హైడ్రా చెరువులు.. నేచర్ అందించిన పెద్ద వనరు. అలాంటివాటి సహజ ప్రవాహానికి అడ్డుకట్ట వేస్తూ నిర్మాణాలు చేపడితే.. వర్షాకాలంలో వరదలు ఊళ్లోకి వస్తుంది. కానీ, ఎవరేం చేస్తారులే అనుకుంటూ.. ఆక్రమణే ధ్యేయంగా పెట్టుకున్న కొందరు బడాబాబులు హైదరాబాద్ లో చెరువులను చెరబట్టారు. హైదరాబాద్ తాగునీటికి ఒకప్పుడు గుండెకాయలాంటి గండిపేట జలాశయం ఫుల్ ట్యాంక్ లెవల్ పరిధిలో ఓ కేంద్ర మాజీ మంత్రి ఏకంగా పది ఎకరాలను కబ్జా చేసేశారు. ఈయన దేశానికి అత్యంత కీలకమైన శాఖను చూసిన మంత్రి కావడం గమనార్హం. అలాంటి ఆయనే చెరువుల 'రక్షణ'ను మరిచారు. గత ఆదివారం గండిపేట, హిమాయత్ సాగర్ జంట జలాశయాల పరిధిలో ఆక్రమణలకు పాల్పడ్డ పది నిర్మాణాలను కూల్చివేశారంటే ఆశ్చర్యం కలగక మానదు. ఇప్పుడు హైడ్రా ఎక్కడ దాడి చేస్తుందోననే ఆందోళన అక్రమార్కుల్లో నెలకొంది. ఇక శనివారం సినీ హీరో నాగార్జున సైతం చెరువును ఆక్రమించి నిర్మాణం చేపట్టారనే ఆరోపణలపై చర్యకు దిగింది. అయితే, ఈ నిర్మాణంపై బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనూ ఆరోపణలు వచ్చాయి. కూల్చివేత ప్రయత్నాలూ జరిగాయి. మళ్లీ ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలకు దిగింది. కాగా.. ఈ వ్యవహారం కోర్టులో ఉందని.. స్టే ఆర్డర్ ఇచ్చినా చట్ట విరుద్ధంగా కూల్చారని నాగార్జున ప్రకటన విడుదల చేశారు. మరోవైపు హైడ్రాపై కొందరు కోర్టుకు కూడా వెళ్లారంటేనే ఆ సంస్థ దూకుడు ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. హైడ్రా.. హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్స్ మానిటరింగ్ అండ్ ప్రొటెక్షన్ అనేది సీఎం రేంత్ మానస పుత్రిక. దీని అధికారాల పరిధి కూడా ఎక్కువే. హైదరాబాద్ ను విశ్వ నగరంగా నిలిపే ఉద్దేశంలో హైడ్రాను తీసుకొచ్చారు రేవంత్. డ్రగ్స్, గంజాయిపై ఉక్కుపాదం ఎవరు ఔనన్నా.. కాదన్నా తెలుగు రాష్ట్రాల్లోనే కాదు దేశంలోనూ గంజాయి, డ్రగ్స్ ఇప్పుడు పెద్ద సమస్యగా మారాయి. ఒకప్పుడు మత్తు పదార్థాలు అంటే ఎక్కడో అత్యంత రహస్య ప్రదేశంలో అమ్మేవారు. ఇప్పుడు సాధారణ దుకాణాల్లోకి వచ్చేశాయి. ఇక హైదరాబాద్ పబ్ లలో డ్రగ్స్ గురించి ఎన్నెన్నో కథనాలు. అయితే, డ్రగ్స్, గంజాయి అనే మాటే వినపడేందుకు వీల్లేదన్న సీఎం రేవంత్ ఆదేశాల మేరకు పోలీసులు, టీఎస్ న్యాబ్ అధికారులు రంగంలోకి దిగారు. ఇప్పటికే హైదరాబాద్ పబ్ లపై వరుసగా దాడులు చేస్తున్నారు. కీలకంగా వ్యవహరిస్తున్న డీజే (డిస్క జాకీ)లనూ పట్టుకుని లోపలేశారు. గంజాయి అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేస్తూ పోలీసులు తనిఖీలు, దాడులు చేస్తున్నారు. ఆహార భద్రతకు అహరహం హైదరాబాద్ అంటేనే బిర్యానీ.. బిర్యానీ అంటే హైదరాబాద్. అలాంటి బిర్యానీలను విక్రయించే రెస్టారెంట్లు ప్రమాణాలు పాటించడం లేదు. అన్నీ రెస్టారెంట్లు, హొటళ్లు కాకున్నా.. పేరున్న కొన్ని నాసిరకం నూనెలు, ఫ్రిజ్ లో ఉంచిన చికెన్, మటన్ వినియోగిస్తున్నట్లు తేలింది. దీంతో ఫుడ్ సేఫ్టీ అధికారులు రంగంలోకి దిగారు. హైదరాబాద్ లోనే కాక రాష్ట్రవ్యాప్తంగానూ దాడులు చేస్తూ.. ఆహార ప్రమాణాలపై రాజీ లేదని చాటుతున్నారు. ఇందులో తెలంగాణ వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ పాత్ర కూడా చాలా కీలకం అనే చెప్పాలి. ఉమ్మడి ఏపీకి డిప్యూటీ సీఎంగా పనిచేసిన సమయంలో కంటే ఆయన ఇప్పుడు పవర్ ఫుల్ గా కనిపిస్తున్నారు. ఇది ఆగొద్దు.. ఏపొద్దు ఆపొద్దు తెలంగాణలో రేవంత్ ప్రభుత్వం ఇప్పటివరకు పెద్దగా ప్రజలను ఆకట్టుకునే కార్యక్రమాలు చేయలేదనేది వాస్తవం. రైతు రుణ మాఫీ, ఉచిత బస్సు ప్రయాణం అమలు తదితర సూపర్ సిక్స్ హామీలు తప్ప కీలకమైన చర్యలు తీసుకోలేదనే వాదన ఉంది. ఉదాహరణకు మొక్కలు నాటే కార్యక్రమం ప్రభుత్వం చేపట్టిన సమయంలో సీఎం రేవంత్ అమెరికా పర్యటనలో ఉన్నారు.

దీంతో అది ఓ మొక్కుబడి కార్యక్రమంగా సాగింది. అయితే, ఇప్పుడు రేవంత్ సర్కారు ఒక్కసారిగా రంగంలోకి దిగి దూకుడు చూపుతోంది. అయితే, ప్రభుత్వం అంటే నిరంతర కార్యక్రమం. తలపెట్టిన కార్యక్రమాలను నిరంతరం ముందుకు తీసుకెళ్తూ ఉండాలి. ఎక్కడా స్తబ్దత రాకూడదు. ఎక్కడైనా నిశ్చలం అయితే అప్పటివరకు చేసినదంతా వేస్ట్ అవుతుంది. దీనిని మనసులో పెట్టుకుని రేవంత్ సర్కారు ప్రయత్నాలు చేస్తే ప్రజల్లో మంచి పేరు రావడం ఖాయం.

# కేసీఆర్ ఇమేజ్ ను మొత్తంగా దెబ్బ తీసిన హైడ్రా



హైదరాబాద్ : మాటలు కాదు కేవలం యాక్షన్ అన్నట్లుగా వ్యవహరిస్తే ఎలా ఉంటుంది? దశాబ్దాల తరబడి అక్రమ నిర్మాణాలతో చెరువులు.. కుంటలు.. అది ఇది అన్న తేడా లేకుండా ప్రతి దానిని కబ్జా చేసేసే కబ్జాగాళ్లకు కేరాఫ్ అడ్రస్ గా నిలిచే హైదరాబాద్ మహానగరంలో.. ఇప్పుడు అలాంటి వారి లెక్కలు తేల్చేలా హైడ్రా అనే వ్యవస్థను తీసుకొచ్చిన రేవంత్ సర్కారు.. అక్రమార్కులకు చుక్కలు చూపిస్తోంది. హైదరాబాద్ మహానగర నీటి వనరులుగా ఉండాల్సిన చెరువుల్ని కబ్జా చేసేసి.. వాటిని పూర్తిగా ధ్వంసం చేసిన వైనంపై గత ప్రభుత్వాలు ఎలాంటి నిర్ణయాలు తీసుకోవటానికి దమ్ము.. ధైర్యం సరిపోలేదు. అందుకు భిన్నంగా రేవంత్ ప్రభుత్వం కొలువు తీరిన ఎనిమిది నెలల్లోనే తన యాక్షన్ ప్లాన్ ను అమలు చేయటమే కాదు.. ఊహించని సన్నివేశాలతో తన సత్తా చాటుతున్న రేవంత్.. సమ్ థింగ్ స్పెషల్ గా మారారు. తాను చెప్పే మాటలకు తగ్గట్లే చేతల్లో చేసి చూపిస్తున్న వైనం రేవంత్ కు సరికొత్త ఇమేజ్ ను తెచ్చి పెడుతోంది. హైడ్రా అనే వ్యవస్థను తెర మీదకు తీసుకురావటమే కాదు.. పేపర్ పులిగా కాకుండా అసలుసిసలు పులి అన్న రీతిలో వ్యవహరిస్తూ.. అక్రమ నిర్మాణాల్ని తుక్కుతుక్కుగా కొట్టేస్తున్న వైనం సంచలనంగా మారింది. హైడ్రా పని తీరుతో గులాబీ బాస్ కేసీఆర్ ఇమేజ్ ను దారుణంగా దెబ్బ తీసిందని చెబుతున్నారు. వేలాది పుస్తకాలు చదివిని మేధావిగా తనను తాను చెప్పుకునే కేసీఆర్.. తాను ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన కొత్తల్లో హైదరాబాద్ మహానగరం మీద రివ్యూ చేయటాన్ని గుర్తు తెచ్చుకోవాల్సిన అవసరం ఇప్పుడు ఉంది. వ్యవస్థల్ని ధ్వంసం చేస్తూ.. ప్రభుత్వ భూముల్ని.. స్థలాల్ని.. పార్కుల్ని.. రోడ్లను.. నాలాల్ని.. చెరువుల్ని.. కుంటల్ని ఇలా అన్నింటిని కబ్జా చేసేశారని.. వర్షం పడితే చాలు నగరం ఆగమాగం అవుతుందని.. అలాంటి వారి అంతు చూసేందుకు తమ ప్రభుత్వం చర్యలు చేపడుతుందంటూ ఒక గంట పాటు విలేకరుల సమావేశంలో ఆగ్రహావేశాల్ని వ్యక్తం చేసిన కేసీఆర్.. తన పదేళ్ల పాలనలో హైదరాబాద్ మహానగర స్వరూపాన్ని కించిత్ మార్చింది లేదు. మాటలే తప్పించి చేతలు లేకపోవటం ఒక ఎత్తు.. పదేళ్ల పాలనలో మహానగరంలోని పలు చెరువుల్ని కబ్జా చేసేసి భారీ నిర్మాణాలు చేపట్టిన దుస్థితి నెలకొంది. అయినప్పటికి ఎలాంటి చర్యలు తీసుకున్నది లేదు. ఇదిలా ఉంటే.. రేవంత్ ప్రభుత్వం కొలువు తీరిన తర్వాత కబ్జాగాళ్లకు చుక్కలు చూపించే సరికొత్త వ్యవస్థను హైడ్రా పేరుతో ఏర్పాటు చేయటమే కాదు.. కబ్జాగాళ్ల భరతం పట్టేందుకు గత ప్రభుత్వాలు ఎక్కడైతే తప్పులు చేశాయో.. వాటి లెక్కల్ని సరి చేసేలా వ్యవహరిస్తున్నారు. పెద్ద మాటల హడావుడి లేకుండా.. చేతల్లో ఇంతలా చేస్తున్న రేవంత్ సర్కారు తీరుతో కేసీఆర్ ఇమేజ్ భారీగా డ్యామేజ్ అవుతున్నట్లుగా చెబుతున్నారు.



## హైడ్రా పేరుతో హైడ్రామా.. కిషన్ రెడ్డి విమర్శలు

హైదరాబాద్: రాష్ట్రంలో హైడ్రా పేరుతో హైడ్రామా నడుస్తోందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి విమర్శించారు. గతంలో అక్రమ నిర్మాణాలకు అనుమతులు ఇచ్చిన ప్రభుత్వమే ఇప్పుడు కూల్చివేతలు చేస్తోందని ఆరోపించారు. మీడియాతో ఆయన మాట్లాడుతూ.. "హైడ్రా మాకు భాగ్యనగరం కేరాఫ్‌గా మారింది. నిర్మాణాలు కట్టుకోవడానికి అనుమతులు ఇచ్చిన వారే నేడు అక్రమ కట్టడాలని కూల్చేస్తూ డ్రామాలాడుతున్నారు. అప్పుడు ఎలా అనుమతులు ఇచ్చారు? విద్యుత్, నీరు, రోడ్ల సదుపాయాలు ఎలా కల్పించారు? ఇప్పుడు అవన్నీ కూడా లోతుగా చర్చించాల్సిందే. ప్రభుత్వం తీసుకున్న ఏ నిర్ణయమైనా అందరికీ సమానంగా వర్తింపజేయాలి. ఇష్టం వచ్చినట్లు చేస్తామనడం సరికాదు. గతంలో అనుమతులు ఇచ్చిన అధికారులపై కూడా కాంగ్రెస్ సర్కార్ చర్యలు తీసుకోవాలి" అని కిషన్ రెడ్డి డిమాండ్ చేశారు.

# రైతులకు గుడ్ న్యూస్!

## రైతులకు వెసులుబాటు కల్పించేందుకు సర్కారు యోచన!!

## వారంలోగా స్పష్టత ఇవ్వనున్న వ్యవసాయశాఖ



## రూ.2 లక్షలకు పైగా ఉన్న రుణాల మాఫీకి గైడ్‌లైన్స్!

హైదరాబాద్ : ఇప్పటి వరకు రూ.2 లక్షల క్రాప్‌లోన్ల మాఫీ ప్రక్రియ చేపట్టిన సర్కారు.. ఆపై ఉన్న పంట రుణాల మాఫీకి గైడ్‌లైన్స్ సిద్ధం చేస్తున్నది. మరో వారం రోజుల్లో రూ.2 లక్షలకు పైగా ఉన్న పంట రుణాలపై స్పష్టత ఇచ్చేందుకు వ్యవసాయశాఖ సమాయత్తమవుతున్నది. రూ.2 లక్షల కంటే ఎక్కువ ఉన్న రుణాలను చెల్లించేందుకు గడువు పెట్టే యోచనలో ఉన్నది.

నిర్ణయించిన రూ.2 లక్షల కంటే ఎంత ఎక్కువ రుణాలు ఉన్నాయనే దాన్ని బట్టి కాలపరిమితి విధించి, రైతులు బ్యాంకు అప్పులు చెల్లించుకునే వెసులుబాటు కల్పించనున్నది. ఎక్కువ అమౌంట్ చెల్లించాల్సిన రైతులకు కొంత ఎక్కువ గడువు ఇచ్చే అవకాశం కనిపిస్తున్నది. కుటుంబం యూనిట్‌గా ఉండే ఈ రుణమాఫీలో కుటుంబ సభ్యుల్లో మహిళల లోన్లకే ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వనున్నట్టు సమాచారం.

**రైతులను రుణ విముక్తులు చేసే దిశగా అడుగులు...** రూ.2 లక్షలకు పైగా రుణం ఉన్న రైతులకు వెసులుబాటు ఇచ్చేందుకు ప్రభుత్వం ఆలోచన చేస్తున్నది. 2 లక్షల కంటే ఎక్కువ ఉన్న రుణాలను చెల్లించేందుకు గడువు పెట్టే యోచనలో ఉన్నది. రైతులను పూర్తిస్థాయిలో రుణ విముక్తులను చేసే క్రమంలో నిర్ణీత రూ.2లక్షల కంటే క్రాప్‌లోన్లు ఎక్కువ ఉంటే .. రైతులు పై మొత్తం చెల్లించిన తర్వాతే రుణమాఫీ చేస్తామని సర్కారు ఇప్పటికే స్పష్టం చేసింది. గత బీఆర్ఎస్ ప్రభుత్వం రెండోసారి అధికారంలోకి వచ్చిన ఐదేండ్లలో చేయాల్సిన పంట రుణమాఫీలో దాదాపు సగం చేయకుండా ఎగ్గొట్టింది. ఈ ఎగ్గొట్టిన రూ.9 వేలకోట్లకు పైగా ఉన్న పంట రుణాలను రైతులు రెన్యూవల్ చేసుకోవడంతో ఇప్పుడవి 60 శాతానికి పైగా ఉన్నాయి. రూ.2 లక్షలకు పైగా ఉన్న పంట రుణాల జాబితాలో చేరిపోయాయి. ఈ నేపథ్యంలో రూ.2 లక్షలకు పైగా లోన్ ఉన్న రైతులకు పంట రుణమాఫీ చేసేందుకు సర్కారు ప్రత్యేక కార్యచరణ సిద్ధం చేస్తున్నట్టు తెలుస్తున్నది.

**రూ.2 లక్షలలోపు రుణం ఉన్న రైతుల నుంచి వివరాల సేకరణ :** ఇప్పటివరకు రుణమాఫీ చేసిన రూ.2 లక్షల రుణాల్లోనూ వివిధ కారణాలతో మాఫీ కాని రైతుల సమస్యలను పరిష్కరించడానికి, ఫిర్యాదు చేసుకోవడానికి నెల గడువు ఇచ్చిన విషయం తెలిసిందే. రైతుల నుంచి అగ్రికల్చర్ అధికారులు ప్రత్యేక ఫార్మాట్‌లో 9 రకాల వివరాలు రాతపూర్వకంగా తీసుకోవడంతోపాటు మరో 5 రకాల ధ్రువీకరణ పత్రాలను సేకరిస్తున్నారు. రూ.2 లక్షల వరకు మాఫీ కాని రైతుల నుంచి ఫిర్యాదులు తీసుకుంటూ.. మాఫీ ప్రక్రియను వేగవంతం చేస్తున్నారు. మరో పక్క రూ.2లక్షల కంటే ఎక్కువున్న రుణాలను మాఫీ చేసేందుకు సర్కారు సన్నాహాలు చేస్తున్నది.

# సంపాదకీయం

## సీఎంలపై సర్వేలు.. పొలిటికల్ లుకలుకలు!

దేశంలో అత్యంత ప్రజాదరణ పొందిన ముఖ్యమంత్రులు వీరేనంటూ.. ఇండియా టుడే–సీఓటర్ సర్వే తాజాగా కొంతమంది పేర్లను ప్రస్తావించింది. ఆయా ముఖ్యమంత్రుల పనితీరుపై పెద్దగా విమర్శలు లేకపోయినా.. దీనిలో తొలి ప్రాధాన్యం సంతరించుకున్న ముఖ్యమంత్రిపై పెద్ద ఎత్తున రాజకీయ దుమారం రేగింది. ముందుగా.. ఈ జాబితాలో ఎవరున్నారో చూద్దాం.. అత్యంత ప్రజాదరణ పొందిన ముఖ్యమంత్రిగా తొలి పేరు ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ కైవసం చేసుకున్నారు. ఇదే ఇప్పుడు రాజకీయ విమర్శలకు దారి తీసింది. ఎందుకంటే.. యోగి పాలనపై ప్రతిపక్షాల సంగతి ఎలా ఉన్నా.. సొంత పార్టీ బీజేపీలోనే పెద్ద ఎత్తున విమర్శలు వస్తున్నాయి. వచ్చాయి కూడా. ఆయన పాలన ఏకపక్షంగా ఉందని.. డిప్యూటీ సీఎం ఏకంగా..తన పదవికి రాజీనామా చేసి మూడు మాసాలైంది. కీలకమైన ఎన్నికల సమయంలోనే ఆయన రాజీనామా చేయడంతో పెద్ద ప్రభావం కూడా పడింది. 80కి పైగా పార్లమెంటు స్థానాలు ఉన్న యూపీలో ఈ సారి జరిగిన ఎన్నికల్లో బీజేపీ కేవలం 46 స్థానాలకే పరిమితమైపోయింది. గతంలో 72 స్థానాలు తెచ్చుకుంది. అలాంటి రాష్ట్రంలో ముఖ్యమంత్రి పాలన బాగుందని చెప్పడం వెనుక.. రాజకీయాలు ఉన్నాయనేది జాతీయ మీడియా చెబుతున్న మాట. ఇక, ఇతర ముఖ్యమంత్రుల విషయానికి వస్తే.. రెండో స్థానంలో అరవింద్ కేజ్రీవాల్(ఢిల్లీ) ఉన్నారు. ఈయన పేరు తప్పక ప్రస్తావించాల్సి వచ్చిందనేది కూడా ఒక టాక్. లేకపోతే.. ఢిల్లీలో బీజేపీ పెత్తనం వల్లే.. తమ ముఖ్యమంత్రి వెనుకబడ్డారనే ప్రచారం జరిగి.. అది మోడీ మెడకు చుట్టుకునే ప్రభావం ఉంటుంది. ఇక, మూడో స్థానంలో ఫైర్ బ్రాండ్ మమతా బెనర్జీ నిలిచారు. నాలుగో స్థానంలో ఏపీ సీఎం చంద్రబాబు, తమిళనాడు ముఖ్యమంత్రి.. స్టాలిన్ ఉన్నారు. ఇలా.. తొలి ఐదుగురు విభిన్న రాజకీయ నేపథ్యాలు ఉన్న వారిని ఎంపిక చేయడం గమనార్హం. అయితే.. చంద్రబాబును ఎంపిక చేయడం కొత్తకాదు.

గతంలోనూ ఆయన వరుసగా తొలి మూడు స్థానాల్లోనే ఉన్నారు. ఇప్పుడు రెండు మాసాలకే ఆయన నాలుగో స్థానంలో నిలిచారు.

## ప్రజాభిప్రాయంతో రెవెన్యూ చట్ట రూపకల్పన ఎంతో హర్షనీయం మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టర్ గౌతం

జిల్లా బ్యూరో మేడ్చల్ మల్కాజ్గిరి (గరుడ వార్త) :రాష్ట్రప్రభుత్వం ధరణి సమస్యల ను పరిష్కరించేందుకు గాను తెలంగాణ హక్కుల రికార్డుల చట్టం 2024రూపకల్పనకు అభిప్రాయ సేకరణ కార్యక్రమాన్ని చేపట్టడం ఎంతో హర్షనియమని మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతం అభిప్రా యపడ్డారు. మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో శనివారం ఏర్పాటు చేసిన తెలంగాణ హక్కులరికార్డుల చట్టం 2024 ముసాయిదా పై చర్చ కార్యక్రమాన్ని అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డితో కలిసి జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టరు మాట్లాడుతూ 1971 లో ఆర్ఓఆర్ చట్టం వచ్చింది, 1989 నుండిఈ ఇదే చట్ట ప్రకారం పట్టాదారు పాసు పుస్తకాల ద్వారా భూ పంపిణీ చేయడం





జరిగిందన్నారు. 2020 వరకు కూడాఈ చట్ట ప్రకారం రెవెన్యూ శాఖ వ్యవహరించి ఒదన్నారు. కోర్టులలో కూడాఈ చట్ట నిబంధనల మేరకు కేసులు పరిష్కరి ంచడం జరిగిందన్నారు. అక్టోబరు 2020 నుండి ధరణి పోర్టల్ ద్వరా ఆన్ లైన్ ద్వారా అప్ డేషన్ చేయడమైందన్నారు. ధరణిలో రిజిస్ట్రేషన్ అయిన వెంటానే జాప్యం లేకుండా పాసుపుస్తకం అందించేవారని, కాని కోన్ని సమస్యలు ఎదుర్కోవడం జరిగిందన్నారు. తెలంగాణ హక్కుల రికార్డుల చట్టం 2024 రూపొందించడానికి గానురాష్ట్రమంతటా అభిప్రాయ సేకరణ జరిపించాలని ప్రభుత్వం ఆదేశించినందున, అందులో భాగంగాఈరోజు ఏర్పాటు చేసిన చర్చా కార్యక్రమంలో రిటైర్డ్ రెవెన్యూ అధికారులు, నల్సార్ యూనివర్సిటి ప్రొఫెసర్లు, ప్రజాప్రతినిధులు, రైతులు, రెవెన్యూ సిబ్బంది తదితరులు తెలంగాణ హక్కుల రికార్డుల చట్టం 2024బిల్లు లోని అంశాల పై సలహాలు, సూచనలు అందించాలని కోరుకున్నారు. అదేవిధంగా మీ అభిప్రాయాలను వ్రాతపూర్వకంగా కూడా అందించాలని కలెక్టరు తెలిపారు. సేకరించిన మీ అభిప్రాయాలను క్రోడికరించి ప్రభుత్వానికి నివేదక అందజే యడం జరుగుతుందన్నారు. సురేష్ పొద్దార్ వికారాబాద్ జాయింట్ కలెక్టరు రిటైర్డ్ తన అభిప్రాయాన్ని తెలుపుతూ గ్రామస్థాయిలో గ్రామ సభలు నిర్వహించాలని చిన్న చిన్న సమస్యలను తహాసీల్దారు స్థాయిలోనే పరిష్కరించాలని, మ్యూటేషన్ తప్పకుండా చేసిన అనంతరం పాసుబుక్కులు అందజేయాలని తెలిపారు. 1971 లోని భూ సంస్కరణ చట్టాలను బేస్ చేసుకొని ప్రజలకు, రైతులకు ఏలాంటి ఇబ్బందులు కలుగకుండా నూతన చట్టాలను రూపొంది ంచాలని తెలిపారు. డా.జి. మల్లీకార్జున్, అసిస్టెంట్ ప్రొఫెసర్ నల్సార్ యూనివర్సిటి మాట్లాడుతూ భూ సంస్కరణలలో పట్వారీ సిస్టం చాలా పాతది, చాలా ఖచ్చితమైనది, ఈ పద్దతిలో చిన్న చిన్న పొరపాటు లు తప్ప ఇబ్బందులు ఎక్కువగా ఉండేవి కావని తెలుస్తున్నది. నూతన చట్టాలను రూపొందించేప్పుడు గతంలో జరిగిన తప్పులను సవరిస్తూ సర్వే డిపార్టుమెం టు వాళ్ల సహాకారం తీసుకుంటు రికార్డులను తప్పులు లేకుండా సవరించి వాటి ద్వారా కొత్త చట్టాలను రూపొందించాలని అభిప్రాయపడ్డారు. రెవెన్యూ ట్రిబ్యులనల్స్ ను ఏర్పాటు చేయాలని సూచించారు.రవీంద్రబాబు, రిటైర్డ్ డిప్యూటి కలెక్టరు తన అభిప్రాయాన్ని తెలియజేస్తూ గ్రామస్థాయిలలో ఐఆర్ఓ వ్యవస్థ తప్పనిసరిగా ఉండాలని, గ్రామాలలో జరిగే చిన్న చిన్న భూ సమస్యలను విఆర్ఓలు తహాసీల్దారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కరిస్తారన్నా రు. మ్యూటేషన్ తప్పనిసరిగా చేయాలన్నారు. పి.అశ్విన్ కుమార్, అసిస్టెంట్ ప్రొఫెసర్ నల్సార్ యూనివర్సిటి మాట్లాడుతూ చట్టాలను రూపొందించేప్పుడు స్పష్టమైన ఆదేశాలను పొందుపరచాలన్నారు . చట్టం తయారు చేసే వారికి చట్టం అమలు చేసేవారికి గ్యాప్ రాకుండా ఉండాలన్నారు. ఎవరి కోసం చట్టాలు రూపొందిస్తున్నామో వారికి ప్రయోజనం కలిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. భూ తగాదాలు కోర్టులలో పరిష్కారానికి చాలా కాలం పడుతుందని భూ సంస్కరణలకు సంబంధించి ట్రిబ్యునల్ ఏర్పాటు చేయాలన్నారు. అందులో జడ్జి,రెవెన్యూ ఉన్నతాధికారులను కమిటీలుగా ఏర్పాటు చేయాలన్నారు. గ్రామస్థాయిలలో ఉచితంగా సలహాలు, సూచనలు అందించేందు కస్టమర్ కేర్ సర్వీసును ఏర్పాటు చేయాలని సూచించారు. వీరే కాకుండాఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది,రైతులు, పాల్గొని వారి వారి సలహాలను సూచనలను కలెక్టరు గారికి తెలియజేసారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ హరిప్రియ, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ రామ్మెహాన్, ఆర్డిఓలు, తహాసీల్దార్లు, రెవెన్యూ సిబ్బంది,రైతులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు పలు ప్రాంతాల్లో విద్యుత్ అంతరాయం



శామీర్ పేట, (గరుడ వార్త) : నేడు పలు ప్రాంతాల్లో విద్యుత్ అంతరాయం ఉండబోతోందని అలియాబాద్ విద్యుత్ ఏఈ శ్రీనివాస్ గౌడ్ శనివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. తుర్కపల్లి విద్యుత్ సబ్ స్టేషన్‌లో 11కేవీ యాదారం ఫీడర్ మరమ్మతుల కారణంగా ఆదివారం పలు ప్రాంతాల్లో విద్యుత్ అంతరాయం ఉంటుందని తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంట వరకు యాదారం, మురహారిపల్లి గ్రామాలతో పాటు పలు పరిశ్రమలకు, వ్యవసాయ క్షేత్రాలకు విద్యుత్ అంతరాయం ఉంటుందని తెలిపారు. ఈ విషయాన్ని విద్యుత్ వినియోగదారులు గమనించి సహకరించాలని అలియాబాద్ విద్యుత్ ఏఈ కోరారు.

## కమిషనర్ ఆదేశాలకు అనుగుణంగా బిఎల్ఓలతో మున్సిపల్ అధికారుల సమావేశం

శామీర్ పేట, (గరుడ వార్త) : మున్సిపల్ పరిధిలోని బిఎల్ఓ లతో కమిషనర్ ఆదేశాలనుసారం ప్రత్యేక సమావేశం నిర్వహి ంచారు. శామీర్ పేట మండలం తుంకుంట మున్సిపల్ పరిధిలో మున్సిపల్ అధికారులు నూతన ఓట్ల నమోదు, ఓటర్ జాబితా సవరణ చేయడానికి



సమావేశం లో బూత్ లెవెల్ ఆఫీసర్ (బి ఎల్ ఓ) లకు పలు సూచనలు సలహాలు ఇచ్చారు. ఈ సర్వేలో ఇంటికి తిరుగుతూ బి ఎల్ వో యాప్లో ఎలా చేయాలో వివరించారు. బి ఎల్ ఓ యాప్ పై పలు సూచనలు సలహాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మునిసి పల్ మేనేజర్ శ్రవణ్ కుమార్ , ఆర్ ఐ భాస్కర్, బి ఎల్ ఓలు పాల్గొన్నారు.

## పాఠశాలలో శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు

శామీర్ పేట, (గరుడ వార్త) : సెయింట్ మేరీస్ సెంట్రల్ పాఠశాలలో కృష్ణాష్టమి వేడుకలు వైభవంగా నిర్వహించారు. శనివారం శామీర్ పేట మండలం తుర్కపల్లి పరిధిలోని సెయింట్ మేరీస్ సెంట్రల్ స్కూల్లో కృష్ణాష్టమి వేడుకల్లో విద్యార్థిని, విద్యార్థులు శ్రీకృష్ణ, గోపిక వేషధారణతో పాల్గొన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థులతో ఉట్టి




కొట్టించారు. శ్రీ కృష్ణుడు మనకు భోధించిన భగవద్గీత గొప్పతనాన్ని వారికి తెలియజేసి శ్రీ కృష్ణుని జీవితం నుంచి నేర్చు కోవలసిన మంచిని వివరించారు. శ్రీకృష్ణ వేషధారణలో విద్యార్థులు ముద్దుగా అలరించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కరస్పాండెంట్ ఎల్లు వరప్రసాద్ రెడ్డి, స్కూల్ ఇన్ చార్జ్ గ్రేస్ రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## విద్యార్థులు- ఉపాధ్యాయులు నిష్పత్తి సరి చేస్తారా?



హైదరాబాద్: బహదూర్‌పురా మండలంలోని తాడ్‌బన్ ప్రాథమిక పాఠశాలలో ఇప్పటి వరకూ ఒక్కరే చేరారు. ఖైరతాబాద్ ప్రాథమిక పాఠశాలలో 20మంది చేరగా.. సికింద్రాబాద్‌లోని సుభాష్ రోడ్ పాఠశాలలో 9మంది ప్రవేశాలు పొందారు.

అంబర్‌పేట్ మండలంలోని ఓల్డ్‌మలక్‌పేట్ ప్రాథమిక పాఠశాలలో 17మంది చేరారు. పాతబస్తీలోని పురానాపూల్ చార్‌మహల్ పాఠశాలలో ఏడుగురు ప్రవేశాలు పొందారు.

ప్రభుత్వ పాఠశాలల్లో అవసరమైన సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులను నియమించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ నేపథ్యంలో గ్రేటర్ పరిధిలోని హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల్లో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా ఉపాధ్యాయులుండేలా విద్యాశాఖ అధికారులు కార్యాచరణ రూపొందించారు. మూడు జిల్లాల్లో 2,586 ప్రభుత్వ పాఠశాలలుండగా.. ఏళ్ల తరబడి హేతుబద్ధీకరణ ప్రక్రియ నిలిచిపోవడంతో విద్యార్థులు తక్కువ ఉన్న పాఠశాలల్లో ఎక్కువమంది ఉపాధ్యాయులు, విద్యార్థులు ఎక్కువమంది ఉన్న పాఠశాలల్లో తక్కువమంది ఉన్నారు. హైదరాబాద్ జిల్లాలోని పాతబస్తీలో కొన్ని పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య తక్కువగా ఉంటే... ఆయా పాఠశాలల్లో సగటున ఆరుగురు ఉపాధ్యాయులున్నారు. ఇందుకు భిన్నంగా అమీర్‌పేట్, మారేడ్‌పల్లి, షేక్‌పేట్, ముషీరాబాద్ మండలాల్లో విద్యార్థుల సంఖ్య కంటే ఉపాధ్యాయులు తక్కువగా ఉన్నారు. వాటన్నింటినీ పరిగణలోకి తీసుకుని జిల్లా పరిధిలోనే ఉపాధ్యాయుల బదిలీలను పూర్తిచేయాలని నిర్ణయించారు. ఈ ప్రక్రియ పూర్తయితే విద్యార్థులు, ఉపాధ్యాయులకు పరస్పర ప్రయోజనం కలిగే అవకాశాలున్నాయి.

సరిపడా ఉపాధ్యాయులుంటేనే...

విద్యార్థులు, ఉపాధ్యాయుల నిష్పత్తి ప్రకారం జిల్లా విద్యాశాఖ అధికారులు క్షేత్రస్థాయిలో ప్రభుత్వ పాఠశాలల్లో రికార్డులు పరిశీలించారు. గతంలో కొన్నిచోట్ల విద్యార్థులు తక్కువగా ఉంటే... హేతుబద్ధీకరణ పేరుతో పాఠశాలను మూసేసి.. మరో ప్రాంతానికి తరలిస్తారన్న భయంతో కొందరు ఉపాధ్యాయులు, విద్యాశాఖ అధికారులు రికార్డుల్లో విద్యార్థుల సంఖ్యను పెంచి పాఠశాలలు నిర్వహిస్తున్నారు. హైదరాబాద్ జిల్లాలోని పాతబస్తీ, రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల్లో కొన్ని మండలాల్లోని కొన్ని పాఠశాలల్లో ఒక్కో తరగతిలో పదిమంది విద్యార్థులు కూడా లేరు. హైదరాబాద్ జిల్లాల్లో నాలుగు పాఠశాలల్లో గరిష్ఠంగా ఒక తరగతిలో 8మంది విద్యార్థులున్నారు. మేడ్చల్, రంగారెడ్డి జిల్లాల్లో ఆరు పాఠశాల్లో పదిమంది మాత్రమే విద్యార్థులున్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా ఉపాధ్యాయులను నియమించాలంటే విద్యాశాఖ ఉన్నతాధికారులు, ఉపాధ్యాయులు ప్రవేశాలపై దృష్టి కేంద్రీకరించాలి. హైదరాబాద్‌లో గల్లీకి రెండు, మూడు ప్రైవేటు పాఠశాలలు ఉండటంతో సర్కారు బడులకు తమ పిల్లలను పంపించేందుకు 90శాతం మంది తల్లిదండ్రులు ఇష్టపడటం లేదు. విద్యార్థుల తల్లిదండ్రుల దృష్టిలో ప్రభుత్వ బడులంటే అంటే.. రాజ్‌భవన్, మహబూబియా పాఠశాలల్లా ఉండాలి. ఇందుకు భిన్నంగా ప్రభుత్వ పాఠశాలుండటం, రెండు వందలకు పైగా అద్దె భవనాల్లో కొనసాగుతుండటంతో తల్లిదండ్రులు సర్కారు బడుల్లో చేర్చేంప్రవేశాలపై దృష్టి సారిస్తేనే..దుకు ఇష్టపడటం లేదు.

## ఉపకార వేతనాల సాధనలో విద్యార్థుల ప్రతిభ

పెద్దపల్లి :పేద విద్యార్థులు ఆర్థిక ఇబ్బందులతో మధ్యలోనే విద్యను ఆపేయకుండా ఉన్నత విద్యనభ్యసించేలా ప్రోత్సహించేందుకు కేంద్ర మానవ వనరుల అభివృద్ధిశాఖ ఏటా జాతీయ ప్రతిభా ఉపకార వేతన అర్హత పరీక్ష(నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్‌షిప్) నిర్వహిస్తోంది. ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలల్లో చదువుతున్న ప్రతిభావంతులైన ఎనిమిదో తరగతి చదివే విద్యార్థులు దీనికి అర్హులు.. ఈ పరీక్షలో రాణించిన విద్యార్థులకు తొమ్మిదో తరగతి నుంచి నాలుగేళ్ల పాటు ఏటా రూ.12 వేల చొప్పున కేంద్ర ప్రభుత్వం ఉపకార వేతనాలు అందజేస్తోంది. ఉమ్మడి జిల్లాలోనే రామగుండం లింగాపూర్‌లోని ఆదర్శ పాఠశాల విద్యార్థులు ప్రతి సంవత్సరం అత్యుత్తమ మార్కులు సాధించి ఆదర్శంగా నిలుస్తున్నారు. ఉపాధ్యాయులు ఎన్ఎంఎంఎస్‌పై పూర్తి స్థాయిలో అవగాహన కల్పిస్తూ విద్యార్థులు ఉపకార వేతనం సాధించేలా ప్రత్యేక శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నారు.

అర్హతలు... పరీక్ష విధానం

కేంద్ర ప్రభుత్వం ప్రత్యేకంగా నిర్వహించే ఉపకారవేతన పరీక్షకు ప్రస్తుతం 8వ తరగతి చదువుతున్న విద్యార్థులు అర్హులు.. వీరు ఏడో తరగతిలో 50 శాతం మార్కులు సాధించి ఉండాలి. ఎస్సీ, ఎస్టీలు రూ.50, ఇతరులు రూ.100 రుసుము చెల్లించి దరఖాస్తు చేసుకోవాలి. తదుపరి అర్హత పరీక్ష రాయాల్సి ఉంటుంది. దీనిని ఏటా నవంబరు మాసంలో నిర్వహిస్తారు. జిల్లా యూనిట్గా, కేటగిరీల వారీగా, ప్రతిభ కొలమానంగా అర్హులను ఎంపిక చేస్తారు. ఉమ్మడి జిల్లాలోని ప్రభుత్వ ఉపాధ్యాయులు ఏటా ప్రతిభ కలిగిన పేద విద్యార్థులు ఈ అర్హత పరీక్ష రాసేలా ప్రోత్సహిస్తున్నారు.

ఆదర్శ పాఠశాల నుంచి ఎంపికైన విద్యార్థులు

2022–2023 : 19

2021–2022 : 23

2023–2024 : 17

ఎంతో సంతోషంగా ఉంది

నేను రామగుండం మోడల్ పాఠశాలలో ప్రస్తుతం తొమ్మిదో తరగతి చదువుతున్నా. ఉపాధ్యాయుల ప్రోత్సాహంతో నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్‌షిప్‌కు దరఖాస్తు చేసుకుని పరీక్ష రాసి అత్యుత్తమ మార్కులు సాధించా. సీనియర్ల సలహాలు, సూచనలతో నిత్యం చదువుపై దృష్టి సారించా. ఉపాధ్యాయుల మార్గదర్శనంలో నమూనా ప్రశ్నపత్రాలతో నిత్యం సాధన చేశా. నా కష్టానికి ఫలితం దక్కింది. ఉపకార వేతనం పొందేందుకు ఎంపిక కావడం సంతోషంగా ఉంది.

చిట్టోజు అన్విత, తొమ్మిదో తరగతి

ఉపాధ్యాయుల శిక్షణ బాగుంది

నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్‌షిప్ పరీక్షలో అత్యుత్తమ మార్కులు సాధించా. ఉపాధ్యాయులు అందిస్తున్న ప్రత్యేక శిక్షణ ఇందుకు ఎంతగానో దోహదపడింది. ఉపాధ్యాయుల చొరవతో ఆన్‌లైన్ తరగతుల్లో ప్రత్యేక శ్రద్ధ వహించా. అనుకున్న విధంగా మంచి ర్యాంకు సాధించి ఉపకార వేతనానికి ఎంపికయ్యా. పాఠశాలలో ప్రత్యక్ష బోధనతో పాటు అంతర్జాలంలో కూడా ప్రతి అంశాన్ని వివరించారు.

## నెక్నాంపూర్ చెరువు.. పునరుద్ధరణ భేష్

హైదరాబాద్: చెరువుల పునరుద్ధరణలో నెక్నాంపూర్‌ను ఆదర్శంగా తీసుకోవచ్చని సెంటర్ ఫర్ సైన్స్ అండ్ ఎన్విరాన్‌మెంట్ (సీఎస్ఈ) ప్రకటించింది. 'బ్యాక్ ఫ్రమ్ ది బ్రింక్' పేరుతో ఇటీవల విడుదల చేసిన నివేదికలో ఈ విషయాన్ని వెల్లడించింది. గతేడాది నీతిఆయోగ్ సైతం 'పునరుద్ధరణ అంశంలో దేశంలోనే ఈ విధానం ఆచరణీయం' అని కితాబిచ్చింది. సీఎస్ఈ పేర్కొన్న అంశాలివే...వినూత్న విధానాలతో నెక్నాంపూర్ చెరువుకు కొత్త రూపు తెచ్చారని సీఎస్ఈ పేర్కొంది. ఫ్లోటింగ్ ఐలాండ్స్, ఫ్లోటింగ్ సైకిల్ తదితర పద్ధతులను వినియోగిస్తున్నారని వెల్లడించింది. కాలుష్య నియంత్రణ మండలి (పీసీబీ) నివేదిక ప్రకారం ఇక్కడ బయోలాజికల్ ఆక్సిజన్ డిమాండ్(బీవోడీ) లీటర్ నీటిలో 26ఎంజీ ఉండగా 8.2 ఎంజీకి తగ్గించారంది. నాలుగేళ్ల (2018 నుంచి 2022) అవిరళ కృషితో ఇది సాధ్యమైందని తెలిపింది. త్వరలో కేంద్ర కాలుష్య నియంత్రణమండలి సూచించిన విధంగా 5ఎంజీకి చేరుకోవచ్చని వివరించింది. ఒకప్పుడు జంతుకళేబరాలు, వ్యర్థాలు, మురుగుతో నిండిపోయిన ఈ నీటిలో ఆక్సిజన్ పరిమాణం పెరగడంతో ప్రస్తుతం 2వేల తాబేళ్లు, 150 రకాల పక్షులు, 25 వేలకు పైగా చేపలు జీవిస్తున్నాయని నివేదికలో పేర్కొంది. 47 ప్రాంతాల్లో కనుమరుగయ్యే స్థితిలో...రాజధాని పరిధిలో మొత్తం 180కి పైగా చెరువులు ఉండగా అనేకం భూబకాసురుల చేతికి చిక్కాయి. వరదలు వచ్చినప్పుడల్లా వాటి ఆనవాళ్లు బయటపడుతున్నాయి. పీసీబీ నివేదిక ప్రకారం 47 పూర్తిగా కనుమరుగైపోయిన, అధ్వాన స్థితిలో ఉన్నాయి. మరో పదింటి వివరాల్లేవని పీసీబీ తెలిపింది.ప్రస్తుతం అధ్వాన, కనుమరుగయ్యే స్థితిలో ఉన్న చెరువులు ఇవే...పెద్ద చెరువు – రాజేంద్రనగర్, పెద్ద చెరువు – శేరిలింగంపల్లి, మేడికుంట – గుట్టల బేగంపేట్, మేడికుంట – బీకే ఎన్‌క్లేవ్, చర్లపల్లి చెరువు – చర్లపల్లి, చిన్న పెద్దచెరువు – గోపన్‌పల్లి, నాయనమ్మకుంట – హఫీజ్‌పేట్, రేగులకుంట – మియాపూర్, నానక్‌రామ్‌కుంట – నానక్‌రామ్‌గూడ, శాంతి సరోవర్ – గచ్చిబౌలి, మొండికుంట – ఖానామెట్, మజీద్‌బండ చెరువు – కొండాపూర్, పాలెచెరువు – కాటేదాన్, బండ చెరువు – మల్కాజిగిరి, ఖాజాకుంట – మల్కాజిగిరి, ఖాజాకుంట – కూకట్‌పల్లి, ముక్కిడి చెరువు – మల్కాజిగిరి, కొత్త చెరువు – అల్వాల్, తిరుమలగిరి చెరువు – తిరుమలగిరి, మోత్కుల కుంట – మచ్చబొల్లారం, మహబూబ్‌కుంట – సురారం, బందంచెరువు – గాజులరామారం, మెద్దెల కుంట – గాజులరామారం, మోహిని చెరువు – అంబర్‌పేట్, ఎర్రకుంట – షేక్‌పేట్, శాతంచెరువు – షేక్‌పేట్, సల్కంచెరువు – బండ్లగూడ, మంగళవానికుంట – హఫీజ్‌పేట్, పోచమ్మకుంట – గచ్చిబౌలి, తౌతుకుంట – ఖాజాగూడ, ఖానామెట్ చెరువు – ఖానామెట్, రంగన్నకుంట – శేరిలింగంపల్లి, గోసాయికుంట – గోపన్‌పల్లి, ఈద్గవాయికుంట – గోపన్‌పల్లి, నీర్ల చెరువు – కొత్తగూడ, ఈర్ల చెరువు – కొత్తగూడ, చిన్నచెరువు – మన్సురాబాద్, బతుకమ్మకుంట – సాహెబ్‌నగర్, బచ్చుకుంట – చందానగర్, పీకాక్ లేక్ – హెచ్‌సీయూ, మజీద్ – ఇ – జలాల్ చెరువు – గోపన్‌పల్లి, కళాపురం బస్తీకుంట – మియాపూర్, గుండ్ల కుంట – హెచ్‌సీయూ, గున్నేరుకుంట – హెచ్‌సీయూ, మెద్లకుంట – గోపన్‌పల్లి, సందప్పకుంట – నానక్‌రామ్‌గూడ, ఎన్ఐఆర్‌డీ లేక్ – రాజేంద్రనగర్, మైసమ్మకుంట – మణికొండ.

# సరికొత్త మోసం.. సైబర్ కిడ్నాపింగ్

అల్వాల్‌కు చెందిన ఓ యువకుడు తిరుపతి వెళ్లాడు. ఫోన్ గదిలో పెట్టి దర్శనానికి వెళ్లాడు. ఇదే సమయంలో యువకుడి తల్లిదండ్రులకు సైబర్ నేరగాళ్లు ఫోన్ చేశారు. మీ అబ్బాయిని కిడ్నాప్ చేశామని.. డబ్బులివ్వాలని బెదిరించారు. అబ్బాయికి ఫోన్ చేసినా స్పందించకపోవడంతో తొలుత రూ.50 వేలు పంపారు. ఇంకా అడగడంతో పోలీసులను ఆశ్రయించారు.

దేశం కాని దేశం.. కన్నబిడ్డ ఎలా ఉన్నాడో.. ఏం చేస్తున్నాడోనని తల్లిదండ్రులు పదేపదే ఆలోచిస్తుంటారు. పిల్లలు వివిధ పనులపై రాష్ట్రాలు దాటి వెళ్తుంటారు. ఇలాంటి వారే ఇప్పుడు సైబర్ నేరగాళ్లకు అనువుగా మారారు. వీలైతే వాళ్ల కుమారుడి ఫోను నుంచి లేదంటే.. సొంతంగా తల్లిదండ్రులకు ఫోను చేసి గాబరా పెడుతున్నారు. విదేశీ నెంబర్ల తరహాలో కనిపించేలా వీవోఐపీ(వాయిస్ ఓవర్ ఇంటర్‌నెట్ ప్రోటోకాల్) కాల్స్ చేస్తున్నారు. తర్వాత అందినకాడికి డబ్బులు దండుకుని మాయమౌతున్నారు. ఇటీవల ఈ ఘటనలు అనేకం చోటు చేసుకుంటున్నాయి. డ్రగ్ పార్శిల్ తరహాలోనే 'సైబర్ కిడ్నాపింగ్' పేరుతో నేరగాళ్లు సరికొత్త మోసం మొదలుపెట్టారు. ట్రావెల్ ఏజెన్సీల్లో





నమోదైన డేటా ఆధారంగా సైబర్ నేరగాళ్లు ఈ మోసాలకు దిగుతున్నట్లు పోలీసులు చెబుతున్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరిస్తున్నారు.జాగ్రత్తలు ఇలా..పిల్లల్ని కిడ్నాప్ చేశామని కాల్స్ వచ్చినప్పుడు వెంటనే డయల్ 100, స్థానిక పోలీసులకు సమాచారమివ్వాలి.ముందుగా పిల్లలకు ఫోన్ చేసి ఎక్కడున్నారో కనుక్కోవాలి. ఫోన్‌లో స్పందించకపోతే వారు చదివే విద్యాసంస్థలు, మిత్రులకు కాల్ చేయాలి. సమయం తేడా వల్ల విదేశాల్లో ఉండే వారు స్పందించకపోతే స్థానిక పోలీస్‌స్టేషన్లలో సంప్రదించాలి.

# ఈ నగరానికి ఏమైంది?

కరీంనగర్ : కరీంనగర్ కమిషనరేట్ పరిధిలో అసాంఘిక కార్యక్రమాలు, నేరాలు పెరిగిపోతున్నాయి. ఇళ్లలో చోరీలు, గంజాయి రవాణా వంటి ఆందోళన కలిగించే ఘటనలతో జనాల్లో అభద్రతా భావం నెలకొంది. అర్ధరాత్రి సమయంలో రహదారులపైనే యువత వేడుకలు చేసుకుంటుండగా అటుగా వెళ్లే వాహనదారులు ఇబ్బంది పడుతున్నారు. కొందరు యువకులు రహదారులు, కాలనీలపై బైక్‌లపై తిరుగుతూ హంగామా చేస్తున్నారు. పెట్రోలింగ్ వాహనాలు కనిపించడం లేదు. మరోవైపు రాత్రి వేళ ఎవరైనా రహదారులపై ఇష్టానుసారంగా వ్యవహరిస్తే కేసు నమోదు చేసి కోర్టులో హాజరుపరుస్తామని, అర్ధరాత్రి అనుమతి లేకుండా వ్యాపార లావాదేవీలు కొనసాగిస్తే జరిమానా విధించడంతోపాటు కఠిన చర్యలు తీసుకుంటామని కరీంనగర్ టౌన్ ఏసీపీ నరేందర్ స్పష్టం చేశారు.

**59 దొంగతనాలు..**

కమిషనరేట్ పరిధిలో 18 ఠాణాలు ఉన్నాయి. దాతల సహకారంతో పోలీసు శాఖ దాదాపు అన్ని గ్రామాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసింది. అయినా ఎక్కడో ఒకచోట దొంగతనాలు జరుగుతూనే ఉన్నాయి. నిర్వహణలో నిర్లక్ష్యం కారణంగా కొన్నిచోట్ల సీసీ కెమెరాలు పనిచేయడం లేదు. చోరీ కేసుల్లో 40 శాతం మాత్రమే సొత్తు రికవరీ చేసినట్లు తెలిసింది.అద్దె గదుల్లో గంజాయి వ్యాపారం

బిహార్, ఛత్తీస్‌గఢ్, ఒడిశా, మహారాష్ట్రలకు చెందిన వలస కార్మికులతోపాటు విశాఖ ఏజెన్సీ ప్రాంతాల నుంచి మధ్యవర్తుల ద్వారా కరీంనగర్‌కు చెందిన యువకులు, వ్యాపారులు గంజాయిని దిగుమతి చేసుకుంటున్నారు. విశాఖపట్నం, కాకినాడ, మహారాష్ట్రకు చెందిన ముగ్గురు ఇటీవల కారులో కరీంనగర్ మీదుగా మహారాష్ట్రకు రూ.18 లక్షల విలువగల 70 కిలోల గంజాయిని తరలిస్తుండగా పట్టణ పోలీసులు



పట్టుకున్నారు. కొన్నిరోజుల క్రితం మానేరు జలాశయం సమీపంలో కొందరు యువకులు భవన నిర్మాణ సంస్థ పేరిట అద్దెకు తీసుకొని గంజాయి విక్రయిస్తున్నట్లు పోలీసులు గుర్తించి అరెస్టు చేశారు.

తెలిసినా తెలియనట్లుగా..

నగరంలో అర్ధరాత్రి అక్రమ మద్యం వ్యాపారం జోరుగా సాగుతోంది. కమిషనరేట్ పరిసర ప్రాంతాల్లో పలు హోటళ్లు రాత్రి 2 గంటల వరకు నడుస్తున్నా.. ఎవరూ పట్టించుకోవడం లేదు. పోలీసు వాహనం వస్తున్నా.. ఏం చేయరనే భావన కొందరి వ్యాపారుల్లో ఉందంటే పరిస్థితి అర్థం అవుతోంది. కొంతమంది సిబ్బంది.. అక్రమార్కులకు సహకరిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

రయ్.. రయ్.. అంటూ హంగామా

ఇటీవల జన్మదిన వేడుకలు తదితర కారణాలతో అర్ధరాత్రి రహదారులపైనే మద్యం తాగుతూ హంగామా చేస్తున్నారు. ఎవరైనా అడ్డుకుంటే వారిపై దాడులకు పాల్పడిన ఘటనలూ ఉన్నాయి. ఇటీవల ఓ పోలీసు అధికారిపైనే దాడికి యత్నించిన కొందరు యువకులు అక్కడి నుంచి పారిపోయారు. ప్రజాప్రతినిధి ద్వారా మంతనాలు జరిపి కేసు లేకుండా చేసుకున్నట్లు తెలిసింది.

పోలీసు సిబ్బంది కొరత

జిల్లాల విభజన జరగనప్పుడు సుమారు 3,600 మంది వరకు పోలీసులు ఉండేవారు. జిల్లాల ఏర్పాటు, నూతన ఠాణాలను ప్రారంభించడంతో సిబ్బంది కొరత ఏర్పడింది. కరీంనగర్ కమిషనరేట్ పరిధిలో మొత్తం 1,500 మంది సిబ్బంది పలు విభాగాల్లో పనిచేస్తున్నారు. నగరంలో ట్రాఫిక్ మినహా మూడు ఠాణాల్లో 40 మందికి మించి లేరు. ఉన్నవారిని బందోబస్తు నిమిత్తం వివిధ ప్రాంతాలకు పంపడంతో సిబ్బంది కొరత ఏర్పడుతోంది. 12 మంది సిబ్బందితోనే గన్నేరువరం ఠాణాను కొనసాగిస్తున్నారు. బ్లూకోల్ట్స్ విభాగ కానిస్టేబుళ్లు, హోంగార్డులు రాత్రుళ్లు గస్తీ నిర్వహించాలి కానీ.. సిబ్బంది కొరత కారణంగా కొన్నిచోట్ల హోంగార్డు ఒక్కరే మొత్తం చూసుకోవాల్సి వస్తోంది.

# బ్యాటరీలతో సింగరేణి సరికొత్త ఆలోచన



గోదావరిఖని : బొగ్గు ఉత్పత్తి రంగంలో అనేక ప్రయోగాలతో రికార్డులు సృష్టిస్తున్న సింగరేణి.. విద్యుత్తు ఆదాలోనూ కొత్త ప్రయోగం చేపట్టనుంది. ఉత్పత్తి చేసిన విద్యుత్తును అవసరం మేరకు వినియోగించుకొని.. మిగతాది నిల్వ చేసుకునే ఆలోచన చేసింది. దీనివల్ల సంస్థకు భారీ మొత్తంలో ఆదాయం సమకూరనుంది. ఇందుకోసం బ్యాటరీలను కొనుగోలు చేసేందుకు టెండర్లను ఆహ్వానించింది. బొగ్గు ఉత్పత్తితోపాటు విద్యుత్తు ఉత్పత్తి రంగంలోనూ సింగరేణి రాణిస్తుంది. థర్మల్‌తోపాటు సౌర విద్యుత్తు ఉత్పత్తి కేంద్రాలను నెలకొల్పింది. వీటిద్వారా ఉత్పత్తి చేస్తున్న విద్యుత్తును.. ఒప్పందానికి మించి గ్రిడ్‌కు సరఫరా చేస్తుంది. దీంతో విద్యుత్తు వృథాగా పోతుంది. దీనిని దృష్టిలో పెట్టుకొని నిల్వ చేసుకోవాలనే ఉద్దేశంతో.. బ్యాటరీ విధానాన్ని అందుబాటులోకి తీసుకువచ్చేందుకు చర్యలు చేపట్టింది.

**వృథాగా 4 లక్షల యూనిట్లు..**

సింగరేణి సంస్థ మొత్తం విద్యుత్తును డిస్కంకు సరఫరా చేస్తుండగా.. నెలకు నాలుగు లక్షల యూనిట్ల విద్యుత్తును వృథాగా కోల్పోవాల్సి వస్తుంది. పరిశ్రమల అవసరాలకు ఒక యూనిట్‌కు రూ.6.65 పైసలు.. సాయంత్రం 6నుంచి రాత్రి 10గంటల వరకు మరో యూనిట్‌కు రూపాయి చొప్పున అదనంగా సింగరేణి చెల్లిస్తుంది. అంటే ఈ సమయంలో ఒక యూనిట్‌కు రూ.7.65 పైసలు పడుతుంది. ఈ భారాన్ని సంస్థ మోయాల్సి వస్తుంది. దీంతో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో బ్యాటరీలను ఏర్పాటుచేసి.. ఈ విద్యుత్తును అందులో నిల్వ చేయనుంది. దీని ద్వారా సింగరేణికి చెందిన విద్యుత్తు కేంద్రంలోని ఒక యూనిట్ ద్వారా ఉత్పత్తి చేసే విద్యుత్తును నిల్వ చేసుకునే అవకాశముంది.

**నిల్వ ఇలా..**ప్రస్తుతం సింగరేణి 1200 మెగావాట్ల థర్మల్ విద్యుత్తు కేంద్రం, మరో 272 మెగావాట్ల సౌర విద్యుత్తు కేంద్రాల ద్వారా ఉత్పత్తవుతున్న విద్యుత్తును రాష్ట్ర గ్రిడ్‌కు.. అక్కడి నుంచి డిస్కంల ద్వారా వివిధ అవసరాలకు సరఫరా చేస్తుంది. దీంతో రూ.5 కోట్ల అంచనాతో బ్యాటరీలను కొనుగోలు చేయాలని ప్రణాళికలు చేసుకుంది. పగలు ఉత్పత్తయ్యే సౌర విద్యుత్తును బ్యాటరీలో నిల్వ చేసుకునే అవకాశముంది. ఈ విధానాన్ని 'బ్యాటరీ ఎనర్జీ స్టోరేజీ సిస్టం'గా పిలుస్తారు.

# బాలికలకు భద్రతిద్దాం!



కరీంనగర్ : ఆడపిల్లలపై సభ్య సమాజం తలదించుకునే దారుణాలు అక్కడక్కడా చోటుచేసుకుంటుండటం ఆందోళన కలిగిస్తోంది.. ఇటీవల సుల్తానాబాద్ సమీపంలోని ఓ రైస్‌మిల్లులో అయిదేళ్ల చిన్నారిపై మానవ మృగం చేసిన దారుణం ఇంకా అందరిని బాధపెడుతోంది. తాజాగా మహారాష్ట్రలోని ఠాణె జిల్లా బద్లాపూర్‌లోని ఓ ప్రైవేటు బడిలో మూడు, నాలుగేళ్లున్న ఇద్దరు చిన్నారులపై స్వీపర్ అత్యాచారానికి పాల్పడిన ఘటన ఆవేదనలో ముంచెత్తింది.. అయిదేళ్ల కిందట కరీంనగర్ కిసాన్ నగర్‌లో ఓ పీఈటీ మూడేళ్ల బాలికపై లైంగిక దాడికి యత్నించి కటకటాలపాలయిన ఘటన గుర్తుకు వస్తోంది. ఉమ్మడి జిల్లాలో సగటున రెండు రోజులకో పోక్సో కేసు నమోదవుతున్న నేపథ్యంలో తల్లిదండ్రులతోపాటు పాఠశాలల నిర్వాహకులు తగు జాగ్రత్తలు తీసుకుంటేనే బాలికలకు భద్రత ఇవ్వగలం. పోలీసులు, విద్యాశాఖ, ఐసీడీఎస్ సంయుక్తంగా సాగి భద్రత చర్యలు చేపట్టాలి.

తల్లిదండ్రులూ ఇవి అవసరం..

తల్లిదండ్రులు పిల్లలకు శరీర భద్రత గురించి అవగాహన కల్పించాలి.

చిన్న వయసు నుంచే సొంతంగా మల, మూత్ర విసర్జనకు వెళ్లడం నేర్పించాలి.శరీరంలోని ఇతరులు తాకకూడని అవయవాల గురించి వివరించాలి.

సహజంగా తాకడానికి.. ఉద్దేశపూర్వకంగా తగలడానికి ఉండే వ్యత్యాసాన్ని వివరించి చెప్పాలి.ఎవరైనా అసభ్యంగా ప్రవర్తిస్తుంటే వెంటనే తల్లిదండ్రులకు, బడిలో ఉపాధ్యాయులకు చెప్పమనాలి.

తమతో ఎవరైనా ఇబ్బందికరంగా ప్రవర్తించినప్పుడు గట్టిగా అరవడం ద్వారా చుట్టుపక్కలవారి సాయం పొందాలని వివరించాలి.

తల్లిదండ్రులకు తెలియకుండా ఎంత తెలిసిన వారి వెంటైనా వెళ్లొద్దని చెప్పాలి.

ఆత్మరక్షణ విద్య కచ్చితంగా నేర్పించాలి.

పక్కాగా అమలు చేస్తే..

బాలికలు మాత్రమే చదివే చోట మగవారికి ఉద్యోగావకాశాలు ఏ రకంగానూ ఉండకూడదనే నిబంధనలున్నా చాలాచోట్ల ఈ విషయాన్ని విస్మరిస్తున్నారు.

గురుకులాలు, కస్తూర్బా విద్యాలయాల లోపలికి ఎట్టి పరిస్థితుల్లో మగవారిని అనుమతించొద్దు.

పీఈటీలు, ఆపరేటర్లు, వాచ్‌మెన్, వంటవాళ్లుగా పురుషులు ఉండకూడదనే ఉత్తర్వులు గతంలో ఉన్నాయి.

పాఠశాల, వైద్యారోగ్య శాఖ, పోలీసు, ఐసీడీఎస్ విభాగాలతో ఉన్న కమిటీలు బడులను తరచూ సందర్శించాలి.

ప్రైవేటు పాఠశాలలు, పూర్వ ప్రాథమిక విద్యనందించే బడుల్లో మహిళలే సహాయకురాలుగా ఉండాలి.

పాఠశాలల్లో పని చేసే సిబ్బంది ప్రవర్తనను ఎప్పటికప్పుడు పరిశీలించాలి.

విద్యార్థులతో వారు మెలుగుతున్న తీరును గమనించి అనుమానాస్పదంగా కనిపిస్తే తగు చర్యలు తీసుకోవాలి.

పాఠశాలల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడమే కాదు వాటి దృశ్యాలను క్రమంతప్పకుండా పరిశీలించడమూ అవసరం.

బాలికల మరుగుదొడ్ల ప్రాంతానికి పురుష సిబ్బంది వెళ్లకుండా ఏర్పాటు చేయడంతోపాటు కచ్చితంగా ఆ ప్రాంతంలో మహిళా ఆయాలను నియమించాలి.

బాధ్యతగా వ్యవహరిస్తున్నాం..

కరీంనగర్ విద్యావిభాగం : ఉమ్మడి జిల్లాలోని ప్రైవేటు పాఠశాలల్లో చదివే బాలికల భద్రత విషయంలో యాజమాన్యాలు ఇప్పటికే బాధ్యతతో వ్యవహరిస్తూ తగు చర్యలు చేపడుతున్నాయి. వార్డెన్‌లు, ఇతర సిబ్బందిగా ఎక్కువ శాతం మహిళలనే నియమించుకుంటున్నాయి. పురుషులను నియమించుకున్నా వారి వయసు, వ్యక్తిగత చరిత్రను పరిశీలించి తీసుకుంటున్నారు. బాలికలకు బ్యాడ్ టచ్, గుడ్ టచ్‌ల గురించి ప్రాథమిక స్థాయి నుంచే మహిళా ఉపాధ్యాయినులు అవగాహన కల్పిస్తున్నారు. మరింత పకడ్బందీగా వ్యవహరించడంపై దృష్టి పెడతాం.వై.శేఖర్ రావు, రాష్ట్ర ప్రధాన సలహాదారు, ట్రస్మా

# నేతల్లో చిగురిస్తున్న ఆశలు



సిరిసిల్ల : రైతులు, వ్యాపారులకు అనుసంధానంగా ఉంటూ సేవలు అందించడంతోపాటు మద్దతు ధరలు పొందేలా అన్నదాతలకు మేలు చేయాలనే ఉద్దేశంతో ఏర్పాటు చేసిన మార్కెట్ కమిటీలు పాలకవర్గాలు లేక బోసిపోతున్నాయి. గత ప్రభుత్వ హయాంలో ఏర్పాటు చేసిన వాటిని రాష్ట్రంలో నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం కొన్ని నెలల క్రితమే రద్దు చేసింది. జిల్లాలో 10 మార్కెట్ కమిటీలు ఉన్నాయి. ఇందులో ఇల్లంతకుంట మార్కెట్ కమిటీకి పాలకవర్గాన్ని ఇటీవలే నియమించింది. దీంతో మిగతా వాటికి కూడా ఏర్పాటు చేసే అవకాశం ఉండటంతో అధికార పార్టీ నేతల్లో ఆశలు చిగురిస్తున్నాయి. ఆశావహులు నాయకులను ప్రసన్నం చేసుకునే పనిలో నిమగ్నమయ్యారు. కొందరు అయితే తమకు అవకాశం వస్తుందన్న ఆశతో ఎదురుచూస్తోన్నారు.

ఇదీ పరిస్థితి...

మార్కెట్ కమిటీలు చాలా సంవత్సరాల నుంచి కొనసాగుతున్నాయి. అధికారంలో ఎవరు ఉంటే ఆ పార్టీకి చెందిన నాయకులనే పాలకవర్గంగా నియమిస్తుంటారు. గత ప్రభుత్వం మార్కెట్ కమిటీల్లో సైతం రిజర్వేషన్లు తీసుకొచ్చింది. వాటి ప్రకారం నియమిస్తూ వచ్చింది. దీనికి తోడు గతంలో పాలకవర్గం కాలపరిమితి మూడేళ్లు ఉండేది. ప్రస్తుతం ఏడాదికే ఇస్తున్నారు. తర్వాత ఆరు నెలలకు ఒకసారి చొప్పున రెండు సార్లు పెంచుకునే అవకాశాన్ని కల్పించారు. గత ప్రభుత్వం ఏర్పాటు చేసిన రిజర్వేషన్లను ప్రస్తుత ప్రభుత్వం కొనసాగిస్తుందా, లేదా అనే చర్చ నేతల మధ్య సాగుతోంది. మార్కెట్ కమిటీ ఛైర్మన్‌తోపాటు వైస్ ఛైర్మన్ అవకాశం కోసం ఇప్పటికే సీనియర్ నాయకులు ప్రయత్నాలు ముమ్మరం చేశారు. త్వరలోనే వీటి ఎంపిక ఉంటుందని నేతలు చెబుతున్నారు. ఈ విషయమై మార్కెటింగ్ శాఖ జిల్లా అధికారి ప్రకాశ్‌ను వివరణ కోరగా మార్కెట్ కమిటీలకు పాలకవర్గాలను తప్పకుండా రిజర్వేషన్ల ప్రకారమే నియమిస్తుందని తెలిపారు. జిల్లాలో ఇంకా 9 మార్కెట్ కమిటీలకు నియమించాల్సి ఉందన్నారు. ఇప్పటి వరకు జిల్లా నుంచి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించలేదని, ఎంపిక ప్రక్రియ కొనసాగుతుందని పేర్కొన్నారు.

యామకం చేయాల్సినవి: సిరిసిల్ల, బొప్పాపూర్, గంభీరావుపేట, పోత్గల్, వీర్నపల్లి, వేములవాడ, రుద్రంగి, కోనరావుపేట, బోయినపల్లి

# జ్వరమొచ్చింది..

కరీంనగర్ : ఉమ్మడి జిల్లాలో ఏ ఇంటి తలుపు తట్టినా ఒక్కరైనా జ్వరం బారిన పడిన వారుంటున్నారు.. ప్రభుత్వ.. ప్రైవేటు ఆస్పత్రులు ఏవి చూసినా జ్వరం, డెంగీ బాధితులతో కిటకిటలాడుతున్నాయి.. సరైన సమయంలో చికిత్స అందక మరణాలూ చోటుచేసుకుంటున్నాయి.. జ్వరమే కదా అని కొందరు సొంత వైద్యం చేసుకోవడం.. ఆర్‌ఎంపీల వద్ద చికిత్సలు చేయించుకోవడం.. పరిస్థితి విషమించిన తరవాత పెద్దాసుపత్రులకు వెళ్లడంతో ప్రాణాల మీదికి తెచ్చుకుంటున్నారుజాగ్రత్తలతో జ్వరాలు, డెంగీ రాకుండా చూసుకోవచ్చని.. వచ్చినా సరైన వైద్యం, విశ్రాంతితో కోలుకోవచ్చని వైద్యులు చెబుతున్నారు.

జాగ్రత్తలతో నివారణ

డా.విజయ మోహన్‌రెడ్డి.ఫిజిషియన్

ప్రశ్న : జ్వరం రాగానే వైద్యుడి వద్దకు వెళ్లాలా? ప్రాథమిక చికిత్స ఏమైనా ఉందా?

జవాబు : ప్రస్తుతం జ్వరాల తీవ్రత పెరిగింది. జ్వరం రాగానే వారి వయసు, బరువు ప్రకారం పారాసిటమాల్ మాత్ర వేసుకోవడం ప్రాథమిక అవసరం. దీంతో పాటు విశ్రాంతి తీసుకోవాలి. ఒకరోజు కన్నా ఎక్కువ ఉంటే వైద్యుడి వద్దకు వెళ్లాలి.

ప్ర : జ్వరం వచ్చిన తర్వాత ఎన్ని రోజులకు ఏఏ పరీక్షలు చేయడం వల్ల ఫలితాలు పూర్తి స్థాయిలో తెలుసుకునే అవకాశం ఉంటుంది.

జ : రెండు రోజుల వరకు తగ్గకుండా ఒళ్లు నొప్పులు, శరీరంపై దద్దుర్లు రావడం, మూత్రం, మలంలో రక్తం రావడం, పళ్ల చిగుళ్ల నుంచి రక్తం వంటివి వచ్చినట్లైతే కచ్చితంగా వైద్యుడి వద్దకు వెళ్లి సీబీపీ రక్త పరీక్ష చేయించాలి. అందులో తెల్ల రక్తకణాలు, ప్లేట్‌లెట్స్ తగ్గితే మందులు వాడాలి. డెంగీకి సంబంధించి ఎలీసా పరీక్ష చేయిస్తేనే డెంగీ నిర్ధారణ అవుతుంది. అలా నిర్ధారణ కాగానే వైద్యుడి సలహా మేరకు మందులు వాడాలి. 20 వేల లోపు ప్లేట్‌లెట్స్ తగ్గిపోతే తీవ్రంగా భావించాలి. లక్షలోపు ఉన్నా వైద్యుడి పర్యవేక్షణలో ఉండాలి. జ్వరం తీవ్రంగా ఉన్నపుడు రక్తపోటు తగ్గే అవకాశం ఉంటుంది. వాంతులు అవుతాయి. ఇతర కారణాలు కూడా ఉంటాయి. వైద్యుడి పర్యవేక్షణ అవసరం.

ప్ర : ఔషధాల వాడకం ఎలా ఉండాలి?

జ : జ్వరంతో ఉన్నవారు మొదట్లో పారాసిటమాల్ మాత్ర వాడుకుంటూ పళ్ల రసాలు తీసుకోవాలి. యాంటీబయాటిక్స్ వైద్యుడి సూచన మేరకు ఉపయోగించాలి. డెంగీతో బాధ పడేవారు నొప్పి నివారణ మాత్రలు, సూదిమందు వాడొద్దు. లక్షణాలు తీవ్రంగా ఉన్నపుడు అసలు తీసుకోవద్దు. బాగా నొప్పులు ఉన్నాయని వెళ్తే కొందరు ఆర్‌ఎంపీలు ఇవి ఇస్తున్నారు. ఇది ప్రమాదకరం. అర్హులైన వైద్యుల సూచనలు మాత్రమే పాటించాలి.

ప్ర : వృద్ధులు, పిల్లలు, గర్భిణులు, బాలింతలు జ్వరం బారిన పడితే..?

జ : వైద్యుల పర్యవేక్షణలోనే మందులు వాడాలి. జ్వరం వచ్చిన పిల్లలను బడికి పంపించవద్దు. అతడిని కుట్టిన దోమ ఇతర పిల్లలకు కూడా కుడితే జ్వరాలు వస్తాయి. దోమ వల్ల జ్వరం వచ్చిన వారు ఇతరులకు, ముఖ్యంగా పిల్లలకు దూరంగా ఉండాలి.

ప్ర : వ్యక్తిగత, ఇంటి పరిశుభ్రత ఎలా ఉండాలి. జ్వరం బారిన పడకుండా తీసుకోవాల్సిన చర్యలు ఏమిటి?

జ : దోమలు లేకుండా అన్ని జాగ్రత్తలు పాటించాలి. జ్వరం బారిన పడ్డవారు తప్పనిసరిగా దోమ తెరలు వాడాలి. ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ లేకుండా చూసుకోవాలి. పరిసరాలన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాలి. జ్వరం బారిన పడ్డవారు పళ్ల రసాలతోపాటు అన్నం మెత్తగా వండి ద్రవ రూపంలో తీసుకోవాలి. మాంసాహారం, వేపుళ్లు తినొద్దు. పూర్తిగా విశ్రాంతి తీసుకోవాలి.

ప్ర : జ్వరం తగ్గిన తర్వాత తీసుకోవాల్సిన జాగ్రత్తలు

జ : జ్వరం తగ్గిన తర్వాత వారం రోజుల పాటు విశ్రాంతి అవసరం. తేలికగా జీర్ణమయ్యే ఆహారం తీసుకోవాలి.

ఎలీసా పరీక్షతోనే డెంగీ నిర్ధారణ

జ్వరాల విజృంభణ నేపథ్యంలో అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నాం. ప్రతి మంగళ, శుక్రవారాలలో డ్రైడే నిర్వహించడంతోపాటు ఎక్కువ మంది జ్వరాల బారిన పడిన ప్రాంతంలో వైద్య శిబిరం నిర్వహిస్తున్నాం. అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, పల్లె, బస్తీ దవాఖానాల్లోనూ జ్వర నివారణకు వైద్యం అందుబాటులో ఉంది. డెంగీ పాజిటివ్ వచ్చిన వారిని కరీంనగర్ జనరల్ ఆస్పత్రికి తరలించి వైద్యం అందిస్తున్నాం. జ్వరం వచ్చి ప్లేట్‌లెట్లు తగ్గాయని అనగానే డెంగీ అని భయపడొద్దు. ఎలీసా పరీక్షలో నిర్ధారణ అయితేనే డెంగీగా భావించాలి. డాక్టర్ సుజాత, జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి

# కూల్చేస్తే సరి..!

సూర్యాపేట : పట్టణాలు, గ్రామాల్లో పాత భవనాలు ప్రమాదకరంగా మారుతున్నాయి. ఏళ్ల కిందట నిర్మించినవి కావటంతో శిథిలావస్థకు చేరాయి. ముసురులకు, వర్షాలకు నాని కూలిపోతున్నాయి. వాటిని కూల్చకుండా ఇంటి యజమానులు నిర్లక్ష్యం వహిస్తున్నారు. గతేడాది నాగారం మండల కేంద్రంలో వర్షానికి మట్టి గోడలు కూలి తల్లిదండ్రులతో సహా కుమారుడు మృతిచెందారు. ఆ ఘటన మరవక ముందే ఆత్మకూర్(ఎస్) మండలం నెమ్మికల్‌లో ఇద్దరు అన్నదమ్ముళ్లపై ఇంటి పక్కన గోడ కూలింది. ప్రమాదంలో ఒకరు మృతిచెందగా.. మరొకరి పరిస్థితి విషమంగా మారింది.

ఇదీ పరిస్థితి..సూర్యాపేట, నల్గొండ, యాదాద్రి జిల్లాల్లో 19 పురపాలికలు, 1740 గ్రామ పంచాయతీలున్నాయి. పట్టణాల్లో ఏళ్ల నాటి పాత భవనాలున్నాయి. శిథిల భవనాల యజమానులకు పుర అధికారులు నోటీసులు జారీ చేస్తున్నారే తప్ప పూరిస్థాయిలో చర్యలు చేపట్టడం లేదు.

ఇటీవల కురిసిన వర్షాలకు సూర్యాపేట పట్టణంలోని రాజీవ్‌నగర్‌లో ఏళ్ల నాటి పాత ఇల్లు కూలిపోయింది. ఇంట్లో ఎవరూ లేకపోవడంతో ప్రమాదం తప్పింది. ఇలాంటి ఇళ్లు ఉమ్మడి నల్గొండ జిల్లాలోని అన్ని పురపాలికల్లో, గ్రామాల్లో ఉన్నాయి. భారీ వర్షాలకు గోడలు నాని కూలే ప్రమాదం ఉంది. ఈ ఇళ్ల యజమానులకు సంబంధిత అధికారులు నోటీసులు జారీ చేసి కూల్చివేసే చర్యలు చేపట్టాల్సి ఉన్నా తమకేమిపట్టనట్లు వ్యవహరిస్తున్నారు.

గుర్తించినా.. పట్టించుకోవటం లేదు

వానాకాలం ముందు ఉమ్మడి జిల్లాలో పాత భవనాల ఇళ్లను గుర్తించేందుకు అధికారులు ఇంటింటి సర్వే చేపట్టారు. పట్టణాలు, గ్రామాల్లో అప్రమత్తం చేసినా ఇంటి యజమానుల్లో అవగాహన కలగటం లేదు. జూన్‌లో పురలు, పట్టణాల్లో పాత భవనాలున్న వారి ఇంటింటికీ వెళ్లి నోటీసులు జారీ చేశారు. కానీ కొందరు ఇళ్ల యజమానులు మాత్రం తమకేమి పట్టనట్లు ఉండిపోయారు.

చర్యలు తీసుకుంటాం..

శ్రీనివాస్, పుర కమిషనర్, సూర్యాపేట

పురపాలికల్లో పాత ఇళ్లపై చర్యలు తీసుకుంటాం. మరోసారి యజమానులకు నోటీసులు జారీ చేస్తాం. ప్రమాదకరంగా ఉంటే ఖాళీ చేయించి కూల్చివేయిస్తాం. ఇప్పటికే జూన్‌లో సర్వే చేపట్టి ఇలాంటివి గుర్తించి అప్రమత్తం చేశాం. మరోసారి చర్యలు చేపడతాం.

# సాగు.. డీలా

పరిగి: వానాకాలం సీజన్ దాదాపు ముగింపు దశకు చేరుకుంటున్నా సాగు సమస్యలు జిల్లాలో అన్నదాతను వెంటాడుతూనే ఉన్నాయి. ఈసారి వర్షాకాలంలో జిల్లా వ్యాప్తంగా ఒక్క భారీ వర్షం కూడా పడలేదు. జలాశయాలు తగ్గిపోయాయి. ఇతర పంటలకు వాతావరణ పరిస్థితులు కాస్త అనుకూలంగా ఉన్నప్పటికీ వరి విస్తీర్ణం భారీగా పడిపోయింది. బోర్లలో నీటి మట్టం అడుగంటిపోవడంతో రైతులు నేటికీ నింగికేసి నిరీక్షిస్తున్నారు. వివిధ రకాల పంటల విస్తీర్ణం, పప్పు ధాన్యాలతో పాటు మొక్కజొన్న కూడా విస్తీర్ణం తగ్గిపోయింది. ఈ పరిస్థితులకు సంబంధించి 'న్యూస్‌టుడే' కథనం.

**1.5లక్షల ఎకరాల తగ్గుదల**

జిల్లాలో ఖరీఫ్ కాలం ఆరంభం కాగానే వర్షాలపై ఎంతో ఆశతో చెరువులు, కుంటలు, బోరు బావుల కింద నారుమళ్లను పోసుకున్నారు. అవి వర్షాలు లేక నీరందక బీటలు వారుతున్నాయి. జిల్లాలో సాధారణ సాగు 5.78 లక్షల ఎకరాలైతే ఈసారి కేవలం 4.72 లక్షల ఎకరాలను మించలేదు. అంటే 1.5 లక్షల ఎకరాల్లో సాగు పడిపోయింది. ఇప్పుడు వర్షాలు పడినా వరికి మినహా మిగతా పంటలేవీ సాగులోకి రాని పరిస్థితి. సరైన వర్షాలు లేక ఈసారి జిల్లాలోని ప్రధాన జలాశయాలు నిండుగా నీరు లేక వెలవెల బోతున్నాయి.



ఎదురుచూపులే మిగులుతున్నాయి

సాగు కోసం ఈసారి ఎదురు చూపులే మిగులుతున్నాయి. నారుమళు పోసుకుని దాదాపు రెండు నెలలు కావస్తోంది. ఇప్పటికే 20రోజుల ఆలస్యం జరిగింది. మరో పదిరోజులు గడిస్తే ఎలాటి ప్రయోజనం ఉండదు. వెంకటయ్య, రైతు

వర్షాభావమే ప్రధాన కారణం

ప్రస్తుతం వరి మినహా ఇతర పంటలన్నీ ఆశాజనకంగానే ఉన్నా వర్షాలు పడితే అన్నదాత కష్టం తీరుతుంది. ఆశించిన మేరకు వర్షాలు లేకపోవడమే సాగు విస్తీర్ణం తగ్గడానికి కారణం. ఈనెలాఖరు వరకు మాత్రమే వరి సాగు చేయాలి. గోపాల్, జిల్లా వ్యవసాయాధికారి.

# ఈ నిర్లక్ష్యాన్ని ఏమ'నాలా'?

హైదరాబాద్: రాజధానిలో భారీ వర్షం కురిస్తే దాదాపు కోటి మంది నరకయాతన అనుభవిస్తున్నారు. ఏ కాలనీ మునిగి ఇళ్లలోకి నీరు వస్తుందోనని ఆందోళన చెందుతున్నారు. హైదరాబాద్‌లోని నాలాల సామర్థ్యం గంటకు 2 సెం.మీ వర్షపాతాన్ని మాత్రమే తట్టుకుంటుంది. దాన్ని 5సెం.మీ పెంచుతామని ఏళ్లుగా జీహెచ్ఎంసీ చెబుతూనే ఉంది. ఆచరణ మాత్రం కనిపించడం లేదు.

నాలాలపై 12 వేల ఆక్రమణలు ఉన్నాయని ఓయంట్స్ కమిటీ, కిర్లోస్కర్ కమిటీ, 2020లో ఏర్పాటైన వేర్వేరు శాఖల ప్రభుత్వ అధికారుల



కమిటీలు తేల్చిచెప్పాయి. అప్పటి ప్రభుత్వం ఆక్రమణల తొలగింపు పనులు చేపట్టగా..రాజకీయ కారణాలతో నిలిచిపోయింది.

నగరంలో 390 కి.మీ ప్రధాన నాలాలు, 1,250 కి.మీ చిన్నపాటి వరద నాలాలు ఉన్నాయి. 70శాతం మేర ఆక్రమణకు గురయ్యాయి. ఐడీఎల్ చెరువు, ఫాక్స్‌సాగర్, సున్నం చెరువు, కామునిచెరువు, పాతబస్తీలోని నాలాలు, వరద నీటి నాలాలపై స్లాబులు వేసి కట్టడాలు నిర్మించారు. కోట్లు వెచ్చిస్తున్నా.. నాలాల్లో పూడికతీతకు జీహెచ్ఎంసీ ఏటా రూ.50కోట్లతో పనులు చేపడుతోంది. అవి సగం కూడా జరగడం లేదని.. నకిలీ బిల్లులతో కొందరు ఇంజినీర్లు, గుత్తేదారులు పూడికతీత పనులను మమ అనిస్తున్నారన్న ఆరోపణలున్నాయి. వ్యూహాత్మక నాలాల అభివృద్ధి కార్యక్రమం కింద రూ.890 కోట్లతో నాలా పనులు చేపట్టగా.. అందులో రూ.450 కోట్ల పనులు మాత్రమే జరిగాయి.

# ప్లాస్టిక్ పునర్వినియోగానికి ఆన్‌లైన్ వేదిక

హైదరాబాద్: దేశంలోని మెట్రో నగరాలు.. పట్టణ ప్రాంతాల్లో ప్లాస్టిక్ పునర్వినియోగాన్ని పెంచేందుకు కేంద్ర ప్రభుత్వం ఆన్‌లైన్ వేదికలను సిద్ధం చేస్తోంది. ప్లాస్టిక్ పునర్వినియోగం, వ్యర్థాల నిర్వహణపై ఆరు నెలల క్రితం కేంద్ర మానవ వనరుల మంత్రిత్వశాఖ, ఐఐటీ బాంబే, గుహవాటి, బనారస్ హిందూ విశ్వవిద్యాలయాలు పోటీలు నిర్వహించగా.. ట్రిపుల్‌ఐటీ హైదరాబాద్ విద్యార్థులు రూపొందించిన డిజైన్‌కు ప్రథమ స్థానం దక్కింది. ఈ డిజైన్‌తోపాటు మరిన్ని



డిజైన్లను పరిశీలించిన అనంతరం కేంద్ర ప్రభుత్వం తుది నిర్ణయం తీసుకోనుంది.

గ్రామీణ, సబర్బన్ ప్రాంతాలకు ప్రత్యేక వ్యవస్థ.. గ్రామీణ ప్రాంతాలు, సబర్బన్ ప్రాంతాల్లో ప్లాస్టిక్ వ్యర్థాల సేకరణకు ఇంటరాక్టివ్ డిజిటల్ వ్యవస్థ ఉండాలని ట్రిపుల్‌ఐటీ హైదరాబాద్ విద్యార్థులు ప్రతిపాదించారు. మెట్రో నగరాల్లో మాత్రం ప్లాస్టిక్ వ్యర్థాలను తరలించేందుకు టైమ్‌స్లాట్‌ను ముందుగానే బుక్ చేసుకోవాలి. దీంతో పాటు ప్రజలనూ భాగస్వామ్యులను చేసేందుకు ఒక టోల్‌ఫ్రీ నంబర్‌ను అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు.

# విద్యుత్ వాహనం.. రయ్ రయ్!



వికారాబాద్ : జిల్లాలో విద్యుత్తు వాహనాల వినియోగం రోజు రోజుకు పెరుగుతోంది. అయిదేళ్ల క్రితం వరకు జిల్లాలోని ప్రధాన పట్టణాలైన వికారాబాద్, తాండూరు, పరిగి, కొడంగల్‌లో ఎక్కడో ఒక చోట ఈ వాహనాలు కనిపించేవి. ప్రస్తుతం వీటి వాడకం ఎక్కువైంది. ఏ రోడ్డుపై చూసినా పది వాహనాల్లో ఒకటి ఇదే ఉంటోంది.

**పెట్రోల్ ధరలు భారమై..**

ఏటా పెరుగుతున్న పెట్రోల్, డీజిల్ ధరలు సామాన్యులనే కాదు, ఉన్నతాదాయ వర్గాలనూ బెంబేలెత్తిస్తునాయి. ఇంధనానికి ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషిస్తున్నారు. ఇందులో ప్రధానంగా కొత్తగా ద్విచక్ర వాహనాలు కొనుగోలు చేసే వారు విద్యుత్తు వాహనాల వైపు దృష్టి సారిస్తున్నారు. గతంలో విద్యుత్తు వాహనాలను అంతగా ఇష్టపడని వారు ఇపుడు వీటి కొనుగోలును ఆహ్వానిస్తున్నారు. రాబోయే కాలం వీటిదేనని కూడా పేర్కొంటున్నారు.

**కలిసొస్తున్న ప్రభుత్వ రాయితీ:** జిల్లాలో గత మూడేళ్లుగా విద్యుత్తు వాహనాల వాడకం విరివిగా పెరిగింది. తాండూరు, పరిగి, వికారాబాద్, కొడంగల్ తదితర పట్టణాల ప్రజలు విద్యుత్తు ద్విచక్ర వాహనాలను ఎక్కువగా వినియోగిస్తున్నారు. ఇందుకు నిదర్శనంగా విక్రయాల దుకాణాలు రెండంకెలకు పెరగడాన్ని పేర్కొనవచ్చు. కాలుష్యానికి చెక్ పెట్టేందుకు ఈ వాహనాల కొనుగోలుకు ప్రభుత్వం విలువలో 15 శాతం రాయితీని అందజేస్తోంది. ఇది కూడా కొనుగోళ్లు పెరగడానికి ఓ కారణంగా నిలుస్తోంది.

**రూ.25 వేల నుంచి రూ.2 లక్షల వరకు**

విద్యుత్తు ద్విచక్ర వాహనాలు ధరలు సామాన్య ప్రజలకు అందుబాటులోనే ఉంటున్నాయి. వీటి ధరలు రూ.25,000 నుంచి రూ.2,00,000 వరకు పలుకుతున్నాయి. ఒక్కసారి ఛార్జింగ్ చేస్తే 30 నుంచి 180 కిలో మీటర్ల వరకు నడుస్తున్నట్లు వాహన విక్రయదారులు తెలుపుతున్నారు. విద్యుత్తు ఖర్చు కూడా పెద్దగా ఉండదంటున్నారు. కొత్తగా గ్రాఫైండ్ బ్యాటరీలు వచ్చాయని ఇవి ఎక్కువ మైలేజీతో పాటు ఎక్కువ మన్నిక ఇస్తున్నాయని స్థానిక దుకాణ యజమాని శివకుమార్ తెలిపారు.

**విద్యార్థినులకు ఎంతో బాగుంటోంది..**నేను స్థానిక ప్రైవేట్ కళాశాలలో చదువుతున్నా. విద్యుత్తు వాహనం విద్యార్థినులకు ఎంతో అనుకూలంగా ఉంటోంది. వాహనాలు చూడటానికి అందంగా ఆకర్షణీయంగా ఉన్నాయి. పెట్రోల్ ధరలు, వాయి కాలుష్యం బాగా పెరిగిపోతున్న ప్రస్తుత తరుణంలో విద్యుత్తు వాహనాలు ఎంతో ఉపయోగకరం. ఖర్చు కలిసి వస్తోంది. దీపిక, ఎన్నెపల్లి, వికారాబాద్.

# మాకేరీ విద్యాబోధకులు!



బషీరాబాద్ : జిల్లా వ్యాప్తంగా ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల్లో విద్యాబోధకుల అవసరం ఉంది. కానీ ప్రస్తుతం 'కడా' పరిధిలో మాత్రమే నియామకానికి ఉత్తర్వులొచ్చాయి. ఇతర చోట్ల ప్రశ్నార్థకంగా మారింది. గతేడాది పదో తరగతిలో వికారాబాద్ జిల్లా చివరి స్థానంలో నిలిచిన విషయం తెలిసిందే. పునరావృతం కాకుండా ఉండాలంటే పూర్తిస్థాయిలో ఉపాధ్యాయులు ఉండాలి.

మండలానికి 15 నుంచి 20 మంది తప్పనిసరి: జిల్లాలో 764 ప్రాథమిక, 116 ప్రాథమికోన్నత, 174 ఉన్నత పాఠశాలలు ఉన్నాయి. సుమారు లక్ష మంది విద్యార్థినీ, విద్యార్థులు ఆంగ్ల, తెలుగు మాధ్యమంలో చదువుకుంటున్నారు. గతేడాది చాలా ఉన్నత పాఠశాలల్లో ఆంగ్లం, గణితం, బయోసైన్స్ బోధన చేసేందుకు ఉపాధ్యాయులు లేరు. కనీసం విద్యాబోధకులను సైతం నియమించలేదు. ఫలితంగా ఏప్రిల్-2024లో పదో తరగతి రాష్ట్ర స్థాయిలో ఫలితాల్లో 33వ స్థానంలో నిలిచిన విషయం తెలిసిందే. జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల్లో కనీసం 250 మందికిపైగా విద్యాబోధకులు అవసరం అవుతారని ఉపాధ్యాయులు పేర్కొంటున్నారు. ఎంత కుదించినా కనీసం మండలానికి 15-20 మంది అవసరం అవుతారు.

నాలుగు మండలాలకే విద్యాబోధకులు: కొడంగల్ నియోజకవర్గంలోని కొడంగల్ మండలానికి 11 మంది, దుద్యాల 12, దౌల్తాబాద్‌కు 21, బొంరాస్‌పేట మండలానికి 10 మంది చొప్పున మొత్తం 54 మంది విద్యాబోధకులను నియమించేందుకు 'కడా' ఛైర్మన్, జిల్లా పాలనాధికారి ప్రతీక్ జైన్ ఈనెల 9వ తేదీన ఉత్తర్వులు జారీ చేశారు. వీరు మూడు నెలల పాటు లేదా కొత్త ఉపాధ్యాయులు వచ్చే వరకు కొనసాగుతారని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. వీరికి నెల వేతనం రూ.15,600 ఇస్తారు. దౌల్తాబాద్ మండలానికి విద్యాబోధకుల కోసం ఎంత మంది అవసరం అవుతారనే నివేదిక అడగడంతో పంపించామని, నియమాకానికి ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు చర్యలు చేపడతామని దౌల్తాబాద్ మండల విద్యాధికారి వెంకటయ్య తెలిపారు. బషీరాబాద్ మండలంలోని జీవన్గీ ఉన్నత పాఠశాలలో బయోసైన్స్ బోధన చేసేందుకు ఉపాధ్యాయుడు లేడు. మార్కెట్ కమిటీ ఛైర్మన్ మాధవరెడ్డి చొరవ తీసుకొని ఓ వ్యక్తిని నియమించి సొంతంగా నెల వేతనం చెల్లిస్తున్నారు.

గొట్టిగకుర్ధు ఉన్నత పాఠశాలలో ఆంగ్లం బోధన చేసేందుకు ఒకే ఉపాధ్యాయుడు 6 నుంచి 10 తరగతులు తెలుగు, ఆంగ్ల మాధ్యమం బోధన చేయాల్సి వస్తోంది. ఇక్కడ మరో ఆంగ్ల ఉపాధ్యాయుడి పోస్టు ఖాళీగా ఉంది. విద్యాబోధకుడిని నియమించాల్సి ఉంది.

# పైవంతెనకు మోక్షమెప్పుడో..?



జగిత్యాల : జాతీయ రహదారి కావటంతో ఆర్అండ్‌బీ.. రూటు మారింది అని జాతీయ రహదారుల సంస్థ నిర్లక్ష్యంతో ఏటా వాహనదారులకు తిప్పలు తప్పడం లేదు. జగిత్యాల గామీణ మండలం అనంతారం వద్ద 63వ జాతీయ రహదారిపై లోలెవల్ వంతెన శిథిలావస్థకు చేరింది. దాదాపు 50 ఏళ్ల కిందట నిర్మించిన వంతెన నిర్వహణను అధికారులు పట్టించుకోవటంలేదు. జగిత్యాల నుంచి ధర్మపురి, మంచిర్యాల వైపు రాకపోకలకు ఇదే ప్రధాన రహదారి. జాతీయ రహదారి అయినప్పటికీ పై వంతెన నిర్మాణానికి మోక్షం కలగటంలేదు. వర్షాకాలంలో ఏటా భారీ వరదలకు వంతెన మునిగి రెండు మూడు రోజులు రాకపోకలు నిలిచిపోతున్నాయి. గతేడాది వంతెన ఒకవైపు కొట్టుకుపోయి కోతకు గురైంది. అధికారులు అప్పటికప్పుడు మరమ్మతు చేసి రాకపోకలు పునరుద్ధరించారు. హైలెవల్ వంతెన నిర్మాణం చేపట్టాలని కోరుతున్నా పట్టించుకోవటంలేదు.

**రూటు మార్చటంతో నీలినీడలు..**

63వ జాతీయ రహదారి నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ నుంచి మంచిర్యాల-జగదల్‌పూర్ వరకు గ్రీన్ కారిడార్ నిర్మాణానికి ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది. పాత రహదారి విస్తరణ చేపట్టగా కొన్ని ప్రాంతాల్లో రూటు మార్చి నిర్మాణం చేపడుతున్నారు. ప్రస్తుతం అనంతారం నుంచి కాకుండా పొలాస గ్రామం దాటిన తర్వాత అనంతారం పైభాగం నుంచి యశ్వాంతరావుపేట మీదుగా రహదారి నిర్మాణానికి సర్వే పూర్తి కాగా భూసేకరణ కూడా పూర్తి చేశారు. దీంతో ప్రస్తుతం అనంతారం వద్ద పైవంతెన నిర్మాణంపై నీలినీడలు కమ్ముకున్నాయి. ఈ వంతెన దాటితేనే తక్కళ్లపల్లి, కల్లెడ, నేరేళ్ల, అర్పపల్లి, ధర్మపురి, బుగ్గారం తదితర గ్రామాలకు వెళ్లాల్సి ఉంటుంది.

**నిధుల మంజూరుకు కృషి**సమస్య కొన్నేళ్లుగా నా దృష్టికి వచ్చింది. ఆర్అండ్‌బీ, జాతీయ రహదారుల సంస్థ నిర్లక్ష్యం చేయటంతో పైవంతెన నిర్మాణం ఆగిపోయింది. ప్రస్తుతం రూటు మారటంతో రాష్ట్ర రహదారులు భవనాల శాఖకు అప్పగించనున్నారు. త్వరలోనే పై వంతెన నిర్మాణానికి ప్రభుత్వంతో మాట్లాడి నిధులు మంజూరు చేయించే బాధ్యత తీసుకుంటాను.
డాక్టర్ సంజయ్‌కుమార్, ఎమ్మెల్యే, జగిత్యాల

# కట్టుదిట్టం.. నేలమట్టం

గండిపేట : హిమాయత్‌సాగర్ జంట జలాశయాల పరిధిలో అక్రమంగా నిర్మించిన ఫాం హౌస్‌లు, ఇతర నిర్మాణాలు కూల్చడానికి సర్కార్ సిద్ధమవుతోంది. నార్సింగ్ మున్సిపాలిటీ పరిధి జన్వాడలోని ప్రైవేటు ఫాం హౌస్‌ను సాగునీటి శాఖ అధికారులు పరిశీలించిన నేపథ్యంలో ఈ మొత్తం వ్యవహారం చర్చకు వస్తోంది. ఇదే తరహాలో 111 జీవో పరిధిలో అక్రమ భవనాలకూ నోటీసులు ఇవ్వనున్నట్లు చెబుతున్నారు. ఇందుకు కట్టుదిట్టంగా వ్యవహరించాలని యంత్రాంగం భావిస్తోంది. సద్వినియోగం చేసుకోవాలని.. ఈ జీవో పరిధిలో అక్రమ నిర్మాణాలను సాగునీటి శాఖ, హెచ్ఎండీఏలు కూల్చివేసే అవకాశం ఉంది. ఇందులో హైడ్రా పాల్గొనదని సంబంధిత అధికారి ఒకరు తెలిపారు. గత ఆదివారం గండిపేట జలాశయం పరిధిలోని ఎఫ్‌టీఎల్‌లోకి వచ్చే మొత్తం 40 ఫాం హౌస్‌లు, ఇతర భవనాలను హైడ్రా అధికారులు కూల్చివేశారు. ఇదే తరహాలో రెండు జలాశయాల పరిధిలో ఎఫ్‌టీఎల్ పరిధిలో ఉన్న మరికొన్నింటిని హైడ్రా గుర్తించింది. ఇవే కాకుండా 111 జీవో పరిధిలోని వందల సంఖ్యల అక్రమ నిర్మాణాలతో జలాశయాల్లోకి వర్షం నీరు చేరడం లేదు. మూసీ పునరుద్ధరణలో భాగంగా రెండు జలాశయాలను పూర్తిస్థాయిలో ఉపయోగించుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం చూస్తోంది. పర్యాటక ప్రాంతాలుగానూ తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నిర్ణయించారు. వీటి దగ్గర 500 ఎకరాల్లో టూరిజం హబ్‌ను ఏర్పాటు చేస్తామని, ఇందుకు చుట్టుపక్కల అక్రమ నిర్మాణాలు ఉండకూడదని అధికారులు చెబుతున్నారు.

తమ పరిధి కాదంటున్న హైడ్రా.. ఈ జీవో పరిధిలో ఆక్రమణలను తాము కూల్చడం లేదని హైడ్రా అధికారులు చెబుతున్నారు. ఓఆర్ఆర్ వరకే తమకు హద్దు ఉందని పేర్కొంటున్నారు. గత ఆదివారం కూల్చివేసిన భవనాలను నార్సింగ్ మున్సిపాలిటీ పరిధిలో ఎఫ్‌టీఎల్



నిర్మించిన భవనాలను మాత్రమే గత ఆదివారం కూల్చివేశామని అధికారులు తెలిపారు.

జన్వాడ జోలికి మేము వెళ్లం

జన్వాడ ఫాం హౌస్‌ను హైడ్రా అధికారులు కూల్చివేస్తారని అంతా భావించారు. ఈ ఫాం హౌస్‌ను తన మిత్రుడు నిర్మిస్తే దాన్ని తాను లీజుకు తీసుకున్నానని మాజీ మంత్రి కేటీఆర్ మంగళవారం విలేకరులకు తెలిపారు. ఈ నేపథ్యంలో ఫాం హౌస్ యజమాని హైకోర్టును ఆశ్రయించారు. నిబంధనలకు అనుగుణంగా వ్యవహరించమని ఉన్నత న్యాయస్థానం ఆదేశించింది. ఈ నేపథ్యంలో ఫాం హౌస్ తమ పరిధిలోకి రాదని హైడ్రా సీనియర్ అధికారి ఒకరు తెలిపారు.

అన్ని పార్టీల నేతలకూ భవనాలు..ఈ జీవో పరిధిలో దాదాపు లక్ష ఎకరాల వరకు ఉండగా నిషేధాజ్ఞలు అమలులో ఉన్న నేపథ్యంలో ఇక్కడ భవనాలు నిర్మించడానికి వీలులేదు. కానీ అన్ని పార్టీల నేతలకు ఇక్కడ ఫాం హౌస్‌లున్నాయి. కొందరు మంత్రులు, మాజీ మంత్రులు తరచూ వెళ్లివస్తుంటారు. కొన్నిచోట్ల 100, 50 ఎకరాల్లో ప్రహరీలు నిర్మించారు. జన్వాడ భవనాన్ని అధికారులు పరిశీలించిన నేపథ్యంలో మంత్రులు, కాంగ్రెస్ నేతలకు ఉన్న భవనాలను కూడా కూల్చాలని భారాస నేతలు డిమాండ్ చేస్తున్నారు.

# భావినగరం.. కానుంది సాకారం

హైదరాబాద్ : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఫ్యూచర్ సిటీలో ప్రాథమిక వసతులు, మౌలిక సదుపాయాలు కల్పించేందుకు రెవెన్యూ, విద్యుత్, రహదారులు,భవనాలు, టీజీఐఐసీ శాఖల అధికారులు వేగంగా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. ఈ నగరాన్ని 13,972 ఎకరాల్లో నిర్మించనున్నారు. నలువైపులా సులభంగా చేరుకునేందుకు విమానాశ్రయం నుంచి బాహ్యవలయ రహదారికి... బాహ్యవలయ రహదారి నుంచి ఫ్యూచర్ సిటీ ప్రతిపాదిత ప్రాంతాలు బేగరి కంచె, మీర్‌ఖాన్‌పేట్, ముచ్చెర్ల వరకూ 200 అడుగుల రహదారులు, అంతర్గత రహదారుల డిజైన్లను రూపొందించారు. రాజేంద్రనగర్‌లోని కొత్త హైకోర్టు నుంచి ఫ్యూచర్ సిటీ వరకూ మెట్రో రైల్ మార్గాన్ని పరిగణనలోకి తీసుకున్నారు. ఈనెల చివరి వారం నుంచి రహదారుల నిర్మాణానికి సంబంధించిన నివేదికను రూపొంది



ంచి ప్రభుత్వానికి సమర్పించనున్నారు. ఫ్యూచర్ సిటీ నిర్మాణంలో రాష్ట్ర ప్రభుత్వం ఎలక్ట్రానిక్స్, లైఫ్‌సైన్స్ పరిశ్రమలకు ప్రాధాన్యం ఇవ్వనుంది. ఎలక్ట్రానిక్స్, సాధారణ పరిశ్రమలకు 4,774 ఎకరాలు కేటాయించారు. వీటిని స్థాపించేందుకు విదేశీ సంస్థలు ఆసక్తి ప్రదర్శిస్తున్నాయి. కొంగరకలాన్‌లో ఆపిల్ ఫోన్ విడిభాగాలను తయారు చేస్తున్న ఫాక్స్‌కాన్ సంస్థ ఎలక్ట్రానిక్స్ జోన్‌లో తన శాఖలను ప్రారంభించేందుకు సన్నాహా లు చేస్తోంది. సీఎం రేవంత్‌రెడ్డితో ఇటీవల ఆ కంపెనీ ప్రతినిధులు సమావేశమయ్యారు. లైఫ్‌సైన్స్ హబ్ కోసం 4207 ఎకరాలు కేటాయిం చింది. ఈ జోన్‌లో ప్రాణాధార మందుల తయారీ, పరిశోధన సంస్థలకు ప్రభుత్వం ప్రాధాన్యం కల్పించనుంది. హైదరాబాద్ కేంద్రంగా కార్యకలాపాలు కొనసాగిస్తున్న ప్రముఖ ఫార్మా సంస్థలు, విదేశీ ఫార్మా సంస్థలు వాటి విస్తరణ ప్రాజెక్టులను ఆరంభించేందుకు ఆసక్తి చూపుతున్నాయి. బేగరికంచె ప్రాంతంలో విశ్వవిద్యాలయ జోన్, నివాస, వాణిజ్య ప్రాంతాల నిర్మాణాలను ప్రారంభించేందుకు అవసరమైన భూములన అధికారులు ఎంపిక చేస్తున్నారు. పరిశ్రమలు, నివాసప్రాం తాలు, ఎంటర్‌టైన్ మెంట్ జోన్లు ఇలా వేర్వేరు ప్రాంతాలుండడంతో విద్యుత్ అధికారులు ఎక్కడ సబ్‌స్టేషన్లు ఏర్పాటు చేయాలన్న అంశంపై స్థలాలను పరిశీలిస్తున్నారు.

# రైతు రుణమాఫీపై జిల్లాలో కదలిక

పెద్దపల్లి :రైతులు పంటల సాగుకోసం తీసుకున్న రుణాలను మాఫీ చేస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో హామీ ఇచ్చింది. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆగస్టు 15లోగా రూ.2 లక్షల లోపు పంట రుణాలను మాఫీ చేస్తామని లోక్‌సభ ఎన్నికల సందర్భంగా స్పష్టత ఇచ్చారు. పోలింగ్ ముగిసిన తర్వాత రుణమాఫీకి సంబంధించి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించి కసరత్తు ప్రారంభించారు. ఎప్పటిలోగా రుణాలు తీసుకున్న వారికి మాఫీ వర్తిస్తుందో (కటాఫ్) తేదీలు ఇప్పటికే ఖరారయ్యాయి. 2018 డిసెంబర్ 12 నుంచి 2023 డిసెంబర్ 9 వరకు తీసుకున్న రుణాలను మాఫీ చేయడానికి జిల్లా యంత్రాంగం కసరత్తు మొదలు పెట్టింది. దీంతో అన్నదాతల్లో ఆశలు చిగురించాయి.

జిల్లాలో గత ప్రభుత్వ హయాంలో రుణమాఫీ హామీని ఆచరణలో పెట్టినా మొదటి విడతలో రూ.25 వేలు వరకు, రెండో విడతలో రూ.50 వేల వరకు మాత్రమే మాఫీ చేసింది. దీనివల్ల కొంత మంది రైతులకు ప్రయోజనం కలిగింది. రూ.75 వేలు, రూ.లక్ష లోపు రుణాలు తీసుకున్న మిగతా రైతులు రుణమాఫీ కోసం ఎదురుచూస్తోన్నారు. ఇటువంటి తరుణంలో ప్రభుత్వం తీపి కబురు చెప్పింది. అయితే 10 వేలకు పైగా రైతులకు రుణమాఫీ పూర్తిస్థాయిలో కాలేదు. జిల్లా వ్యాప్తంగా 61,343 మంది రైతులు ఉండగా, ఇందులో 40,567 మంది రైతులకు రూ.240 కోట్లను ఇది వరకే మాఫీ చేశారు. మరో 10,756 మంది రైతులకు మాఫీ చేయాల్సి ఉంది. మిగిలినవి ఆధార్



లింకేజీ లేకపోవడం, ఆధార్ నంబర్ తప్పుగా ఇవ్వడం, రైతులు మరణించడం వంటి కారణాల వల్ల రుణమాఫీ పూర్తిస్థాయిలో కాలేదని అధికారులు పేర్కొంటున్నారు.

కటాఫ్ తేదీలు..

2018 డిసెంబర్ 12 నుంచి 2023 డిసెంబర్ 9 వరకు తీసుకున్న రుణాలను మాఫీ చేయడానికి ఇటీవల రాష్ట్ర క్యాబినెట్ నిర్ణయం తీసుకుంది. రుణమాఫీకి సంబంధించి ప్రభుత్వం ఇప్పటికే మార్గదర్శకాలు విడుదల చేసింది. ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం అర్హులందరికీ రుణమాఫీ అందేలా అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. ఇప్పటికే కలెక్టర్ బ్యాంకర్లతో సమీక్షాసమావేశం నిర్వహించి బ్యాంకు రుణాలకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. రైతుల బ్యాంకు ఖాతాలకు ఆధార్ లింక్ అయ్యేలా చూడాలని, రుణమాఫీ ప్రక్రియ సజావుగా నిర్వహించేందుకు ముందస్తుగా రైతుల బ్యాంకు ఖాతా ధ్రువీకరణ ప్రక్రియ ప్రారంభించాలని సూచించారు. ఆధార్ నంబర్ ఆధారంగా నకిలీ బ్యాంకు ఖాతాలను గుర్తించి, అర్హులైన వారందరికి మాత్రమే రుణమాఫీ వర్తించేలా చర్యలు చేపడుతున్నారు.

బంగారం తాకట్టుపెట్టి తీసుకుంటే...

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఒక్కో కుటుంబానికి గరిష్ఠంగా రూ.2 లక్షల వరకు రుణమాఫీ అమలు చేస్తామని ప్రకటించారు. ఇందుకు సంబంధించిన మార్గదర్శకాలను ప్రకటిస్తామని వెల్లడించారు. బ్యాంకర్ల కమిటీ మార్గదర్శకాలను అనుసరించి తీసుకున్న పంట రుణాలను మాత్రమే మాఫీ చేస్తామని ప్రభుత్వం స్పష్టం చేసింది. బంగారం తాకట్టుపెట్టి తీసుకున్న రుణాలు మాఫీ చేయబోమని తేల్చి చెప్పింది. కుటుంబ అవసరాల కోసం భూములు అమ్ముకున్నవారు, పిల్లల పెళ్లిళ్ల అనంతరం హక్కులు బదలాయించిన వారిలో ఎవరైన కటాఫ్ తేదీల మధ్య రుణాలు చెల్లిస్తే వారికి మాఫీ వర్తింపజేయనున్నట్లు అధికారులు చెబుతున్నారు.

రెన్యువల్ చేయించకుంటే అనర్హులు?

గత ప్రభుత్వం రైతులకు నాలుగేళ్లలో దశల వారీగా రుణమాఫీ వర్తింపజేసింది. రూ.25 వేలు, రూ.50 వేల లోపు రుణాలు మాఫీ చేసింది. ఈ క్రమంలో రుణాలను సకాలంలో రెన్యువల్ చేయించని వారికి మాఫీ కాదు. కొత్త ప్రభుత్వం ప్రకటించిన కటాఫ్ తేదీల్లోనూ వీరికి చోటు దక్కలేదు. జిల్లాలో ఇలాంటి రైతులు సహకార సంఘాల్లో ఎక్కువగా ఉన్నట్లు అధికార వర్గాలు చెబుతున్నాయి.

# అటవీ శాఖలో అవినీతి కలకలం!



తాండూరు : అవినీతి, అక్రమాలకు చోటులేదని భావించే జిల్లా అటవీ శాఖపై తాజాగా అవినీతి మరక పడింది. వికారాబాద్, తాండూరు అటవీ క్షేత్రాధికారులు (ఆర్‌ఎఫ్‌ఓ) అరుణ, శ్యాంసుందర్‌లు అవినీతి, అక్రమాలకు పాల్పడటంతో సస్పెన్షన్ వేటుకు గురయ్యారు. దీంతో సర్వత్రా చర్చనీయాంశమైంది.

బయటపడిందిలా..: జిల్లాలోని 8 యూనిట్లకు 2017లో రూ.49.19 లక్షలు, 2018లో రూ.1.63 లక్షలు, 2021లో నాలుగు యూనిట్లకు రూ.2.90 లక్షలు బోనస్‌గా వచ్చాయి. రూపాయి ఖర్చుకు రెండున్నర రూపాయల ఆదాయం తునికాకు సేకరణ ద్వారా రావడంతో తునికాకు సేకరణ జరిపిన కూలీలకు రూ.53.72 లక్షల బోనస్ మంజూరు చేశారు. ఈ డబ్బును దస్త్రాలను పరిశీలించి అప్పట్లో కూలీల బ్యాంకు ఖాతాల్లో జమ చేయాలి. కానీ గుట్టుచప్పుడు కాకుండా తమ అనుకూలురైన వ్యక్తుల ఖాతాల్లో జమ చేశారు.

డ్రైవర్ ఖాతాలోకి మళ్లింపు

వికారాబాద్ మండలం గొట్టిముక్ల యూనిట్‌కు సంబంధించి రూ.7.51 లక్షలను ఆర్‌ఎఫ్‌ఓ అరుణ అటవీశాఖ కార్యాలయంలో డ్రైవర్‌గా విధులు నిర్వహిస్తున్న ఒప్పంద ఉద్యోగి చిన్నయ్య, ఈయన భార్య యాదమ్మ ఖాతాల్లో జమ చేయాలని అరుణ ఆదేశించారు. ఈలోపు డ్రైవర్ చిన్నయ్య అనారోగ్యంతో మృతి చెందగా, భార్య యాదమ్మను భర్త స్థానంలో ఒప్పంద ఉద్యోగిగా తీసుకున్నారు. అనంతరం రూ.7.51 లక్షలు ఖాతాల్లో జమయ్యాయి. ఈ విషయం యాదమ్మకు తెలియదు. ఈ డబ్బును బ్యాంకు నుంచి డ్రా చేసి తీసుకురావాలని ఇటీవలే పదవీ విరమణ చేసిన కిష్టయ్య అనే ఒప్పంద ఉద్యోగిని అరుణ పురమాయించింది. దీంతో ఆయన యాదమ్మ దగ్గరికి వెళ్లి రూ.7.51 లక్షల విషయం తెలిపి, ఆ డబ్బుల్లో నుంచి రూ.31 వేలు ఉంచుకొని మిగతా ఆర్‌ఎఫ్‌ఓ అరుణకు ఇవ్వాలని సూచించారు. ఇందుకు యాదమ్మ అంగీకరించకపోవడంతో మొత్తం వ్యవహారం బహిర్గతమైంది. దీనిపై నిగ్గు తేల్చాలని విజిలెన్స్ డీఎఫ్‌ఓ రాజశేఖర్‌ను విచారణాధికారిగా నియమించింది. గత జూన్ 3న ఆయన విచారణ చేయగా, వ్యవహారం అంతా బయటపడింది. బ్యాంకు ఖాతాల్లో జమ చేసిన రూ.7.51 లక్షలను అటవీశాఖ తిరిగి తీసుకుంది.

తాండూరులో విచారణ చేయగా, అక్కడ కూడా పెద్దేముల్ మండలం తట్లేపల్లి యూనిట్ కూలీలకు జమ చేయాల్సిన రూ.8.8 లక్షలను తమ అనుకూలురైన కూలీల ఖాతాల్లో జమ చేసిన విషయాన్ని గుర్తించారు. జిల్లా మొత్తం 8 యూనిట్లకు మంజూరైన డబ్బులు కూలీలకు అందలేదని విచారణలో తేలింది. దీనిపై ఉన్నతాధికారులకు నివేదిక అందింది.

కంప్యూటరీకరణ చేసినా..

గతంలో తునికాకు సేకరణ జరిపే గుత్తేదారు నుంచి కూలీలకు పని దినాల ఆధారంగా డబ్బులు అందేవి. పది రోజులు పని చేస్తే 20 రోజులు పని చేసినట్లుగా చూపించి మధ్యలో కూలీల నుంచి తునికాకు సేకరించే కల్లెదారులు అక్రమాలకు పాల్పడుతున్నట్లుగా అటవీశాఖాధికారులు గుర్తించారు. వీటిని నియంత్రించడానికి 2022-23లో కంప్యూటరీకరణ విధానాన్ని ప్రవేశపెట్టారు. అయినా అక్రమాలకు కళ్లెం పడలేదు. కల్లెదారులకు బదులుగా అటవీశాఖ అధికారులే అవినీతికి పాల్పడ్డారు. విషయం వెల్లడి కావడంతో అటవీ సిబ్బంది ఉలిక్కిపడ్డారు.

# విస్తరణ వివాదాస్పదం.. పనులకు అంతరాయం



తాండూరు : జిల్లాలో అతిపెద్ద దైన తాండూరు వ్యవసాయ విపణి విస్తరణ పనులు ఆగిపోయాయి. గడచిన మార్చిలో అధికారులు విస్తరణ పనులు వేగంగా నిర్వహించారు. ఇందుకు సంబంధించి ప్రభుత్వం కేటాయించిన స్థలాన్ని చదును చేసే పనులు చేపట్టారు. అయితే 11 మంది రైతులు తమ పొలాల్లో తమకు తెలియకుండా విస్తరణ పనులు నిర్వహించడమేమిటనే విషయంలో ఇటీవల న్యాయస్థానాన్ని ఆశ్రయించి పనులను ఆపేశారు. దీంతో విపణి విస్తరణపై నీలి నీడలు కమ్ముకున్నాయి.

రూ.10 కోట్లు.. 30 ఎకరాల స్థలం

తాండూరు వ్యవసాయ విపణిని విస్తరించేందుకు ప్రభుత్వం పట్టణ శివారులో 30 ఎకరాల స్థలాన్ని కేటాయించింది. మొదటి దశలో కార్యాలయ భవనం, ప్రహరీ, ఆర్వో ప్లాంటు, శౌచాలయాల బ్లాకులు, విద్యుద్దీకరణ పనులు చేపట్టాల్సి ఉంది. ఇవి పూర్తి కాగానే రెండో దశ పనులు చేపట్టాలన్నది ప్రణాళిక. రెండోదశలో వ్యాపార దుకాణాలు, షెడ్లు, ఫ్లాట్‌ఫారాలు, క్యాంటిన్ వంటి సౌకర్యాలు కల్పించాల్సి ఉంది. మొదటి దశ పనులకు ప్రభుత్వం రూ.10 కోట్లను మంజూరు చేసింది. వీటితో కేటాయించిన స్థలంలో గుట్టలను, పెద్ద పెద్ద రాళ్లను తొలగించారు. నిర్మాణాలు చేపట్టేందుకు సిద్ధమౌతున్న సమయంలో సమీపంలోని పొలాలకు చెందిన 11 మంది రైతులు విపణి విస్తరణలో తమ భూములు పోతున్నాయి. అధికారులు ఎవరూ తమను సంప్రదించకుండా పనులు చేపడుతున్నారు. పరిహారం చెల్లించే విషయంలోనూ విస్మరించారని పేర్కొంటూ న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. దీంతో వేగంగా జరుగుతున్న పనులకు ఉన్నట్టుండి న్యాయస్థానం జోక్యంతో బ్రేక్ పడింది.

స్వాతంత్ర్యానికి ముందే ఆవిర్భావం

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోని రంగారెడ్డి జిల్లాలో స్వాతంత్ర్యానికి ముందే తాండూరు వ్యవసాయ విపణి ఆవిర్భవించింది. మొత్తం 7 ఎకరాల స్థలాన్ని కార్యకలాపాలు నిర్వహించడానికి అప్పట్లో కేటాయించారు. ఇందులో 4 ఎకరాల పశువుల విక్రయానికి సంబంధించిన స్థలం అయితే కేవలం 3 ఎకరాలు మాత్రమే వ్యవసాయ ఉత్పత్తుల విక్రయాలకు కేటాయించారు. ఈ స్థలంలో వ్యవసాయ ఉత్పత్తుల క్రయ, విక్రయాలు నిర్వహించడం ఇబ్బందిగా మారింది.

సంవత్సరానికి రూ.450 కోట్ల లావాదేవీలు

ఈ విపణిలో ఏటా రూ.450 కోట్ల విలువ చేసే ఉత్పత్తులు విపణిలో విక్రయమౌతాయి. సరిపోను స్థలం లేక ఉత్పత్తులను రైతులు రహదారుల వారగా నిల్వ చేస్తున్నారు. ఈ పరిణామం విపణికి వచ్చి పోయే లోడింగ్, అన్‌లోడింగ్ వాహనాలకు ఇబ్బందిగా మారింది. స్థలా భావం వల జాతీయ వ్యవసాయ మార్కెట్ (ఈ-నామ్) సవ్యంగా అమలు కావడం లేదు. రైతులకు పూర్తి స్థాయిలో సౌకర్యాలు లేవు. ముఖ్యంగా ఉత్పత్తుల తూకాల సమయంలో సమస్యలు ఉత్పన్నమౌతున్నాయి. వ్యాపారులు, రైతులు కోరిన మేరకు ప్రభుత్వం విపణి విస్తరణకు నిర్ణయం తీసుకుంది.

న్యాయ స్థానం నుంచి తీర్పు వచ్చాకే ఏదైనా..: రాజేశ్వరి, విపణి ప్రత్యేక శ్రేణి కార్యదర్శి, తాండూరు

ప్రస్తుతం ఆగిపోయిన విపణి విస్తరణ పనులను న్యాయస్థానం నుంచి అనుకూల తీర్పు వెలువడ్డాకే పనులు చేపడతాం. 11 మంది రైతులు వివిధ కారణాలను చూపుతూ న్యాయస్థానానికి వెళ్లడంతో పనులు తాత్కాలికంగా ఆగిపోయాయి. ఉన్నతాధికారులకు విషయాన్ని వివరించాం. న్యాయ స్థానంలో అప్పీలు చేయాలనే విషయాన్ని ఉన్నతాధికారులు నిర్ణయిస్తారు.

# కరెంట్ కట్.. రోగుల కటకట

హైదరాబాద్: ఉస్మానియా ఆసుపత్రిలో బుధవారం మధ్యాహ్నం విద్యుత్తు సరఫరాలో అంతరాయం కలిగింది. సుమారు అర గంట పాటు సరఫరా నిలిచిపోవడంతో రోగులు అవస్థలు పడ్డారు. ఆపరేషన్ థియేటర్లలో శస్త్ర చికిత్సలు జరుగుతున్న సమయంలో ఇది జరగడంతో వైద్యులు, సిబ్బంది సైతం చేసేదేమీలేక మిన్నకుండిపోయారు. కాలేయ మార్పిడి శస్త్రచికిత్స చేస్తుండగా సరఫరా నిలిచిపోయింది. ఆ సమయంలోనే జనరేటర్ కొద్దిసేపు మొరాయించడంతో సమస్య మరింత జటిలంగా మారింది. ఇటీవల వర్షాలు కురుస్తుండడంతో మూడు రోజులుగా తరచూ సరఫరాలో అంతరాయం ఏర్పడుతోందని సిబ్బంది తెలిపారు. మంగళవారం తెల్లవారుజాము రెండు, మూడుసార్లు నిలిచిపోయింది. ఓపీలోని అత్యవసర వార్డులు, కులీకుతుబ్‌షా భవనంలోని పలు వార్డుల్లో కృత్రిమ శ్వాస ద్వారా చికిత్స పొందుతున్న రోగులు ఇబ్బందులకు గురయ్యారు. వీరికి ప్రత్యామ్నాయంగా 'అంబూబ్యాగ్' సాయంతో రోగి సహాయకులే దగ్గరుండి సాయం చేయాల్సి ఉంటుంది. పాతకాలం నాటి విద్యుత్తు వ్యవస్థను ఆధునికీకరించకపోవడంతో ఏటా వర్షాకాలంలో అంతరాయం కలుగుతోంది. అంతర్గత సమస్య ఉన్నట్లు గుర్తించిన ఆసుపత్రి




ఎలక్ట్రీషియన్లు తొలుత ప్రత్యామ్నాయంగా జనరేటర్ సహాయంతో సరఫరా పునరుద్ధరించేందుకు ప్రయత్నించినా ఫలితం లేకుండా పోయింది.సాంకేతిక లోపంతోనే..

సాంకేతిక లోపం తలెత్తడంతో సరఫరా నిలిచిపోయిందని విద్యుత్తు శాఖ అధికారులు గుర్తించారు. టీజీఎంఎస్ఐడీసీ ఇంజినీరింగ్ విభాగం అధికారులు ఆసుపత్రికి చేరుకొని మరమ్మతులు చేసి సరఫరా పునరుద్ధరించారు. రోగులకు అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకున్నాం. మధ్యాహ్నం ఒంటి గంట నుంచి 15 నిమిషాలు సరఫరా నిలిచిపోయింది. డా.నాగేందర్, సూపరింటెండెంట్

# తొలకరి నిరాశే..!

నల్గొండ: వానాకాలం ప్రారంభమై నెల గడిచినా.. మూడు జిల్లాల్లోనూ లోటు వర్షపాతమే నమోదు అయింది.దీంతో పంటల సాగులో తీవ్ర జాప్యం నెలకొంటోంది. ఈ ఏడాది నల్గొండ, సూర్యాపేట, యాదాద్రి జిల్లాల్లో కలిపి పంటల సాగు సగటు 15 శాతానికి కూడా మించలేదు. గతేడాది ఇదే సమయానికి ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా సుమారు 20 శాతం విస్తీర్ణంలో పంటలు సాగయ్యాయి. చాలా ప్రాంతాల్లో విత్తనాలు నాటిన తర్వాత వర్షం లేకపోవడంతో అవి ఎండిపోయే దశకు చేరాయి. రాష్ట్రంలో వరి, పత్తి పంటలు ఉమ్మడి నల్గొండ జిల్లాలోనే అత్యధిక విస్తీర్ణంలో సాగవుతాయి. ఈ ఏడాదీ మూడు జిల్లాల్లో కలిపి వరి సాగు 10.8 లక్షల ఎకరాల్లో, పత్తి సుమారు 8 లక్షల ఎకరాల్లో సాగుకు అవకాశాలున్నాయని అధికారులు అంచనా వేశారు. ఇప్పటి వరకు వరి కేవలం సుమారు లక్ష ఎకరాలకే పరిమితం కాగా..పత్తి సాగు 4.5 లక్షల ఎకరాలు దాటింది. ఏటా ఈ సమయానికి రుతుపవనాల ప్రభావంతో వర్షాలు సమృద్ధిగా పడి బోరు, బావుల కింద నల్గొండ, యాదాద్రి జిల్లాల్లో రైతులు సాగు పనులు మొదలు పెట్టేవారు. ఈ దఫా వర్షాలు రాకపోవడంతో బోరు, బావుల కింద ఇంకా రైతులు ఇప్పుడిప్పుడే నారుమళ్లు పోస్తున్నారు. సూర్యాపేట జిల్లాలో వరి సాగు అంతా నాగార్జునసాగర్ ప్రాజెక్టుతోనే ముడిపడి ఉంటుంది. కొన్ని ప్రాంతాల్లో అధిక వర్షపాతం నమోదైనా మూడు జిల్లాల వ్యాప్తంగా మాత్రం జూన్‌లో లోటు వర్షపాతమే నమోదైంది.

అడుగంటిన సాగర్..నాగార్జునసాగర్‌కు ఈ సీజన్‌లో ఇప్పటి వరకు ఎగువ నుంచి ఒక్కచుక్క నీరు రాలేదు. గత రెండేళ్లుగా ఇదే పరిస్థితి కొనసాగడంతో ఆయకట్టులోని 3.5 లక్షల ఎకరాల సాగు ప్రశ్నార్థకంగా మారింది. సాగర్ పైనే ఆధారపడిన ఏఎమ్మార్పీ ఎస్‌ఎల్‌బీసీ కింద ఉన్న సుమారు 2.5 లక్షల ఎకరాల సాగు సైతం డోలాయమానంలో పడింది. మరోవైపు కృష్ణా బేసిన్‌లో తొలి ప్రాజెక్టు అయిన ఆల్మట్టిలో నీటి ప్రవాహం ఇప్పుడిప్పుడే మొదలైంది. ప్రస్తుతం ఆల్మట్టికి 27 వేల క్యూసెక్కులకు పైగా ఇన్‌ఫ్లో ఉంది. సాగర్ ఎగువన ఉన్న శ్రీశైలంతో పాటూ ఆలమట్టి, నారాయణపూర్, తుంగభద్ర నిండి సాగర్‌కు ప్రవాహం మొదలుకావాలంటే హీనపక్షం 300 టీఎంసీల నీరు అవసరం. ఇంత నీరు ఎగువనుంచి రావాలంటే మరో నెలన్నర అయినా పట్టే అవకాశం ఉంటుందని సంబంధిత అధికారులు వెల్లడిస్తున్నారు. దీంతో ఈ ఏడాది సాగర్ ఎడమ కాల్వ పరిధిలో వరి నాట్లు మరింత ఆలస్యం కానున్నాయి.

# నూతన ఒరవడి.. పెరిగేనా దిగుబడి

హుజూరాబాద్ : ప్రస్తుత వానాకాలం సీజన్‌లో అధిక సాంద్రత పద్ధతిలో పత్తి సాగు చేసేలా జాతీయ పత్తి పరిశోధన సంస్థ ఉమ్మడి జిల్లాకు లక్ష్యాన్ని నిర్దేశించింది. దీంతో వ్యవసాయ శాఖతోపాటు జమ్మికుంట కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు రైతులను ప్రోత్సహించేలా అవగాహన సదస్సులు నిర్వహించారు. ఈ ప్రత్యేక సాగు విధానంలో అధిక దిగుబడులు వస్తాయని శాస్త్రవేత్తలు చెబుతున్నారు.

524 ఎకరాల్లో సాగు లక్ష్యం

కరీంనగర్, పెద్దపల్లి జిల్లాలోని ప్రస్తుత వానాకాలం సీజన్‌లో 524 ఎకరాల్లో అధిక సాంద్రత పత్తి సాగు చేసేలా జాతీయ పత్తి పరిశోధన సంస్థ లక్ష్యాన్ని నిర్దేశించింది. ఈ బాధ్యతల్ని జమ్మికుంట కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలకు అప్పగించింది. నూతన ఒరవడిలో పత్తి సాగు చేసేలా రైతులను ఎంపిక చేసేందుకు కసరత్తు ప్రారంభించారు. సాధారణ పత్తి సాగుకు భిన్నంగా విత్తనాలను దగ్గర దగ్గరగా విత్తి మొక్కల సంఖ్యను పెంచడమే అధిక సాంద్రత సాగు విధానం. ఇందుకోసం ఎర్రనేలలు, చెల్క నెలలు ఉండే గ్రామాలను ఎంపిక చేస్తున్నారు.

అదనపు పెట్టుబడికి ఆర్థిక ప్రోత్సాహం



సాధారణంగా పత్తి సాగు కంటే అధిక సాంద్రత సాగులో రెతులకు పెట్టుబడి ఎక్కువ కావడంతో ఆర్థిక ప్రోత్సాహం అందించనున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. విత్తనాలు, కూలీలు, యంత్రాల వినియోగం, ఇతర ఖర్చులన్నీ కలిపి సగటున ఎకరాకు రూ.4 వేల నుంచి రూ.5 వేల పెట్టుబడి పెరుగుతుందని వ్యవసాయ శాఖ అంచనా వేసింది. ఈ అదనపు పెట్టుబడిని ఎంపిక చేసిన రైతులకు అందించేలా ప్రభుత్వమే ఇస్తుందని అధికారులు చెబుతున్నారు.

లాభాలు ఇవి..

సాధారణ పత్తి సాగులో ఎకరా విస్తీర్ణంలో 5,555 నుంచి 7,407 మొక్కలు ఉండటం వల్ల 7-8 క్వింటాళ్ల దిగుబడి ఉంటుంది. అదే అధిక సాంద్రత సాగు పద్ధతిలో దగ్గరదగ్గరగా 29,629 మొక్కలు ఉంటాయని, తద్వారా ఎకరాకు 10-12 క్వింటాళ్ల దిగుబడి వచ్చే అవకాశమున్నట్లు పరిశోధనలో వెల్లడైనట్లు శాస్త్రవేత్తలు చెబుతున్నారు. సాధారణంగా జూన్‌లో పత్తి విత్తుకున్న రైతులు పంట సాగుకు 180-190 రోజులు పడుతుంది. విడతల వారీగా అయిదారు సార్లు పత్తి తీయాల్సి (ఏరడం) ఉంటుంది. అదే అధిక సాంద్రత విధానంలో పంటంతా ఒకేసారి పూత, కాత, దిగుబడి చేతికి వస్తుంది. పంట కాలం కూడా 150-160 రోజులే.. తెగుళ్లు ఆశించకముందే ఒకేసారి పంట చేతి వస్తుంది. విత్తన ఖర్చు కొంత పెరిగినా.. ఎరువులు, పురుగు మందుల ఖర్చులు తగ్గుతాయని శాస్త్రవేత్తలు సూచిస్తున్నారు. పైగా ఒకేసారి పత్తి తీయడం పూర్తయిన వెంటనే పంటను తొలగించి రెండో పంట సాగు చేసుకునేందుకు అవకాశం ఉంటుంది.

రైతులకు అవగాహన కల్పిస్తున్నాం

జాతీయ పత్తి పరిశోధన సంస్థ నిర్దేశించిన మేర అధిక సాంద్రత విధానంలో పత్తి సాగు చేసేలా రైతులకు అవగాహన సదస్సులు నిర్వహించాం. గతంలో ఈ విధానంలో సాగు చేసిన రైతులకు మంచి దిగుబడులు వచ్చాయి. రైతులను ఎంపిక చేసి సాగు చేసేలా తమవంతు ప్రయత్నాలు చేస్తున్నాం. సాధారణ విధానంలో పత్తి సాగు యాంత్రీకరణకు అనుకూలంగా ఉండదు. అదే నూతన విధానంలో అలాంటి సమస్య ఉండదు. అధిక సాంద్రత విధానంలో పత్తి సాగు చేసేందుకు ముందుకు వచ్చే రైతులతో క్లస్టర్ ఏర్పాటు చేసి ఎంపిక చేసిన వారికి ఎకరాకు రూ.4 వేల నుంచి రూ.5 వేల వరకు ప్రోత్సాహం అందించనున్నాం.వెంకటేశ్వరరావు, శాస్త్రవేత్త, కేవీకే, జమ్మికుంట

# ఉచితానికి పచ్చజెండా..!

నల్గొండ : కరెంటు కోసం ఇబ్బందులు పడుతున్న రైతులకు ప్రభుత్వం శుభవార్త అందించింది. గత ఏడాది కాలంగా పెండింగ్‌లో ఉన్న ఉచిత విద్యుత్తు వ్యవసాయ బోరుబావుల దరఖాస్తులకు పచ్చజెండా ఊపింది. దీంతో నల్గొండ జిల్లాలో పెద్ద సంఖ్యలో పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులకు మోక్షం లభించనుంది.గత రెండేళ్లుగా నల్గొండ జిల్లాలో అనావృష్టి తాండవం చేస్తోంది. నీటి కొరత కారణంగా పంటలకు నీరు అందక ఎండిపోయాయి. వాటిని కాపాడుకునేందుకు రైతులు ఎక్కువ సంఖ్యలో బోర్లు తవ్వించారు. జిల్లాను పరిశీలిస్తే అధికంగా సాగర్ ఎడమ కాల్వ పరిధిలోని మండలాల్లో సుమారు ఏడు వేలకు పైగా కొత్త బోర్లు తవ్వించినట్లు సమాచారం. భూగర్భ జలాలపై ఆధారపడి సాగు చేసుకుంటున్న మునుగోడు, దేవరకొండ నియోజకవర్గాల్లో సైతం ఈ ఏడాది రైతులు పెద్ద మొత్తంలో బోర్లు తవ్వారు. ఆ బోరుబావుల కింద పంటలు సాగు చేయాలంటే కరెంటు కీలకంగా మారడంతో ప్రభుత్వం నిర్దేశించిన పైకంతో కూడిన డీడీలను జత చేస్తూ రైతులు ఉచిత కరెంటు వ్యవసాయ బోర్ల సర్వీసుల కోసం దరఖాస్తులు చేశారు. అవి గత ఏడాది కాలంగా పెండింగ్‌లో ఉన్నాయి.

10 వేల దరఖాస్తులకు గ్రీన్‌సిగ్నల్..దక్షిణ ప్రాంత విద్యుత్తు పంపిణీ సంస్థ నల్గొండ సర్కిల్ పరిధిలో గత ఏడాది కాలంగా 11706 మంది రైతులు ఉచిత విద్యుత్తు వ్యవసాయ బోరుబావుల సర్వీసుల కోసం దరఖాస్తు చేశారు. అందులో 1700 మంది రైతులు ఓఆర్‌సీ చెల్లించాల్సి ఉంది. మిగతా 10 వేల మంది రైతులకు వెంటనే కరెంటు కనెక్షన్లు విడుదల చేయాలని ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడంతో విద్యుత్తుశాఖ అధికారులు కసరత్తు ప్రారంభించారు.

మూడు నెలల్లో పూర్తిచంద్రమోహన్, ఎస్‌ఈ

పెండింగ్‌లో ఉన్న ఉచిత వ్యవసాయ దరఖాస్తులను పరిష్కరించి సర్వీసులు విడుదల చేయాలని ప్రభుత్వం ఆదేశించింది. అందుకు డివిజన్ల వారీగా కసరత్తు చేపట్టాం. మూడు నెలల్లో 10 వేల సర్వీసులను విడుదల చేస్తాం.



# చంద్రబాబు ఆవేశం మంచిదేనా...!

అమరావతి : ఎన్నికలకు ముందు ఎలాంటి కామెంట్లయినా చేయొచ్చు.. అది రాజకీయం. కానీ, ఇప్పుడు అధికారంలోకి వచ్చారు. అది కూడా అప్రతిహత విజయం దక్కించుకున్నారు. మరి అలాంటప్పుడు.. కూడా ఫక్తు రాజకీ య కామెంట్లు అవసరమా? అనేది ఇప్పుడు చంద్రబాబు ప్రసంగం విన్నవారికి అనిపిస్తున్న భావన. పైగా వివాదాస్పదంగా కూడా ఉండడం గమనార్హం. ఇప్పటికే.. తమపై దాడులు చేస్తున్నారని.. తమ నాయకు లను హత్య చేస్తున్నారని వైసీపీ అధినేత జగన్ విరుచుకుపడుతున్నారు. ఇలాంటి సమయంలో చంద్రబాబు ఆచి తూచి మాట్లాడాలి. వైసీపీ ప్రస్తావన లేకుండా.. ఉన్నా వివాదం కాకుండా కూడా ఆయన వ్యవహరించాలి. కానీ, ఎందుకో.. చంద్రబాబు ఆవేశ పడుతున్నారు. ఆయన మనసులో ఏముందో ఏమో తెలియదు కానీ.. మాటలు తూలుతున్నారు. తాజాగా కోనసీమలో నిర్వహించిన గ్రామ సభలో మాట్లాడిన చంద్రబాబు.. జగన్‌ను టార్గెట్ చేసుకున్నారు. ఇది సహజమే. గత ప్రభుత్వం ఏమీ చేయలేదు.. కాబట్టి అంతా మేమే చేస్తున్నామని చెప్పుకోవడం.. ప్రభుత్వాలకు కామన్. ఇంత వరకు చంద్రబాబు ఆగిపోయి ఉంటే బాగుండేది. కానీ, ఇదే సమయంలో ఆయన చేసిన వ్యాఖ్యలు వివాదం అయ్యాయి. "వైసీపీని మీరు(ప్రజలు) తరిమి కొట్టారు. 11 స్థానాలకే పరిమితం చేశారు. అయినా బుద్ధి రాలేదు. జగన్ భూతం ఇంకా వేలాడుతోంది. దీనిని భూస్థాపితం చేయాలి" అని చంద్రబాబు అన్నారు. ఈ వ్యాఖ్యలే వివాదానికి దారి తీశాయి. 'భూస్థాపితం' అంటే.. తమ నాయకుడిని చంపేసేందుకు చంద్రబాబు కుట్ర చేస్తున్నారంటూ.. వైసీపీ నాయకులు వ్యాఖ్యానిస్తున్నారు. దీనిపై న్యాయపోరాటానికి సిద్ధమవుతున్నారు. ఎన్నికల సమయంలోనూ ఇలానే చంద్రబాబు వ్యాఖ్యానిం చారు. అయితే.. అప్పట్లో పరిస్థితి ఎలా ఉన్నా.. ఇప్పుడు మాత్రం ఆయన బాధ్యతాయుత ముఖ్యమంత్రి స్థానంలో ఉండి.. భూస్థాపితం చేస్తాము.. అంటే కుదరదు కదా! ఏదైనా రాజకీయంగా చూసుకోవచ్చు కానీ.. బహిరంగ వేదికలపై ఇలా వ్యాఖ్యానించడం ద్వారా.. బాబు సంయమనం కోల్పోతున్నారు. ఇలాంటి పరిస్థితి రాకుండా చూసుకుంటే బెటర్ అనేది రాజకీయ వర్గాల సూచన. పైగా.. అధినేతే ఇలా మాట్లాడితే.. క్షేత్రస్థాయి నాయకులు మరింత రెచ్చిపోతున్నారు. దీనివల్ల మరిన్ని ఇబ్బందులు రావడం ఖాయం.

# అబద్ధాలు చెప్పడం జగన్‌కు వెన్నతో పెట్టిన విద్య



అనకాపల్లి : అవాస్తవాలు, అబద్ధాలు చెప్పడం పులివెందుల ఎమ్మెల్యే జగన్మోహన్ రెడ్డికి వెన్నతో పెట్టిన విద్య అని రాష్ట్ర హెూం శాఖ మంత్రి వంగలపూడి అనిత వ్యాఖ్యలు చేశారు. శనివారం హెూంమంత్రి మీడియాతో మాట్లాడుతూ.. బాబాయ్ వివేకానంద రెడ్డిని హత్య చేసిన వారిపై జగన్ ధర్నా చేయాలన్నారు. "జగన్ మృతుల దగ్గరికి వెళ్లి నవ్వుతాడు, బాధితుల దగ్గరికి వెళ్లి సరదాలు చేస్తాడు" అంటూ మండిపడ్డారు. ఎల్జి పాలిమర్స్ ఘటం జరిగినప్పుడు బాగా తీవ్రంగా గాయపడిన వారికి 20,000, పాక్షికంగా గాయపడిన వారికి 10000 ఇవ్వమని ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ప్రకటించారని గుర్తుచేశారు. ఇప్పుడు పరిహారం గురించి జగన్ మాట్లాడటం హాస్యాస్పదమన్నారు. పాలిమర్స్ ప్రమాదంలో 15 మంది మృతి చెందగా, ముగ్గురు మృతులకు ఇప్పటికీ కోటి రూపాయల పరిహారం అందలేదన్నారు. ఎసెన్షియ ప్రమాద ఘటన లో మృతి చెందిన 17 మంది మృతులకు, 36 మందికి క్షతగాత్రులకు ఆర్‌టీజీఎస్ ద్వారా డబ్బులు పంపడం జరిగిందన్నారు. పులివెందుల ఎమ్మెల్యే జగన్ తెలిసి తెలియకుండా శవాలు మీద పేరాలు ఏరుకున్నట్టు వ్యవహరించడం బాధాకరమన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ ఎప్పటికప్పుడు మానిటరింగ్ చేస్తూ ప్రమాద బాధితులకు న్యాయం చేశారన్నారు. ఎల్జి పాలిమర్స్ వద్ద వైసీపీ ప్రభుత్వం తీసుకున్న రూ.150 కోట్లు ఎవరి జేబిల్లోకి వెళ్లాయో చెప్పాలని డిమాండ్ చేశారు. ఒక పాఠశాలలో రూ.50 కోట్లతో సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి ఏర్పాటు చేస్తామని చెప్పిన జగన్ రెండు బోర్డులు తప్ప ఏమీ ఏర్పాటు చేయలేదన్నారు. రియాక్టర్లు పాడయినప్పుడు కంపెనీ యజమాన్యాలు స్పందించి సరి చేస్తే ప్రమాదాలు జరగవని చెప్పారు. ఒక్కొక్క రియాక్టర్‌కు పది లక్షలు నుంచి కోటి రూపాయలు ఖర్చవుతుందన్నారు. కంపెనీల్లో ప్రమాదాలు సంభవించేటప్పుడు అలారం కూడా మోగని పరిస్థితి ఉందన్నారు. కంపెనీల్లో ప్రమాదాలు పునరావృతం కాకుండా రాష్ట్రస్థాయిలో హైలెవెల్ కమిటీ ఏర్పాటు చేయనున్నట్లు హెూంమంత్రి అనిత పేర్కొన్నారు.




వాషింగ్టన్: భారత ప్రధాని నరేంద్ర మోదీ ఉక్రెయిన్ పర్యటనపై వైట్‌హౌస్ స్పందించింది. ఈ పర్యటనతో శాంతి కోసం ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీ చేస్తున్న ప్రయత్నాలకు అనుగుణంగా ఫలితం రావాలని ఆకాంక్షించింది. ఇది ఎంతో ముఖ్యమైనదని ప్రపంచ దేశాలు మోదీ పర్యటనపై ఆసక్తి కనబరుస్తున్నాయని పేర్కొంది. ఈ పర్యటన ద్వారా రష్యా, ఉక్రెయిన్ సంఘర్షణకు ముగింపు పలికినట్లయితే.. అది బాగా ఉపయోకరంగా ఉంటుందని భావిస్తున్నామని అమెరికా సెక్యూరిటీ కౌన్సిల్ అధికార ప్రతినిధి జాన్ కిర్బీ వెల్లడించారు. శుక్రవారం ఉదయం ఉక్రెయిన్ రాజధాని కీవ్ చేరుకున్న మోదీ ఉక్రెయిన్ అధ్యక్షుడు వొలొదిమిర్ జెలెన్స్కీతో భేటీ అయ్యారు. ఉక్రెయిన్‌లో శాంతి పునఃస్థాపన కోసం జరిగే ప్రతీ ప్రయత్నంలో క్రియాశీలక పాత్ర పోషించేందుకు భారత్ సిద్ధంగా ఉందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఉద్ఘాటించారు. ఇంకెంతమాత్రమూ సమయం వృథా చేయకుండా కూర్చొని మాట్లాడుకోవాలని.. యుద్ధానికి ముగింపు పలకాలని రష్యా, ఉక్రెయిన్‌లకు పిలుపునిచ్చారు. రష్యా–ఉక్రెయిన్ యుద్ధం విషయంలో భారత్ తటస్థంగా కాకుండా, శాంతివైపు ఉందని మోదీ చెప్పారు. వాణిజ్యం, రక్షణ, ఆరోగ్యసేవలు, ఔషధాలు, వ్యవసాయం, విద్య వంటి రంగాల గురించి అడిగి తెలుసుకున్నారు. మోదీ–జెలెన్స్కీల మధ్య జరిగిన చర్చల గురించి విదేశీ వ్యవహారాల మంత్రి ఎస్.జైశంకర్ మీడియాతో మాట్లాడారు. ప్రాంతీయంగా శాంతి, సుస్థిరతల స్థాపన జరిగేలా వినూత్న పరిష్కార మార్గాన్ని కనుగొనేందుకు రష్యా, ఉక్రెయిన్ పరస్పరం చర్చలు జరుపుకోవాల్సిన ఆవశ్యకతను జెలెన్స్కీకి మోదీ నొక్కిచెప్పారని తెలిపారు. ఐక్యరాజ్య సమితి భద్రతా మండలిలో భారత్ శాశ్వత సభ్యత్వానికి ఉక్రెయిన్ మద్దతు పలికినట్లు పేర్కొన్నారు.

కాగా గత నెలలో మాస్కో వెళ్లిన మోదీ రష్యా ఉక్రెయిన్ యుద్ధం గురించి అధ్యక్షుడు పుతిన్‌తో చర్చలు జరిపారు. యుద్ధక్షేత్రంలో ఏ సమస్యకూ పరిష్కారం దొరకదని, చర్చలు, దౌత్యం ద్వారానే దేనికైనా పరిష్కారం లభిస్తుందని ఆయనకు తెలిపారు. ఇంకెంతమాత్రమూ సమయం వృథా చేయకుండా చర్చల దిశగా అడుగు ముందుకువేయాలని సూచించారు.




దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన కోల్‌కతా వైద్యురాలిపై హత్యాచార ఘటనలో నిందితుడు సంజయ్‌రాయ్‌ను సీబీఐ అధికారులు కోర్టులో హాజరుపర్చారు. ఈ కేసులో పాలీగ్రాఫ్ పరీక్షకు నిందితుడు సమ్మతించడంతో కోర్టు అధికారులకు అనుమతినిచ్చింది. అయితే, విచారణ సందర్భంగా సంజయ్‌రాయ్ న్యాయస్థానంలో సంచలన ఆరోపణలు చేసినట్లు తెలుస్తోంది. తనను కావాలనే ఇరికించారని కన్నీళు పెట్టుకున్నట్లు సమాచారం. ఈ మేరకు పలు జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. పాలీగ్రాఫ్ పరీక్షకు ఎందుకు సమ్మతిస్తున్నావ్? అని మేజిస్ట్రేట్ నిందితుడిని ప్రశ్నించగా.. అతడు భావోద్వేగానికి గురైనట్లు తెలిసింది. "నేను అమాయకుడిని. ఏ తప్పు చేయలేదు. నన్ను ఇందులో ఇరికించారు. ఈ పరీక్షతో అసలు విషయం బయటపడుతుంది" అని సంజయ్‌రాయ్ చెప్పినట్లు సమాచారం. దీంతో ఈ కేసు మరో కీలక మలుపు తిరిగింది. ఇదిలాఉండగా.. అంతకుముందు సీబీఐ విచారణలో అతడు నేరం అంగీకరించినట్లు వార్తలు వచ్చిన సంగతి తెలిసిందే. ఇటీవల సెంట్రల్ ఫోరెన్సిక్ సైన్స్ లాబొరేటరీకి చెందిన వైద్యబృందం నిందితుడి మానసిక తీరును విశ్లేషించింది. ఘటన సమయంలో ప్రతీ నిమిషం చోటుచేసుకున్న విషయాలను నిందితుడు గుక్కతిప్పకుండా మొత్తం ఎపిసోడ్‌ను వివరించాడని, అతడిలో పశ్చాత్తాపమే లేనట్లు కన్పించిందని కేసు దర్యాప్తులో పాల్గొన్న ఓ సీబీఐ అధికారి చెప్పినట్లు కథనాలు వెలువడ్డాయి.





# విజయసాయిరెడ్డికి బిగ్ షాక్!

అమరావతి : వైసీపీ రాజ్యసభ సభ్యుడు, ఆ పార్టీ సీనియర్ నేత విజయసాయిరెడ్డి కుమార్తె పెనకా నేహారెడ్డికి ఆంధ్రప్రదేశ్ హైకోర్టు షాకిచ్చింది. విశాఖపట్నం జిల్లా భీమిలి బీచ్ లో సముద్రానికి అతి సమీపంలో ఆమె నిర్మించిన ప్రహరీ గోడ విషయంలో చట్ట ప్రకారం చర్యలు తీసుకోవచ్చని అధికారులకు సూచించింది.

కోస్టల్ రెగ్యులేషన్ జోన్ (సీఆర్‌జెడ్) నిబంధనలను ఉల్లంఘించి విజయసాయిరెడ్డి కుమార్తె నేహారెడ్డి సముద్రానికి అతి సమీపంలో ప్రహరీ గోడ నిర్మిస్తున్నారని.. దీన్ని కూల్చివేయాలని విశాఖ జనసేన కార్పొరేటర్ పీతల మూర్తియాదవ్ హైకోర్టులో ప్రజాప్రయోజన వ్యాజ్యం దాఖలు చేసిన సంగతి తెలిసిందే. అధికారులు ఈ ప్రహరీ గోడ విషయంలో ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని ఆయన కోర్టు దృష్టికి తెచ్చారు, ఈ నేపథ్యంలో ఇప్పటికే ఈ పిటిషన్ పై హైకోర్టు పలుమార్లు విచారణ జరిపింది. తాజాగా మరోసారి హైకోర్టు ఈ పిటిషన్ ను విచారించింది. నిబంధనలను ఉల్లంఘించి విజయసాయిరెడ్డి కుమార్తె నేహారెడ్డి నిర్మించిన కాంక్రీట్ ప్రహరీ గోడ విషయంలో చర్యలు తీసుకోవాలని గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ (జీవీఎంసీ) అధికారులను హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. తాజాగా ఈ కేసు విచారణ సందర్భంగా పిటిషనర్ మూర్తి యాదవ్ తరఫున న్యాయవాది పొన్నాడ శ్రీవ్యాస్ వాదనలు వినిపించారు. నిర్మాణాల కూల్చివేతకు గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ (జీవీఎంసీ) అధికారులు ఉత్తర్వులిచ్చారని తెలిపారు. అయితే అధికారుల ఆదేశాలను సవాలు చేస్తూ విజయసాయిరెడ్డి కుమార్తె నేహారెడ్డి హైకోర్టు సింగిల్ జడ్జి వద్ద పిటిషన్ వేశారని వెల్లడించారు. ఈ నేపథ్యంలో ఈ వ్యాజ్యంలో సింగిల్ జడ్జి మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వలేదన్నారు. దీంతో స్టే ఉత్తర్వులు లేనప్పుడు అక్రమ నిర్మాణంపై చర్యలు తీసుకోవాలని హైకోర్టు ఆదేశాలకు జారీ చేసింది.

# వైవీకి షాకివ్వనున్న జగన్.. గ్రౌండ్ రిపోర్ట్ ఇదే..!



విశాఖపట్నం : వైవీ సుబ్బారెడ్డి. వైసీపీలో కీలక నాయకుడు, జగన్‌కు చిన్నాన్న కూడా. ప్రస్తుతం ఉత్తరాంధ్ర జిల్లాల వైసీపీ ఇంచార్జ్‌గా వ్యవహరిస్తున్నారు. అయితే.. ఆయనను పక్కన పెట్టేసే దిశగా జగన్ ఆలోచన చేస్తున్నట్టు తెలుస్తోంది. దీనికి రెండు ప్రధాన కారణాలు కనిపిస్తున్నాయి. 1) ఎన్నికల్లో పేలవమైన పనితీరు కనబరచడం. నాయకులతో సమన్వయం లేకపోవడంతోపాటు.. కయ్యాలకు ప్రాధాన్యం ఇచ్చేలా వ్యవహరిస్తుండడం. పైగా.. నాయకులను కలుపుకొని ముందుకు సాగలేక పోవడం. 2) ఇటీవల జరిగిన విశాఖ కార్పొరేషన్ స్టాండింగ్ కమిటీ ఎన్నికల్లో బలం ఉండి కూడా..చేజేతుతా దీనిని దూరం చేసుకోవడం. కనీసం ఇక్కడివారిని సమన్వయం చేయలేక పోవడంతోపార్టీ పరువుపోయింది. ఇంత మంది ఉండి కూడా పార్టీ స్టాండింగ్ కమిటీని దక్కించుకోలేకపోయిందని.. స్థానిక నాయకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అంతేకాదు.. దీనికి వైవీనే కారణమని చాలా మంది చెబుతున్నారు. దీనికి సంబంధించి మాజీ మంత్రి అమర్నాథ్ అయితే.. జగన్‌తో అరగంట పాటు వివరించారని తెలిసింది. ఈ క్రమంలో రాజ్యసభసభ్యుడిగా ఉన్న వైవీని ఉత్తరాంధ్ర బాధ్యతల నుంచి తప్పించేందుకు జగన్ మొగ్గు చూపుతున్నట్టు తెలిసింది. ఆయనకు వేరే బాధ్యతలు అప్పగించి.. ప్రస్తుతం ఎమ్మెల్సీగా ఎన్నికైన బొత్స సత్యనారాయణకే ఉత్తరాంధ్ర జిల్లాల బాధ్యతలను అప్పగించేందుకు మొగ్గు చూపుతున్నట్టు తెలిసింది. ఇటీవలదువ్వాడ శ్రీనివాస్ వ్యవహారం తెరమీదికి వచ్చినప్పుడు బొత్స సత్యనారాయణ సూచనల మేరకే.. మార్పులు చేశారన్నది తెలిసిందే. ఈ క్రమంలో ఉత్తరాంధ్ర రాజకీయాలపై మంచి పట్టు ఉన్న నాయకుడిగా బొత్స పేరు తెచ్చుకున్నారు. వచ్చే ఎన్నికల నాటికి.. పార్టీనిడెవలప్ చేసేందుకు.. బొత్స అయితే.. సరైన నాయకుడని జగన్ భావిస్తున్నారు. ఈ క్రమంలో ఆయనకే పగ్గాలు అప్పగించే దిశగా అడుగులు వేస్తున్నట్టు తెలుస్తోంది. ఇదే జరిగితే వైవీ సుబ్బారెడ్డి ఇక తప్పుకోనున్నారు. ఆయనను ప్రస్తుతానికి పక్కన పెట్టనున్నారనది కూడా సమాచారం. పార్టీలో బొత్స ప్రాభవాన్ని పెంచడం ద్వారా.. నాయకులను కాపాడుకునేందుకుజగన్ ప్రాధాన్యం ఇస్తున్నట్టు పార్టీ వర్గాలు చెబుతున్నారు. మరి ఏం చేస్తారోచూడాలి.

# జైలు నుంచి విడుదలైన పిన్నెల్లి.. హడావుడిగా మాచర్లకు పయనం



నెల్లూరు, ఆగస్టు 24: మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి నెల్లూరు సెంట్రల్ జైలు నుంచి బెయిల్‌పై విడుదలయ్యారు. కొంతకాలంగా పలు కేసుల్లో పిన్నెల్లి రిమాండ్ ఖైదీగా ఉన్నారు. పలు కండీషన్లతో ఏపీ హైకోర్టు ఆయనకు బెయిల్ మంజూరు చేసింది. జైలులో నుంచి బయటకి వచ్చిన వెంటనే పిన్నెల్లి హడావిడిగా కారులో మాచర్లకి బయలుదేరి వెళ్లారు. పిన్నెల్లిని పరామర్శించేందుకు మాజీ మంత్రులు కాకాణి గోవర్ధన్ రెడ్డి, అనిల్ కుమార్ జైలు వద్దకి వెళ్లారు. నిన్ననే పిన్నెల్లికి బెయిల్ మంజూరు అయ్యింది. నిన్న సమయం మించిపోవడంతో నిబంధనల మేరకు జైలు అధికారులు విడుదల చేయలేదు. పిన్నెల్లి విడుదల నేపథ్యంలో స్థానిక పోలీసులు జైలు వద్దకు చేరుకుంటున్నారు. నరసరావుపేట పోలీసు బృందాలు నిన్ననే నెల్లూరుకు చేరుకున్నారు. జైలు వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట భద్రతను ఏర్పాటు చేశారు. కాగా.. ఏపీ అసెంబ్లీ ఎన్నికల సమయంలో మే 13న మాచర్లలోని పాల్వాయిగేటు పోలింగ్ కేంద్రంలో ఈవీఎం, వీవీప్యాట్‌ల ధ్వంసం, టీడీపీ ఏజెంట్ శేషగిరిరావుపై దాడితోపాటు మే 14న కారంపూడిలో సీఐపై దాడికి సంబంధించి నమోదైన కేసుల్లో వైసీపీ మాజీ ఎమ్మెల్యే అరెస్ట్ అయిన సంగతి తెలిసిందే. రెండు నెలలుగా నెల్లూరు సెంట్రల్ జైలులో ఉన్న పిన్నెల్లికి నిన్న (ఆగస్టు 23) ఏపీ హైకోర్టు బెయిల్ మంజూరు చేసింది. ఇప్పటికే పలుమార్లు బెయిల్ పిటిషన్లు దరఖాస్తు చేసిన పిన్నెల్లికి ప్రతిసారీ హైకోర్టు తిరస్కరించింది. చివరకు శుక్రవారం మధ్యాహ్నం పిన్నెల్లిక షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది హైకోర్టు. రూ.50 వేలతో రెండు పూచికత్తులు సమర్పించాలని పిన్నెల్లిని హైకోర్టు ధర్మాసనం ఆదేశించింది. చార్జిషీట్ దాఖలు చేసే వరకు వారానికి ఓసారి సంబంధిత పోలీస్ స్టేషన్ హౌస్ ఆఫీసర్(ఎసహెచ్‌వో) ముందు హాజరుకావాలని స్పష్టం చేసింది. అనుమతి లేకుండా దేశం విడిచి వెళ్లడానికి వీల్లేదని, పాస్‌పోర్టును సంబంధిత మేజిస్ట్రేట్ ముందు స్వాధీనం చేయాలని ఆదేశించింది. దర్యాప్తు అధికారి కోరినప్పుడు విచారణకు హాజరుకావాలని పేర్కొంది. సాక్షులను ప్రభావితం చేయడం కానీ, బెదిరించడం కానీ చేయడానికి వీల్లేదని తేల్చిచెప్పింది. కేసుకు సంబంధించి మీడియాతో మాట్లాడానికి వీల్లేదని స్పష్టం చేసింది.

# జగన్‌పై విరుచుకుపడ్డ మంత్రి సుభాష్



కోనసీమ జిల్లా, ఆగస్టు 24: మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై మంత్రులు తీవ్రస్థాయిలో విరుచుకుపడుతున్నారు. అచ్యుతాపురం ప్రమాద ఘటనకు సంబంధించి జగన్ చేసిన వ్యాఖ్యలపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తాజాగా జగన్‌పై కార్మిక శాఖ మంత్రి సుభాష్ మండిపడ్డారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ... అచ్యుతాపురం సెజ్‌లో ఫార్మా ప్రమాదం ఘటనను మాజీ సీఎం జగన్ రాజకీయం చేయాలని చూస్తున్నారని విమర్శించారు. "జగన్‌కు ఇదే నా సవాల్".. గత వైసీపీ ప్రభుత్వంలో జగన్‌కు ఏనాడు కార్మికుల సంక్షేమం పట్టలేదు అని అన్నారు. అసలు కార్మికుల ప్రాణాలపై ఏ మాత్రం బాధ్యత లేకుండా వ్యవహరించిందన్నారు. గత వైసీపీ పాలనలో పారిశ్రామిక ప్రమాదాల్లో కార్మికులు మరణించినప్పుడు సీఎం హెూదాలో జగన్ ఏ రోజు తక్షణం పరామర్శకు రాలేదని గుర్తుచేశారు. భవనిర్మాణ కార్మికులను జగన్ వేధించారని.. వారి నిధులను దారి మళ్లించారని ఆరోపించారు. అలాంటి జగన్ ఇప్పుడు కార్మికుల బాగోగుల గురించి మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందంటూ మంత్రి సుభాష్ వ్యాఖ్యలు చేశారు..

# ఆరోగ్యశాఖను అనారోగ్య శాఖగా వైసీపీ మార్చింది



గుంటూరు జిల్లా: ఆరోగ్యశాఖను అనారోగ్య శాఖగా వైసీపీ ప్రభుత్వం మార్చిందని వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ ఆరోపణలు చేశారు. ప్రజల ఆదరాభిమానాలు ఉంటేనే రాజకీయాల్లో గెలుపు సాధ్యమవుతుందని తెలిపారు. ఆదర్శ రాజకీయాలు చేసే నాయకుల్లో ధూళిపాళ్ల ముందుంటారని తెలిపారు. కోవిడ్ సమస్యలను అధిగమించి డీవీసీ హాస్పిటల్ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తుందని తెలిపారు. ఆరేళ్లుగా పేద ప్రజలకు ఆరోగ్య సేవలు అందించడంలో డీవీసీ హాస్పిటల్ ముందుందని తెలిపారు. ప్రతి నియోజకవర్గంలో సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి ఏర్పాటుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. మానసిక సమస్యలు ఉన్నవారు సమాజానికి ప్రమాదకరమని అన్నారు. ప్రతి వ్యక్తి ప్రాణాలు కాపాడేవిధంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో వైద్య సదుపాయాలను ఏర్పాటు చేశామని తెలిపారు. చితికిపోయిన రాష్ట్రాన్ని కాపాడటానికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఐదేళ్లలో ఖచ్చితమైన అభివృద్ధి మార్క్‌ను చూపిస్తామని అన్నారు.

# ఎల్లో చీరలో 'మొదటి సినిమా' హీరోయిన్

2005 సంవత్సరంలో నవదీప్ హీరోగా నటించిన 'మొదటి సినిమా' తో హీరోయిన్ గా ఎంట్రీ ఇచ్చిన ముద్దుగుమ్మ పూనమ్ బజ్వా. తక్కువ సమయంలోనే టాలీవుడ్ లో మంచి గుర్తింపు సొంతం చేసుకుంది. మొదటి సినిమా నిరాశ పరిచిన కూడా వరుసగా ఆఫర్లు వచ్చాయి. అయితే ఈ అమ్మడు వచ్చిన ప్రతి ఆఫర్ ను కమిట్ అవ్వడం వల్ల వరుసగా డిజాస్టర్స్ పడ్డాయి. దాంతో మెల్ల మెల్లగా ఈ అమ్మడి కెరీర్ లో డౌన్ ఫాల్ స్టార్ట్ అయ్యింది. తక్కువ సమయంలోనే ఈ అమ్మడు టాలీవుడ్ నుంచి తప్పుకోవాల్సి వచ్చింది. టాలీవుడ్ లో ఆఫర్లు తగ్గిన వెంటనే కన్నడం, తమిళం మరియు మలయాళం సినిమాల వైపు చూసింది. అదృష్టం కొద్ది టాలీవుడ్ లో దక్కని హిట్స్ మరియు కమర్షియల్ పాత్రలు ఇతర భాషల్లో దక్కాయి. దాంతో వరుసగా అక్కడ సినిమాలు చేసింది. అప్పుడప్పుడు తెలుగు లో కూడా మెరిసింది కానీ ఎప్పటి మాదిరిగానే టాలీవుడ్ ప్రేక్షకులు ఈమె ను తిరస్కరిస్తూ వచ్చారు. సోషల్ మీడియాలో పూనమ్ బజ్వా అందమైన ఫోటోలు షేర్ చేయడం ద్వారా రెగ్యులర్ గా వార్తల్లో నిలుస్తున్న



విషయం తెల్సిందే. తాజాగా మరోసారి అందమైన ఫోటోలతో వార్తల్లో నిలిచింది. ఈసారి ఎల్లో చీర కట్టు తో నడుము అందం చూపిస్తూ, చీరలో ఇంతకు మించి అందంగా ఎవరు ఉండరేమో అన్నంత అందంగా పూనమ్ బజ్వా కనిపిస్తోంది. ఆకట్టుకునే అందం తన సొంతం అంటూ ఈ ఫోటోలతో చెప్పకనే చెబుతోంది. అందమైన ఈ అమ్మడి అందానికి నెటిజన్స్ ఫిదా అవుతున్నారు. తెలుగు లో ఇంతటి అందానికి దక్కాల్సిన ఆఫర్లు దక్కలేదు అంటూ కొందరు తెలుగు నెటిజన్స్ కామెంట్స్ చేస్తూ ఉంటే కొందరు మాత్రం తెలుగు లో కంటే ఇతర భాషల్లో ఈమె ఎక్కువ ఆఫర్లు తెచ్చుకోవడం సంతోషం అన్నట్లుగా కామెంట్స్ చేస్తున్నారు. పంజాబీ ముద్దుగుమ్మ అయిన పూనమ్ బజ్వా 2005 లో మిస్ పూణే కిరీటాన్ని సొంతం చేసుకుంది. మోడలింగ్ చేస్తున్న సమయంలో హైదరాబాద్ కి ఒక ర్యాంప్ షో కోసం వచ్చిన సమయంలో మొదటి సినిమా ఛాన్స్ దక్కిందట.

12వ తరగతి చదువుతున్న సమయంలోనే పూనమ్ బజ్వా కి హీరోయిన్ గా ఛాన్స్ వచ్చిందట. కాలేజ్ కి ఐదు నెలల సమయం ఉండటంతో ఆ గ్యాప్ లో సినిమాను అంగీకరించి పూర్తి చేసిందట. సినిమాల్లో నటిస్తూ కూడా పుణెలోని సింబయాసిస్ ఇంటర్నేషనల్ యూనివర్శిటీలో ఇంగ్లిష్ లిటరేచర్ లో డిగ్రీని పూర్తి చేసింది. ప్రస్తుతం నటనపై పూర్తి దృష్టి పెట్టింది.

# నిండైన అందాల మృణాల్

సీతారామం సినిమాతో తెలుగు ప్రేక్షకులకు పరిచయం అయిన మృణాల్ ఠాకూర్ ఏ స్థాయి విజయాన్ని సొంతం చేసుకుందో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ఆ వెంటనే హాయ్ నాన్న సినిమాలో కూడా నటించడం ద్వారా టాలీవుడ్ లో మోస్ట్ వాంటెడ్ హీరోయిన్ గా మారింది. బ్యాక్ టు బ్యాక్ సినిమాలు చేస్తున్న మృణాల్ ఠాకూర్ మరో వైపు సోషల్ మీడియాలో ఇలాంటి కన్నుల విందు ఫోటోలను షేర్ చేయడం ద్వారా వైరల్ అవుతూ ఉంటుంది. తాజాగా మరోసారి అందాల మృణాల్ నిండైన అందాల ఫోటోలను షేర్ చేయడం ద్వారా



అందరి దృష్టిని ఆకర్షించింది. సాధారణంగా హీరోయిన్స్ స్కిన్ షో చేస్తేనే సోషల్ మీడియాలో వైరల్ అవుతారు. కానీ మృణాల్ ఇలా నిండుగా కప్పుకున్న ఫోటో షూట్ ని షేర్ చేసినా కూడా వైరల్ అవుతుంది. ఆ ఫేస్ లో అందం కొట్టొచ్చినట్లుగా ఉందని, నిండైన అందం మా మృణాల్ ది అన్నట్లుగా ఫ్యాన్స్ కామెంట్స్ చేస్తున్నారు. ఆకట్టుకునే రూపంతో పాటు మంచి ఫిజిక్ మృణాల్ సొంతం. అందుకే ఆమె ఎప్పుడు ఏ ఫోటో షేర్ చేసినా కూడా ఇలాగే వైరల్ అవ్వడం మనం చూస్తూ ఉన్నాం. ముందు ముందు టాలీవుడ్ తో పాటు బాలీవుడ్ మరియు కోలీవుడ్ లో కూడా వరుస విజయాలను ఈ అమ్మడు దక్కించుకుంటుందేమో చూడాలి.




# జీన్స్ నిక్కరులో జివ్వుమనిపించిన బ్యూటీ!





బాలీవుడ్ లో కృతి సనన్ రేంజ్ ఇప్పుడు పీక్స్ లో ఉంది. ఇటీవలే ది క్రూ తో మరో భారీ సక్సెస్ ఖాతాలో వేసుకుంది. కొత్త ప్రాజెక్ట్ ల విషయంలో ఆచితూచి అడుగులు వేస్తోంది. ఆఫర్లు వస్తున్నా? మంచి కథలకే ప్రాధానత్య అంటూ ముందుకెళుంది. వచ్చిన ఫేంతో సంపాదించుకోవడమే కాన్సెప్ట్ కాకుండా నటిగా చిరస్థాయిలో నిలిచిపోయే స్థానం కోసం పోటీ పడుతుంది. అందుకోసమం ప్రత్యేకమైన ప్రణాళిక వేసుకుని ముందుకెళ్తోంది. నటిగా సక్సస్ అయిన నేపథ్యంలో నిర్మాతగానూ బ్యానర్ స్థాపించిన సంగతి తెలిసిందే. దో పత్తి అనే చిత్రాన్ని నిర్మిస్తోంది. తొలి చిత్రం కావడంతో ఓటీటీలోనే దీన్ని రిలీజ్ చేస్తున్నట్లు సమాచారం. ప్రస్తుతానికి కృతి సనన్ ఈ సినిమా పనుల్లోనే బిజీగా ఉంది. ఇంకా కొత్త ప్రాజెక్ట్ లు వేటికి సైన్ చేయలేదు. కానీ నెట్టింట మాత్రం హాట్ ఫోటోలతో అభిమానులకు టచ్ లోనే ఉంటుంది. ఎప్పటికప్పుడు తనదైన మార్క్ ఎలివేషన్లతో కుర్ర కారుని అలరిస్తుంది. తాజాగా అమ్మడు హాట్ ఫోటో ఒకటి లీకైంది. ఇందులో అమ్మడు జీన్స్ నిక్కర్ టాప్ పై మ్యాచింగ్ సారల రంగు బనియన్ ధరించిం చింది. షోల్డర్ నుంచి థై స్ సహా బ్యాక్ బ్యూటీని కవర్ చేస్తే వైట్ కలర్ షర్ట్ ధరించింది. కళ్లకు సన్ గ్లాసెస్ పెట్టుకుంది.

పాల నురుగల సౌందర్యంతో అమ్మడు మెరిసిపోతుంది. బేసిక్ గానే అమ్మడు ప్యూర్ వైట్. అదే బ్యూటీకి మ్యాకప్ తోడైతే షైనింగ్ ఇంకే రేంజ్ లో ఉంటుందో చెప్పాల్సిన పనిలేదు.

సూర్య కాంతి సైతం అమ్మడి కాంతి చిన్న బోతుందా? అనిపిస్తుంది. మ్యాకప్ సహా ప్రతీది సంథింగ్ స్పెషల్ గా హైలైట్ అవుతుంది. కాళ్లకు వైట్ కలర్ సాండిల్స్ ధరించింది. ప్రస్తుతం ఈ ఫోటో అంతర్జాలంలో వైరల్ గా మారింది.

# చిన్నా ఇది వింత లోకం




నివేదా థామస్ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం "35-చిన్న కథ కాదు". ఇటీవల విడుదలైన ఈ సినిమా టీజర్ అందరి దృష్టిని ఆకర్షించింది. నివేదా ఇందులో ఒక మధ్యతరగతి కుటుంబ గృహిణి పాత్రలో కనిపిస్తోంది. నూతన దర్శకుడు నంద కిషోర్ దర్శకత్వంలో రూపొందిన ఈ చిత్రంలో ప్రియదర్శి మరియు విశ్వదేవ్ రచ్చకొండ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. తిరుపతి పట్టణ నేపథ్యంగా ఈ చిత్ర కథ నడుస్తుంది. ఇది ఒక మధ్యతరగతి కుటుంబం ఎదుర్కొనే సవాళ్లను, జీవితంలో వచ్చే భావోద్వేగపూరిత సంఘటనలను చక్కగా ఆవిష్కరిస్తుందని మేకర్స్ తెలిపారు. తన భర్త, ఇద్దరు పిల్లలతో జీవిస్తున్న గృహిణి ఎలాంటి పరిస్థితులను ఎదుర్కొంది అనే అంశాలను సినిమాలో హైలెట్ చేస్తున్నట్లు అనిపిస్తోంది. ఈ కథలో భర్తగా విశ్వదేవ్ కనిపించనున్నారు. ఇక సినిమాకు సంబంధించిన ఒక మంచి సాంగ్ ను విడుదల చేశారు. చిన్నా ఇది వింత లోకం.. అనే ఈ లిరికల్ సాంగ్ ఎంతో అర్థవంతంగా ఉంది. ప్రతీ పిల్లాడి జీవితంలో ఉండే కన్ఫ్యూజన్ భావాలను కూడా పాటలో హైలెట్ అవుతున్నాయి. 'ప్రశ్నించకుంటే.. ఏమీ రాదంటుంది. ప్రశ్నించామంటే..చాల్లే పొమ్మంటుంది..' అనే లిరిక్స్ కూడా ఆలోచింపజేస్తున్నాయి. వివేక్ సాగర్ కంపోజ్ చేసిన ఈ పాటను విజయ్ ప్రకాష్ ఆలపించగా భరద్వాజ్ లిరిక్స్ అందించారు. కథాంశం ప్రకారం పిల్లల చదువు, భర్తతో మధ్యతరగతి కుటుంబ సమస్యలు ఎలా వస్తాయన్నదే ప్రధాన అంశం.

అయితే, ఆ సమస్యలు ఎలా పరిష్కారమవుతాయి అన్నదే సినిమాలో ఆసక్తికరంగా ఉంటుందట. టీజర్ ను బట్టి మొదటి భాగంలో కామెడీ ప్రధానంగా ఉన్నా, కథా ముగింపు దగ్గరకు రాగానే భావోద్వేగాలు పలు విధాలుగా మారిపోతాయని తెలుస్తోంది. పిల్లల చదువు విషయంలో తల్లిదండ్రుల మధ్య ఉత్పన్నమయ్యే సమస్యలు, కుటుంబంలోని ఆర్థిక పరిస్థితులు, భవిష్యత్తు ఆందోళనల నేపథ్యంలో కథ ముందుకు సాగుతుందట. ఇక విశ్వదేవ్ పాత్ర రాయలసీమ యాసలో చాలా రియాలిస్టిక్ గా ఉంటుందట. ప్రియదర్శి స్కూల్ టీచర్ పాత్రలో కనిపించి మంచి కామెడీ అందించినట్లు మేకర్స్ చెబుతున్నారు. ఈ చిత్రాన్ని సురేష్ ప్రొడక్షన్స్, ఎస్ ఒరిజినల్స్ మరియు వాల్తేర్ ప్రొడక్షన్స్ బ్యానర్లలో రానా దగ్గుబాటి, శ్రీజన్ యరబోలు, సిద్దార్థ్ రల్లపల్లి నిర్మిస్తున్నారు. వివేక్ సాగర్ సంగీతం అందిస్తుండగా, నికేత్ బొమ్మి సినిమాటోగ్రఫీని నిర్వహిస్తున్నారు. లిరికల్ సాంగ్ లో చూపిన విజువల్స్ను బట్టి చాలా బాగా తెరకెక్కించారని అర్థమవుతుంది.

# పుట్టినింటికి దూరంగా సోనాక్షి సిన్హా!

పెళ్లైన తర్వాత భార్యకి సర్వం మొట్టినిల్లే. పుట్టినిల్లు అనేది వెళ్లి రావడం వరకే పరిమితం అన్న విషయాన్ని సోసాక్షి సిన్హా ఎంతో వంట పట్టించుకున్నట్లు కనిపిస్తుంది. అందుకే అమ్మడు ఇప్పుడిప్పుడు తన డబ్బుతో కొన్న ఇంటిని అమ్మేసి అత్తగారి కనస్ట్రక్షన్ కంపెనీలో కొత్త అపార్ట్ మెంట్ కొనడానికి సిద్ధమవుతుంది. అవును నిజమే. ఇటీవలే సోనాక్షి తన సొంత డబ్బుతో ముంబై బాంద్రాలో ఉన్న నాలుగు గదుల ఇంటిని అమ్మకానికి పెట్టిన సంగతి తెలిసిందే. 25 కోట్లకు బేరం పెట్టింది. ఆ ఇంటితో సోనాక్షి అనుబంధం వీడదీయలేనిది. పెళ్లికి ముందు భర్త జహీర్ ఇక్బాల్ తో అదే ఇంట్లో కలిసి ఉంది. పెద్దల్ని ఒప్పించి అదే ఇంట్లో పెళ్లి కూడా చేసుకుంది. కానీ సడెన్ గా అమ్మకానికి పెట్టే సరికి అంతా షాక్ అయ్యారు. స్వీట్ మెమోరగా ఉండాల్సిన ప్లాట్ ని అమ్మేస్తుంది? ఏంటని అంతా ఆశ్చర్యం వ్యక్తం చేసారు. కానీ అసలి సంగతి అత్తగారు..భర్తపై విపరీతమైన ప్రేమతోనే ఈ పని చేస్తుందన్నది సంగతి ఇప్పుడు తెలుస్తోంది. భర్త జహీర్ ఇక్బాల్ కుటుంబానికి చెందిన కనస్ట్రక్షన్ కంపెనీ లోనే ఇంటిని



కొనుగోలు చేయాలి అన్న ఉద్దేశంలోనే అమ్మడు అక్కడ ప్లాట్ కోసం ప్రయత్నిస్తుందిట. అక్కడ ప్లాట్ కొనేందుకు 25 కోట్ల బాంద్రాలో ఉన్న ప్లాట్ ని అమ్మేస్తున్నట్లు తెలుస్తోంది. జహీర్ ఇక్బాల్ తల్లిదండ్రులు కూడా అదే గ్రూప్ హౌస్ లో ఉండటంతో అక్కడికి షిఫ్ట్ అవ్వాలన్నది అమ్మడి ప్లాన్ గా తెలుస్తుంది. అదే జహీర్ ఇక్బాల్ సోనాక్షితో కలిసి బాంద్రా ప్లాట్ లో ఉంటే? అత్తగారిచ్చిన ఆస్తిలో ఉంటున్నాడు? అన్న మాట తప్పదు. అందుకే భర్తకి, భర్త కుటుంబానికి ఎలాంటి మాట రాకుండా ముందు జాగ్రత్తగా సోనాక్షి జహీర్ ఫ్యామిలీ ఉన్న చోటుకి మారుతున్నట్లు కనిపిస్తుంది. ప్రస్తుతం ఉంటోన్న బాంద్రాకి సోనాక్షి అమ్మగారిల్లు దగ్గరేనన్న సంగతి తెలిసిందే.

# కన్ను గీటిన అనసూయ.. వైట్ శారీలో కిర్రాక్!

అనసూయ.. అందం.. ఈ రెండూ 'అ'తో మొదలైన పదాలే.. అలాగే వాటికి మంచి కనెక్షన్ ఉందంటున్నారు నెటిజన్లు! అందుకు ఆమె పోస్ట్ చేసిన ఫోటోలనే పర్ఫెక్ట్ ఎగ్జాంపుల్ గా చూపిస్తున్నారు. అప్పుడెప్పుడో చాలా ఏళ్ల క్రితం జూనియర్ ఎన్టీఆర్ నాగ సినిమాలో సిల్వర్ స్క్రీన్ పై కనిపించిన అనసూయ.. ఆ తర్వాత న్యూస్ ప్రజెంటర్ గా దర్శనమిచ్చింది. అనంతరం జబర్దస్త్ కామెడీ షోతో తెలుగు రాష్ట్రాల్లో అందరికీ కనెక్ట్ అయ్యి ఫేమస్ అయింది. అందాల యాంకర్ గా సూపర్ పాపులారిటీ దక్కించుకుంది. ఆ షోలో ఓ రేంజ్ లో హంగామా చేస్తూ సూపర్ క్రేజ్ సంపాదించుకుంది. అలా సినిమా అవకాశాలు అందుకుంది. మూవీస్ లో బిజీగా మారడం వల్ల బుల్లితెర షోస్ కు గుడ్ బై చెప్పేసింది. వైవిధ్యమైన పాత్రలు చేస్తూ.. సిల్వర్ స్క్రీన్ పై అలరిస్తూ తనకంటూ ప్రత్యేక గుర్తింపును గ్రాబ్ చేసుకుంటోంది. టాలీవుడ్ దర్శక నిర్మాతలకు మోస్ట్ వాంటెడ్ యాక్ట్రెస్ గా మారిపోయింది అనసూయ! అయితే సినిమాల్లో




నటిస్తూనే.. టీవీ షోల్లో కూడా సందడి చేస్తోంది. వాటితో పాటు సోషల్ మీడియాలో ఫుల్ యాక్టివ్ గా ఉంటోంది. సమాజంలో జరిగే పలు విషయాలపై స్పందిస్తుంటోంది. అలా రెగ్యులర్ గా తన ఫ్యాన్స్ తో టచ్ లో ఉంటోంది. ఎప్పటికప్పుడు పిక్స్, వీడియోస్ షేర్ చేస్తూ సందడి చేస్తుంటోంది. తనపై ఎవరైనా తప్పుడు కామెంట్స్ లేదా ట్రోల్స్ చేస్తే ఇచ్చి పడేస్తుంటోంది. నిత్యం నెట్టింట ట్రెండింగ్ లోనే ఉంటోంది. ఇక ఆమె ఆందాల ఆరబోతకు స్పెషల్ ఫ్యాన్ బేస్ ఉంది. మోడ్రన్ ఔట్ ఫిట్స్, చీరల్లో వేరే లెవల్ లో గ్లామర్ షో చేస్తుంటోంది అనసూయ. కుర్రాళ్ల మనసులు దోచేస్తుంటోంది. తన చూపు, నవ్వుతో మాయ చేస్తూ క్లీన్ బౌల్డ్ చేస్తుంటోంది. చీరల్లో వయ్యారాలు ఒలకబోస్తూ నెటిజన్లను ఫ్లాట్ చేస్తోంది. తాజాగా వైట్ కలర్ క్రేజీ శారీలో పిక్స్ దిగింది అనసూయ. బ్లాక్ కలర్ స్పెక్ట్స్ పెట్టుకుని.. ఓ రేంజ్ లో పోజులు ఇచ్చి అందరినీ మైమరిపిస్తోంది. వయ్యారంగా కూర్చుని ఒక ఫోటోలో, సైడ్ కట్ లో మరో ఫోటోలో అదరగొట్టేసింది. తన శారీపై ఉన్న క్యాప్షన్ చూపిస్తూ ఆకట్టుకుంటోంది.

కన్ను గీటి మరీ కుర్రాళ్లను ఫిదా చేస్తోంది. ప్రస్తుతం అనసూయ కొత్త పిక్స్ వైరల్ గా మారగా.. ఫ్యాన్స్ రచ్చ రచ్చ చేస్తున్నారు. లైకుల వర్షం కురిపిస్తూ.. కామెంట్ బాక్స్ నింపేస్తున్నారు. క్రేజీ కామెంట్స్ పెడుతూ పిక్స్ ను ట్రెండ్ చేస్తున్నారు. మరి తెల్ల చీరలో అమ్మడి అందాల జాతరను మీరు చూశారా?




హైదరాబాద్: నాగార్జున ఎన్ కన్వెన్షన్‌ను హైడ్రా అధికారులు కూల్చివేశారు. ఎన్ కన్వెన్షన్ తర్వాత ఫోకస్ జన్వాడ ఫామ్ హౌస్‌పై పెట్టినట్లు తెలుస్తోంది. గత కొంత కాలంగా మాజీ మంత్రి కేటీఆర్ జన్వాడ ఫామ్ హౌస్ గురించి వార్తలు వస్తున్నాయి. ఫామ్ హౌస్‌ను అధికారులు కూల్చివేయడానికి ప్రయత్నాలు చేస్తున్నట్టు తెలుస్తోంది. మాజీ మంత్రి మల్లారెడ్డిపై హైడ్రా అధికారులు దృష్టిసారించినట్టు తెలుస్తోంది. చెరువులు, నాలాలు ఆక్రమించి మల్లారెడ్డి నిర్మించిన యూనివర్సిటీ, కాలేజీ, హాస్పిటల్‌పై హైడ్రాకు ఫిర్యాదులు వచ్చాయి. మల్లారెడ్డి ఆక్రమించి నిర్మించిన చెరువులు, నాలాలను హైడ్రా అధికారులు పరిశీలించారు. రేపో, మాపో మల్లారెడ్డి అక్రమ కట్టడాలను కూల్చివేతకు రంగం సిద్ధం చేస్తున్నట్లు తెలుస్తోంది.

**ఎన్‌కన్వెన్షన్ షెడ్ల కూల్చివేతలు..** ఎన్‌కన్వెన్షన్‌లో ఉన్న నిర్మాణాలను పూర్తిగా కూల్చివేస్తున్నారు. అటు వైపు ఎవర్నీ వెళ్లనీయడం లేదు. చుట్టు ఉన్న ప్రహారీలను కూడా కూల్చివేస్తున్నారు. దాంతో పాటు లోపల ఉన్నటువంటి షెడ్లను కూడా కూల్చివేశారు. గేట్లను కూడా తొలగించారు. గేటు నంబర్ – 3 వరకు కూడా ఉన్న నిర్మాణాలను లోపల ఉన్నటువంటి వాటిని కూడా తొలగిస్తున్నారు. అందులో ఉన్న సామగ్రిని తీసి పక్కను పెడుతున్నారు. ఎన్‌కన్వెషన్‌కు సంబంధించిన నిర్వాహకులు కూడా అక్కడకు తరలివస్తున్నారు.

అయితే వారిని లోపలకు అనుమతించడం లేదు. నిర్మాణానికి సరఫరా అయ్యే కరెంట్‌ను కూడా పూర్తిగా నిలిపివేశారు. ఇందులో ఉన్నటువంటి ఇనుప సామాన్లను కట్టర్ల సహాయంతో తొలగిస్తున్నారు. పోలీసులు చుట్టుపక్కల ఉన్న వారిని ఎవర్నీ కూడా రానీయడం లేదు. చుట్టు పక్కల దుకాణ సముదాయాలను మూసివేశారు. కూల్చివేతలు పూర్తి చేసేవరకు అటువైపు ఎవర్నీ పంపించమని హైడ్రా అధికారులు చెబుతున్నారు.

# ఏపీ నుంచి తెలంగాణకు రావాల్సిన నిధులు ఇప్పించండి: భట్టి విక్రమార్క



దిల్లీ: కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు రాష్ట్ర ఆర్థిక స్థితిగతులను వివరించి సాయం చేయాలని కోరామని తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు.

శనివారం దిల్లీలో కేంద్రమంత్రిని కలిసిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. "విభజన చట్టంలో పేర్కొన్న మేరకు ఆంధ్రప్రదేశ్ నుంచి తెలంగాణకు రావాల్సిన నిదులు ఇంకా రాలేదు. వెంటనే ఇప్పించే విధంగా చూడాలని కోరాం. 2014-15లో కేంద్ర ప్రభుత్వ పథకాలకు సంబంధించి.. ఏపీ, తెలంగాణ రెండు రాష్ట్రాలకు చెందిన మొత్తం నిధులను ఆంధ్రప్రదేశ్ ఖాతాలోనే వేశారు. తెలంగాణ వాటా నిధులు తిరిగి ఇవ్వాలని కోరాం. 2019-20, 2021-22, 2022-23, 2023-24 సంవత్సరాలకు సంబంధించి వెనుకబడిన జిల్లాల అభివృద్ధికి కేంద్రం కేటాయించిన నిధులు రాష్ట్రానికి రాలేదు. ఆ నిధులు కూడా వెంటనే విడుదల చేయాలని అడిగాం. వెంటనే స్పందించి పెండింగ్ అంశాలపై నిర్ణయం తీసుకోవాలని విజ్ఞప్తి చేశాం" అని భట్టి విక్రమార్క తెలిపారు.

తెలంగాణ ప్రభుత్వం చెప్పిన 8 అంశాలపై నిర్మలాసీతారామన్ సానుకూలంగా స్పందించారని భట్టి చెప్పారు. త్వరలోనే కేంద్ర, రాష్ట్ర అధికారులతో ఒక సమావేశం ఏర్పాటు చేసి పరిష్కార మార్గం చూపిస్తామని తెలిపారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తరఫున కేంద్ర మంత్రికి ఈ సందర్భంగా భట్టి ధన్యవాదాలు తెలిపారు.

# బీఏఎస్ పథకానికి నిధులు విడుదల చేయాలంటూ భట్టికి హరీష్ బహిరంగ లేఖ



హైదరాబాద్: 25 వేల మంది పేద విద్యార్థులకు ఉచితంగా ప్రైవేట్ స్కూళ్లలో చదువుకునే బెస్ట్ అవైలబుల్ స్కూళ్ళ పథకానికి ప్రభుత్వం నిధులు విడుదల చేయాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు మాజీ మంత్రి హరీష్ రావు బహిరంగ లేఖ రాశారు. పెండింగ్‌లో ఉన్న 80 కోట్ల బీఏఎస్ పథకం నిధులతో పాటు, ఈ ఏడాది130 కోట్లు కూడా కాంగ్రెస్ ప్రభుత్వం విడుదల చేయలేదని పేర్కొన్నారు. దీని కారణంగా 25 వేల మంది పేద విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందన్నారు. వెంటనే బీఏఎస్ పథకం నిధులు విడుదల చేయాలని హరీష్ రావు డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో విద్యకు ప్రాధాన్యత లేకపోవడం బాధాకరమని హరీష్ పేర్కొన్నారు.

# కేటీఆర్‌ను విచారణకు పిలిచి రాఖీ కట్టిన మహిళా కమిషన్ సభ్యులు



హైదరాబాద్: బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ ఇవాళ మహిళా కమిషన్ ముందు హాజరయ్యారు. మహిళలపై చేసిన వ్యాఖ్యలకు ఆయన వివరణ మహిళ కమిషన్ ఎదుట వివరణ ఇచ్చారు. ఇవాళ ఉదయం 11 గంటలకు కేటీఆర్.. మహిళా కమిషన్ కార్యాలయానికి వచ్చారు. దీనికి ముందు మహిళా కమిషన్ కార్యాలయం ఎదుట పెద్ద ఎత్తున హైడ్రామా నడిచింది. ఇది మహిళా కమిషన్ కార్యాలయం ఎదుట తీవ్ర ఉద్రిక్తతకు దారి తీసింది. కాంగ్రెస్, బీఆర్ఎస్ మహిళా కార్యకర్తలు పోటాపోటీగా నిరసనలు, నినాదాలకు దిగారు. కేటీఆర్ బహిరంగ క్షమాపణ చెప్పాలని కాంగ్రెస్ డిమాండ్ చేయగా.. సీఎం రేవంత్‌రెడ్డి క్షమాపణలు చెప్పాలని బీఆర్ఎస్ డిమాండ్ చేసింది. ఇరువర్గాల మధ్య వాగ్వాదం, పరస్పరం తోపులాట జరగడంతో పోలీసులు వచ్చి అడ్డుకున్నారు. ఈ క్రమంలోనే పోలీసులు కాంగ్రెస్ మహిళా నేతలను అరెస్ట్ చేశారు. మొత్తానికి కేసీఆర్ అయితే మహిళా కమిషన్ ఎదుట హాజరయ్యారు. వివరణ ఇచ్చేందుకని ఆయన వస్తే.. మహిళా కమిషన్ సభ్యులు పోటీలు పడి మరీ రాఖీలు కట్టడం ఒకింత ఆశ్చర్యంగా అనిపించింది. విచారణకు పిలిచి కేటీఆర్‌కు రాఖీ కట్టి సోదర అనుబంధాన్ని మహిళా కమిషన్ సభ్యులు చాటుకున్నారు. అనంతరం ఉచిత బస్సు ప్రయాణ విషయంలో మహిళలపై తాను చేసి న కామెంట్స్ యథాలాపంగా చేసినవేనని కేటీఆర్ వివరణ ఇచ్చారు. మహిళలంటే తనకు ఎంతో గౌరవం ఉందని చెప్పారు. రాష్ట్రంలో మహిళలపై ఇటీవల జరిగిన దాడులపై చర్యలు తీసుకోవాలని కేటీఆర్ కోరారు. ఈ నెల 15వ తేదీన తెలంగాణ భవన్‌లో స్టేషన్ ఘన్‌పూర్ కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న కేటీఆర్.. కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పించారు. ఈ సందర్భంలో మంత్రి సీతక్క ఆర్టీసీ ఉచిత ప్రయాణంపై కొంతమంది చేసిన వ్యాఖ్యలకు కేటీఆర్ కౌంటర్ ఇచ్చారు. బస్సుల్లో మహిళలు బ్రేక్ డాన్స్, రికార్డింగ్ డాన్సులు చేసినా తాము ఏమంటామని అంటూ వ్యంగ్యంగా కేటీఆర్ మాట్లాడారు. ఈ వ్యాఖ్యలపై పెద్ద ఎత్తున రచ్చ జరిగింది. మహిలలు తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. కేటీఆర్ వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తూ దిష్టిబొమ్మలను దగ్ధం చేశారు. మహిళల గురించి వివాదాస్పద కామెంట్స్ చేశారని మహిళా కమిషన్ సుమోటోగా స్వీకరించి నోటీస్ ఇచ్చింది. ఈ క్రమంలోనే ఇవాళ కేటీఆర్ మహిళ కమిషన్ ఎదుట హాజరై వివరణ ఇచ్చారు. అయితే ఈ వ్యాఖ్యలపై ఇప్పటికే ఆయన క్షమాపణ చెప్పారు. యథాలాపంగా అన్నవే తప్పా మహిళలను అవమానించే ఉద్దేశం తనకు లేదని కేటీఆర్ స్పష్టం చేశారు.

# బీఆర్ఎస్ నేతల భవనాలు కూల్చివేయాలి..

హైదరాబాద్: హైడ్రా కూల్చివేతలపై బీఆర్ఎస్, కాంగ్రెస్ నేతల డ్రామాలు రక్తికట్టించేలా ఉన్నాయని మెదక్ ఎంపీ రఘునందన్ రావు అన్నారు. మంచి ఉద్దేశంతో హైడ్రా ఏర్పాటు చేసినట్లు కాంగ్రెస్ ప్రభుత్వం చెప్తోందని.. అదే నిజం అయితే ముందు బీఆర్ఎస్ నేతలు ఆక్రమించి కట్టిన భవనాలను కూల్చివేయాలంటూ ఎంపీ డిమాండ్ చేశారు. ఎమ్మెల్సీ కవిత, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఫామ్ హౌస్‌లు కూల్చడానికి ఎందుకు భయపడుతున్నారో చెప్పాలంటూ సీఎం రేవంత్ రెడ్డిని ప్రశ్నించారు.

**రేవంత్ రెడ్డికి భయం..! :** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సర్కార్ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, బీఆర్ఎస్ పార్టీకి భయపడుతున్నారని ఎంపీ రఘునందన్ విమర్శించారు. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో కబ్జాలు పెరిగాయని, కేసీఆర్ హయాంలో ఆక్రమణలకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ముందుగా జన్వాడలో కేటీఆర్ నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన ఫామ్ హౌస్ కూల్చివేయాలంటూ ఆయన కాంగ్రెస్ ప్రభుత్వానికి సవాల్ విసిరారు. కబ్జాలు చేసిన నేతలపై కేసులు పెట్టామని అధికార పార్టీ నేతలు చెప్తున్నారని, అదే నిజమైతే వారిని ఎందుకు అరెస్టు చేయడం లేదని ఎంపీ ప్రశ్నించారు.

**కేటీఆర్ చెప్పాలి..** సినీ నటుడు నాగార్జునకు చెందిన ఎన్ కన్వెన్షన్‌ను కూల్చివేయాలంటూ 2014లోనే హైకోర్టు ఆదేశించిందని రఘునందన్ రావు గుర్తు చేశారు. అప్పుడు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ఎందుకు చర్యలు తీసుకోలేదో చెప్పాలంటూ ఆయన ప్రశ్నించారు. ఎన్ కన్వెన్షన్ వెనక లాలూచీ ఏంటో అప్పటి మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ చెప్పాలని డిమాండ్ చేశారు. చెరువుల ఆక్రమణలపై చర్యలు తీసుకోని కేటీఆర్‌ను మొదటి ముద్దాయిగా అరెస్టు చేయాలంటూ రేవంత్ రెడ్డిని ఆయన డిమాండ్ చేశారు.




# ఎన్ కన్వెన్షన్ కూల్చివేత ఆపండి.. తెలంగాణ హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు

హైదరాబాద్ : సినీ నటుడు అక్కినేని నాగార్జునకు చెందిన మాదాపూర్‌లోని ఎన్ కన్వెన్షన్ కూల్చివేతపై యాజమాన్యం తెలంగాణ హైకోర్టును ఆశ్రయించింది. దీనిపై జస్టిస్ టి.వినోద్ కుమార్ విచారణ చేపట్టారు. ఈక్రమంలో కూల్చివేతలు ఆపాలని హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. హైకోర్టుకు దాఖలు చేసిన పిటిషన్‌లో ఎన్ కన్వెన్షన్ యాజమాన్యం పలు విషయాలను పేర్కొంది. "అక్కినేని నాగార్జున కొన్ని సంవత్సరాల కిందట.. అప్పటి సర్వే ప్రకారం స్వార్జితంతో కొనుగోలు చేసిన భూమిలో ఎన్ కన్వెన్షన్ నిర్మించారు. 2010-12 సంవత్సరాల్లో నిర్మాణం పూర్తయింది. అయితే, ఆ భూమి చెరువు సరిహద్దు పరిధిలోకి వచ్చిందని ఆనాటి ప్రభుత్వం నోటీసులు జారీ చేసింది. నోటీసులు జారీచేసిన భూమి మీద మరో మూడు, నాలుగు సర్వే రిపోర్టులు సర్క్యులేషన్‌లో ఉన్నాయి. దీంతో నాగార్జున ప్రభుత్వ నోటీసులపై కోర్టుని ఆశ్రయించారు. రూ. 9 కోట్లు డిపాజిట్ గా కట్టి ప్రభుత్వ ఆరోపణలు నిరూపిస్తే తమ నిర్మాణానికి తగిన మార్పులు చేస్తామని అంగీకరించారు. అందుకు సమ్మతించిన ధర్మాసనం ప్రభుత్వ ఉత్తర్వులపై స్టే విధించింది. కోర్టు ఆర్డర్ ప్రకారం స్టేలో ఉండగా, దానిని బేఖాతరు చేస్తూ ఈనాటి ప్రభుత్వం ఎటువంటి నోటీసులు ఇవ్వకుండానే కూల్చివేత ప్రక్రియను చేపట్టింది" అని పిటిషన్‌లో వెల్లడించారు.




# అది పట్టా భూమి.. చట్ట విరుద్ధమైతే నేనే కూల్చేవాడిని: అక్కినేని నాగార్జున

మాదాపూర్‌లోని ఎన్ కన్వెన్షన్ సెంటర్ కూల్చివేతపై సినీ నటుడు అక్కినేని నాగార్జున స్పందించారు. హైడ్రా చట్టవిరుద్ధంగా వ్యవహరించిందంటూ వ్యాఖ్యానించారు.

ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా పోస్టు పెట్టారు. స్టే ఆర్డర్‌లు, కోర్టు కేసులకు విరుద్ధంగా ఎన్ కన్వెన్షన్‌కు సంబంధించి కూల్చివేతలు చేపట్టడం బాధాకరమని పేర్కొన్నారు. చట్టాన్ని ఉల్లంఘించేలా తాము ఎటువంటి చర్యలు చేపట్టలేదని, కొన్ని వాస్తవాలను తెలిపేందుకు ఈ ప్రకటన చేసినట్లు వెల్లడించారు. "ఆ భూమి పట్టా భూమి. ఒక్క అంగుళం ట్యాంక్ ప్లాన్ కూడా ఆక్రమణకు గురికాలేదు. ప్రైవేట్ స్థలంలో నిర్మించిన భవనమిది. కూల్చివేత కోసం గతంలో ఇచ్చిన అక్రమ నోటీసుపై స్టే కూడా మంజూరు చేసింది. స్పష్టంగా చెప్పాలంటే, కూల్చివేత తప్పుడు సమాచారంతో లేదా చట్ట విరుద్ధంగా జరిగింది. ఈ రోజు ఉదయం కూల్చివేతకు ముందు మాకు ఎలాంటి నోటీసు జారీ చేయలేదు.

కేసు కోర్టులో ఉన్నప్పుడు ఇలా చేయడం సరికాదు. చట్టాన్ని గౌరవించే పౌరుడిని. కోర్టు నాకు వ్యతిరేకంగా తీర్పునిస్తే, ఆ కూల్చివేతను నేనే నిర్వహించేవాడిని. తాజా పరిణామాల వల్ల, మేం ఆక్రమణలు చేశామని, తప్పుడు నిర్మాణాలు చేపట్టామని ప్రజలకు తప్పుడు సంకేతాలు వెళ్లే అవకాశముంది. ఆ అభిప్రాయాన్ని పోగొట్టాలనేదే మా ప్రధాన ఉద్దేశం. అధికారులు చేసిన ఈ చట్ట విరుద్ధ చర్యలకు వ్యతిరేకంగా మేం న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తాం. అక్కడ మాకు న్యాయం జరుగుతుందని ఆశిస్తున్నాను" అని నాగార్జున పేర్కొన్నారు.

# హైడ్రా కూల్చివేతలపై డిప్యూటీ సీఎం భట్టి రియాక్షన్ ఇదీ..!



న్యూఢిల్లీ, ఆగస్టు 24: హైదరాబాద్‌లో హైడ్రా కూల్చివేతలపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పందించారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ...హైదరాబాద్ నగరం అంటేనే లేక్స్, రాక్స్ (సరస్సులు, రాళ్లు) అని.. వీటిని కాపాడుకోవాలంటూ పర్యావరణవేత్తలు పెద్ద ఎత్తున ఆందోళనలు కూడా చేశారన్నారు. చెరువులను ఆక్రమించి నిర్మాణాలు చేయడం వల్ల ఇబ్బందులు కలుగుతున్నాయని తెలిపారు. చెరువులు ఏవీ ఆక్రమణకు గురికాకుండా పరిరక్షించడం కోసం ఏర్పాటు చేసిందే హైడ్రా అని చెప్పుకొచ్చారు. దీన్ని ప్రజలందరూ ఆహ్వానిస్తున్నారన్నారు. ప్రతి పనికి నోటీసులు ఇచ్చి ఆపై చర్యలు తీసుకుంటున్నారన్నారు. బఫర్ జోన్‌లో కాదు, నేరుగా చెరువులోనే కట్టిన నిర్మాణాలను కూల్చేస్తున్నారన్నారు. సాటిలైట్ ఫోటోల ద్వారా విభజనకు ముందు, విభజన తర్వాత ఈ 10 ఏళ్లలో చెరువులు ఎంత మేర ఆక్రమణకు గురయ్యాయి తెలుసుకుంటున్నామని తెలిపారు. రిమోట్ సెన్సింగ్ సాటిలైట్ ఫోటోలను తీసి, అంతకుముందు ఎన్ని చెరువులు ఉండేవి, ఇప్పుడు ఎన్ని ఉన్నాయి అన్నది ప్రజల ముందు పెడతామన్నారు. చట్ట ప్రకారం, చట్టానికి లోబడి మాత్రమే చర్యలు చేపడతున్నామన్నారు. అన్నీ లెక్కలతో సహా ప్రజల ముందు పెడతామన్నారు. ప్రజల ఆస్తులను కాపాడడం ప్రభుత్వ బాధ్యత అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పేర్కొన్నారు.

# ఎన్ కన్వెన్షన్ కూల్చివేత.. మంత్రి జూపల్లి ఏమన్నారంటే..?



ఢిల్లీ: హైదరాబాద్ తుమ్మిడి చెరువులో నటుడు నాగార్జున నిర్మించిన ఎన్ కన్వెన్షన్‌ను హైడ్రా (హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్స్ మానిటరింగ్ అండ్ ప్రొటెక్షన్) ఈరోజు(శనివారం) కూల్చివేసింది. ఉదయం నుంచి ఈ నిర్మాణాన్ని హైడ్రా అధికారులు కూల్చివేస్తున్నారు. ఎన్ కన్వెన్షన్‌పై గతకొంతకాలంగా పెద్దఎత్తులో ఫిర్యాదులు వస్తుండటంతో చర్యలు చేపట్టారు. అయితే, ఎన్ కన్వెన్షన్ సెంటర్ కూల్చివేతపై మంత్రి జూపల్లి కృష్ణారావు స్పందించారు. ప్రభుత్వ ఆస్తులు ఎవరు ఆక్రమించిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రభుత్వ ఆస్తి అంటే ప్రజల ఆస్తి అని తెలిపారు. వ్యవస్థలు తమ పని తాము చేస్తాయని స్పష్టం చేశారు. గత ప్రభుత్వాల తప్పిదాలను భవిష్యత్ తరాలకు ఇవ్వకుండా సరి చేస్తున్నామని మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు. ఢిల్లీలో మంత్రి జూపల్లి పర్యటిస్తున్నారు.

**టూరిజం అభివృద్ధికి ప్రత్యేక చర్యలు..** అనంతరం కేంద్ర పర్యాటక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్‌ను ఈరోజు ఢిల్లీలో కలిశారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి మాట్లాడుతూ... తెలంగాణ టూరిజం అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తామని వెల్లడించారు. టూరిజం అభివృద్ధికి తెలంగాణ అనుకూలంగా ఉందని వివరించారు. ఎకో, మెడికల్, టెంపుల్ టూరిజం అనుకూలంగా తెలంగాణ ఉందని మంత్రి జూపల్లి కృష్ణారావు స్పష్టం చేశారు. తమ ప్రభుత్వం టూరిజం అభివృద్ధికి కోసం చాలా నిధులు కేటాయించిందని గుర్తుచేశారు. నిధులు కూడా కేటాయించాలని కేంద్రమంత్రిని కోరామని తెలిపారు. జాతీయ స్థాయిలో తెలంగాణ రాష్ట్రం టూరిజంలో 9వ స్థానంలో ఉందని అన్నారు. టూరిజంలో ఒకటో ,రెండో స్థానంలోకి తీసుకొచ్చేందుకు ప్రయత్నం చేస్తున్నాయని వ్యాఖ్యానించారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో అభివృద్ధి దిశగా ముందుకు వెళ్తున్నామని మంత్రి జూపల్లి కృష్ణారావు పేర్కొన్నారు.

# భూమాతపై రైతుల్లో చర్చ పెట్టి.. అమలు చేయాలి

హైదరాబాద్, ఆగస్టు 24: భూమాత పోర్టల్‌పై రైతులతో చర్చ పెట్టాల్సిందే అని సీపీఎం పొలిట్ బ్యూరో సభ్యుడు బీవీ రాఘవులు స్పష్టం చేశారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ.. రైతులతో చర్చ తరువాతే అమలు చేయాలన్నారు. భూ మాత పేరుతో కాంగ్రెస్ రాష్ట్రంలోకి ఎంటర్ అవుతున్నారని అన్నారు. బీజేపీ మతతత్వ ఆలోచనల్ని కనసాగిస్తోందని మండిపడ్డారు. వక్ఫ్ బోర్డు చట్టాన్ని సవరణ చేస్తామని మోడీ చెప్పారని... వక్ఫ్‌బోర్డు చట్టంలో అభ్యంతరకరమైన మార్పులు తీసుకు రావాలని బీజేపీ చూస్తోందన్నారు. వక్ఫ్ బోర్డులో ఇతర మతస్తులను కమిటీలో పెట్టాలని చూస్తున్నారన్నారు. మతాల మధ్య విభజన తేవాలని బీజేపీ చూస్తోందని విమర్శించారు. రాబోయే కొన్ని రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో లబ్ధి పొందాలని బీజేపీ చూస్తోందన్నారు. ఉత్తరాఖండ్‌లో తీసుకువచ్చిన బిల్లు చాలా ఘోరంగా ఉందన్నారు. దేశంలో అగ్రిస్ యాక్ట్ అమలు చేయాలని కేంద్రం చూస్తోందన్నారు. యాక్ట్ వలన రైతుల డేటా అంత ప్రైవేట్ కంపెనీల పరం అవుతుందన్నారు. నల్ల చట్టాలను పరోక్షంగా అమలు చేయాలని బీజేపీ చూస్తోందని బీవీ రాఘవులు వ్యాఖ్యలు చేశారు. భూమాత పోర్టల్‌పై రైతుల్లో చర్చ పెట్టాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం డిమాండ్ చేశారు. రుణమాఫీని పక్క దోవ పట్టించటానికి మంత్రులు, సీఎంలు, మాజీ సీఎంలు ప్రయత్నం చేస్తున్నారని ఆరోపణలు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు అందరికీ రుణమాఫీ అమలు చేయాలని డిమాండ్ చేశారు. రూ. 2లక్షలు రుణమాఫీ చేస్తే రూ.31,000 కోట్లు ఖర్చు అవుతుందని కాంగ్రెస్ నాయకులు చెప్పారని తమ్మినేని వీరభద్రం అన్నారు. ఇప్పుడు రూ. 18,000 కోట్లు రుణమాఫీ చేసి పూర్తిగా రుణమాఫీ అయ్యింది అంటే ఎలా? అని ప్రశ్నించారు. రుణమాఫీకి రేషన్ కార్డు అవసరం లేదని రేవంత్ రెడ్డి నోటి మాట చెప్పారని అన్నారు.

Printed, Published and owned by VISHWANATH V, Printed at S A Printers D No 3 92 Shed No 2, Sy No 45 and 49, Sadashiv Nagar Narapally Village, Ghatkesar Mandal, Medchal - Malkajgiri District, Telangana - 501301. and Published from D.No. 5-87, Near Gandhi Statue, Aliyabad, Shamirpet (M) - 500 078, Medchal-Malkajgiri District, Telangana State.
Editor : VISHWANATH V, RNI Regd. No. TELTEL/2023/86207, Phone No. 8977598262, Email Id : reportervishwanath@gmail.com